సంగీత కళానిధి

13144

# SANGITHA KALANIDHI

OR

## THE THIRD BOOK

IN

## MUSIC.

# సంగీతకళానిధి.

అనునీగ్రంథము

సంగీతవిద్యార్థుల యుపయోగార్థము

తచ్చూరు - శింగరాచార్యులచేతను,

తచ్చూరు - చిన్న శింగరాచార్యులచేతను

ఏర్పాటుపఁబడినది.

రెండవకూర్పు.

చెన్నపురి:

కలారత్నాకర ముద్రాక్షర శాలయందు

అచ్చుకూర్పించి ప్రచురింపఁబడియె.

1889.

*Registered Copyright.*

PRICE R. 1 A. 4. వెల రూ. ౧..అ-౪.

# సూచిక.


| భాగము. | విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|---|
| పూర్వభాగము. | నాదోత్పత్తివివరణము | ... | ౩ |
| | స్వరప్రకరణము ... | ... | ౪ |
| | దశవిధగమకములు ... | ... | ౬ |
| | రాగప్రకరణము ... | ... | ౮ |
| | రాగప్రస్తారక్రమము | ... | ౯ |
| | మేళకర్తలు ... | ... | ౧౦ |
| | జన్యరాగములు ... | ... | ౧౧ |
| | వాడుకరాగములపథకము | ... | ౨౯ |
| | తాళదశప్రాణములు | ... | ౩౦ |
| | రసకౌముది ... | ... | ౩౪ |
| | అభినయదీపిక ... | ... | ౩౮ |
| ఉత్తరభాగము | దీక్షితులవారికృతులు | ... | ౪౩ |
| | శ్యామాశాస్త్రులవారికృతులు | ... | ౪౬ |
| | సుబ్బరాయశాస్త్రులవారికృతులు | | ౫౩ |
| | త్యాగయ్యగారికృతులు | ... | ౫౬ |
| | శ్రీకృష్ణకర్ణామృతము | ... | ౯౫ |
| | జావళ్లు ... | ... | ౧౦౧ |
| | తిల్లానలు ... | ... | ౧౦౭ |
| | పదములు ... | ... | ౧౦౯ |

TO

HIS HIGHNESS

THE MAHA RAJAH

OF

SREE VIJAYA NAGARAM. K.C.I.E.

This Little Volume

Is most respectfully dedicated

*(WITH PERMISSION)*

BY THE AUTHORS,

T. SINGARA CHARYULU & BROTHER.

MADRAS, GANOLLASINI OFFICE *October* 1889.

శ్రీ ర స్తు.

హిస్ హైనెస్ శ్రీమహారాజామిర్జా

శ్రీఆనందగజపతిరాజు మన్నసుల్తాన్

బహదర్ ఆఫ్ శ్రీవిజయనగరము K. C. I. E. గారికి.

ఈ కృతి

మిగుల వినయపూర్వకముగ

అంకితంబు

గావించినారము.

చెన్నపురి,
గానొల్లానినీశాల,
విరోధిసం॥ఆశ్వయుజమాస.

తదాశ్రితవిధేయులు,
త. శింగరాచార్యులు.
త. చిన్నశింగరాచార్యులు.

# PREFACE.

The authors have long been convinced that a series of neat little books systematically arranged with progressive lessons on Hindu Music, whereby the uninitiated may step by step be led to master its more difficult and advanced portions, has not been put forward for the use of the general public. To supply this want they have come out with a work on this noble science and art divided into three books. The first book entitled *Swaramanjari* treats of elementary musical sounds, their simple combinations with easy exercises, the seven *Thalams* and a few *Githams*. The second of the series known by the name of *Gayakaparijatham* embraces the more difficult and advanced portions untouched by the first. the thirt-five varieties of the seven *Thalams*, and *Githams* and *Thanavarnams* with a few *kruthis* from the best authors on Music. The third book, now put forward under the title of *Sangithakalanidhi* is divided into two parts. The first is devoted to an exposition of the origin of mnsical sounds, of *Ragaprastharams*, and a host of other equally interesting principles of music, a familiarity with which constitutes proficiency in the science; while the second part contains ample compilations tending to throw light on the principles expounded in the first, from the well known and reputed masters of music.

The authors will feel themselves amply recompensed if their humble attempt to simplify Hindu Music and bring it home to those that have the least knowledge of it be but approved of by the profession and the public.

Any communications suggesting improvements of any kind will be thankfully received.

# పీఠిక.

సంగీత సాహిత్యములనువిద్యలు రెంటిలో సంగీతవిద్య అఖిలజనానందకరమైనదియు, నాహంవసామివైకుంఠే। నయోగిహృదయేరవౌ - మద్భక్తాయత్రగాయంతి తత్రతిష్ఠామినారద. అనువచనముచే భగవత్ప్రీతికరమైనదియు, వీణావాదనతత్వజ్ఞః శ్రుతిజాతివిశారదః - తాళజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గంనియచ్ఛతి. అనుస్మృతివచనముచే, నిరతిశయ సుఖదాయకమైనదియు, నగుటంజేసి, నారదాదులు తమవీణాదివాద్యములచే శ్రీమన్నారాయణునకు ముఖోల్లాసముఁగావింపుచు, నిజశిష్యపరంపరచే కాలక్రమమున ముల్లోకములందును వ్యాప్తినొందించిరి. అట్టి పురుషార్థసాధనంబగు విద్యను పురందరదాసాదులువిస్తరించి నిఖిలజనులు సులభంబుగ గ్రహించునట్లు అనేకలక్ష్యముల నేర్పఱచిరి. వానిని సంప్రదాయపూర్వకముగ నభ్యసించుటకు గ్రంథసాధనము లావశ్యకములగుటంజేసి, క్రమశిక్షావిద్యార్థుల కుపయుక్తంబగునట్లు గ్రంథములేర్పఱుపనుత్సహించి, స్వరమంజరి - గాయకపారిజాతము అనునీగ్రంథములం బ్రచురించి - వానికుద్గ్రంథముగ నుండునట్లు సంగీతకళానిధియను పేరిట నీగ్రంథము ప్రకృతమునఁ బ్రచురించుటయ్యెను. ఈనవీనకృతిని పూర్వోత్తరభాగములుగా విభజించి పూర్వభాగమున స్వరరాగతాళరసాభినయప్రకరణములును, ఉత్తరభాగమున పెక్కుకృతులును జేర్పఁబడియున్నవి. వివేకసంపన్నులగు బుద్ధిమంతు లీవ్రాయఁబడినపద్ధతిని పరిశీలించి నీరంబువదలి క్షీరంబుగొను హంసములరీతి గుణము గ్రహింతురని యనయము ప్రార్థింపఁబడుచున్నారు.

*Madras Ganollasini Office*, 1889.

శ్రీరస్తు.

---

శ్రీయంకస్థలియందు రంజిల నునాసీరాబ్జజాదుల్కడుం - డా
యంజేరి భజింపఁ దాపసులు వేఁడన్ దైత్యసూనుండు కే - ల్దోయి
న్మోడిచి భక్తిఁ గొల్వ దితిజాతుం గూల్చి సద్భక్తుని - న్నెయంబొప్పఁ
గఁ బ్రోచు శ్రీనృహరినే నిత్యంబుఁ బ్రార్థించెదన్ ॥ క ॥ రవిజుఁడు జో
హారులిడఁగ - నవనిజ లక్ష్మణుఁడు భరతుఁ డరిసూదనుఁడుం - బవ
నజుఁడు గొల్వ మణిమయ - భవనంబున వెలయు రామభద్రుని గొలు
తున్ ॥ క ॥ మురళీనాదము చేఁ బా - సురముగ గోగోప గోపసుందరు
లఁ గడుం - బరవశతను బొందించెడు - మురహరుఁడు ముదీప్సితముల
ముదమున నొసఁగున్ ॥ తే ॥ జలధికన్యక యనెడు మించొలయ ని
ఖిల - భక్తవాంఛిత సస్యముల్ ప్రభవముగ - సురుకృపారసవృష్టి
చేనుల్లసిల్లఁ - జేయు వేంకటఘను నెప్డు చేరి కొలుతు ॥ క ॥ కలుముల
జవరాల నఁదగి - యిలకున్నీళకును సమత నెట్లు చరింప - న్నెలవగు
ననిహరియురమునఁ - జెలఁగెడు రమ నెప్డు భక్తిచే వినుతింతున్ ॥
తే ॥ వాతహతిఁ బుట్టు మేరుపర్వతగుహాళి - రొదను బోలి మొగంబుల
శ్రుతు లెసంగ - జలజపీఠిని బలుకుల వెలఁదితోడఁ - గొలువమరియుండు
ధాతమా కోర్కులొసఁగు ॥ ఆ ॥ తాళవృత్తగతుల దనరు సంగీతసా-
హిత్యములు కుచంబులేగ రితకు - నట్టినీలవేణి యబ్జసంభవురాణి - వాణి
మామనంబు వదలకుండు ॥ క ॥ శ్రీమద్భూతపురీశుం - గామితఫల
దాతభక్తకమల దినకరుం - దామరసపత్రనేత్రు - రామానుజు
భాష్యకారు రహినేఁ గొల్తున్ ॥ తే ॥ దానవారికిఁ దల్ప కేతనముల
గుచు - వెలసెడు ననంతగరుడుల వేడ్కఁ దలఁచి - వివిధగతుల సురా
రుల వేగఁ గూల్చు - సైన్యపతి నెప్డు మది నిల్పి సన్నుతింతు ॥ క ॥ మానక
కొల్తును రామ - ధ్యానపరాయణుని హనుమదాఖ్యుని సుమతి - న్దాన
వ జలదసమీరుం - గానకళావిదుని భక్తగణరక్షకునిన్ ॥ క ॥ సార
తర గానమాధురి - నీరేడు జగంబులందు నింపెసఁగ సుధా - ధార
తెఱంగున నిల్పిన - నారద తుంబురుల నెంతు నాహృదయమునన్ ॥

తే ॥ అనుదినంబును గొల్తుఁ బ్రహ్లాదనార - దార్జునవ్యాస రుక్మాం
గదాంబరీష - శుకవిభీషణభీష్మశౌనకవసిష్ఠ - బలిపరాశరముఖ్యులౌ
భాగవతుల ॥ క ॥ శ్రీమత్కాశ్యపగోత్రు - న్రామానుజపౌత్రు శింగ
రార్యసుపుత్రుం - గోమలువైద్యప్రవరు - న్నామదిమద్గురుఁదలంతు
నరసింహార్యున్ ॥ సీ ॥ ఘనుఁబురందరదాసుఁ గడువినుతించి నా-
రాయణతీర్థులరహిఁదలంచి - క్షేత్రజ్ఞబుధజనశ్రేష్ఠునిఁగొనియాడి-
జయదేవువాగ్ఝరిఁ జాలఁబొగడి - అనిశము రామదాసుని వేఁడిలీ
లాశు - కులకుదీక్షితులకంజలియొనర్చి - బహువిధగీతప్రబంధవిరచ
నావి - శారదుగురుమూర్తి శాస్త్రిఁదలఁచి - కామాక్షిసత్కృపఁ
గాంచినధన్యాత్ము - శ్యామకృష్ణాభిఖ్యసన్నుతించి - అభినవనార
దుండన నెందు నొప్పెడు-త్యాగరాజునకువందనమొనర్చి ॥ తే ॥ వీణ
గురురాయసాంబాదివిబుధవరుల - పెక్కువిధములఁగీర్తించిప్రియ
ముమీఱఁ - జంద్రగిరిరంగగురువర్యసన్నుతించి - యితరగాయక
వర్యులకెల్లఁగిభక్తి ॥ క ॥ ఆతత సంగీతకళా - ఖ్యాత కృతములు
మఱికతిపయాంశముల్లాగి - న్నూతనముగఁజేరిచిసం - గీతకళా
నిధియనంగఁగృతియొనరింతున్ ॥ క ॥ గుణదోషంబులఁగనిబుధ-జన
ములుదోషములడంచి సరసగుణంబుల్ - గొనుదురుగళమునగరళ-
మ్మునుశిరమునశశినిదాల్చు పురహరుఁబోలెన్ ॥ తే ॥ రాగసంచా
రతాళస్వరాదినియతి - నించుకేనియుఁదెలియక యెఱఁగినటుల -
నొరులదూఱుచు మదమునఁదిరుగుచుండు - గాయకాధము లెందును
గనరుసుఖము ॥ క ॥ అంభోజాక్షునకబ్జజ - జంభారిముఖామరగణ
సంస్తుత్యునకుం - గుంభీంద్రపాలునకుముని - సంభావితునకును శేష
శాయికిహరికిన్ ॥ క ॥ ధీరునకుదీనజనముం - దారునకుహిరణ్యకశి
పుదర్పహరునకున్ - క్షీరవనధిశయనునకు-న్నారదసంసేవితునకు
నరసింహునకున్ ॥ వ ॥ సమర్పణంబుగా నాయొనర్పంబూనిన సంగీ
తకళానిధియనుగాన శాస్త్రంబున కాధారంబగు షడ్జాదిస్వరం
బుల లక్షణంబెట్లన్నను.

శ్రీ

# సంగీతకళానిధి.

## పూర్వభాగము.

వాణీశాదులు సురలె - వ్వానిన్ భజియించి సకలవాంఛితఫలముల్ ।
మానుగఁబడయుదు రలశ-ర్వాణిసుతున్ శ్రీగణేశుఁ బ్రార్థింతు మదిన్ ॥

---

చైతన్యం సర్వభూతానాం - నిర్వృతిర్జగదాత్మనామ్।
నాదబ్రహ్మ తదానంద - మద్వితీయముపాస్మహే॥

సంగీతము నాదప్రధానంబై జంత్రగాత్రములందు స్వర విన్యాసముచే నవ్యక్తమధురమై శిశుపశుఫణ్యాదులకును బారవశ్య దాయకంబై ఐహికాముష్మిక సుఖదాయకంబునై యొప్పుచుండు శాస్త్రము.

శ్లో॥ నకారం ప్రాణనామానం దకారమనలం విదుః।
జాతః ప్రాణాగ్ని సంయోగాత్తేన నాదోఽభిధీయతే॥

నాదశబ్దమందలి, నకారమునకు ప్రాణమనియు, దకారమునకు అగ్నియనియు, సంజ్ఞగాన ప్రాణాగ్నిసంయోగముచే నాదము గలుగుచున్నదని యెఱుఁగునది.

శ్లో॥ వ్యవహారేత్వసౌ త్రేధా హృది మంద్రోఽభిధీయతే।
కంఠే మధ్యో మూర్ధ్ని తారో ద్విగుణశ్చోత్తరోత్తరః॥

అది, మంద్రమధ్యతారములను పేళ్లచే ఉత్తరోత్తరము ద్విగుణమై హృదయకంఠమూర్ధంబులం బుట్టును.

సంగీతశాస్త్రము-స్వరప్రకరణము, రాగప్రకరణము, తాళప్రకరణమునని త్రివిధము.

శ్లో॥ స్వతోరంజయతిశ్రోతృచిత్తంసస్వర ఉచ్యతే।
స్వకీయముగ రంజించునదిగాన స్వరమని చెప్పంబడును.

## స్వ ర ప్ర క ర ణ ము.

---

### స్వరములు ౭.

అవి, షడ్జమము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము, అను పేళ్లుగలవి. వానికిఁ గ్రమముగా, స,రి,గ,మ,ప,ధ ని, అనువర్ణములు సంజ్ఞలైయున్నవి.

శ్లో॥ నాసాకంఠమురస్తాలు జిహ్వాదంతాంశ్చసంస్పృశన్।
షడ్భ్యస్సంజాయతేయస్మాత్తస్మాత్షడ్జ ఇతిస్మృతః॥

నాసిక, కంఠము, ఉరస్సు, తాలువు, జిహ్వ, దంతములు అను నీయాఱుస్థానములయందుఁ బుట్టునదిగాన షడ్జమమనంబడును.

ఈసర్వములు ఒకదానికంటె నొకటి హెచ్చుచుచుఁబోయెనేని ఆరోహణమనియు, తగ్గుచువచ్చెనేని అవరోహణమనియుఁ జెప్పంబడును.

వీనియందు, షడ్జమపంచమములను ఆధారముగాఁగూర్చుకొని జంత్రగాత్రములయందును వాడుకొనవలయును.

ఇదియే శ్రుతియనిచెప్పంబడును.

శ్లో॥ ప్రథమశ్రవణాచ్ఛబ్దశ్శ్రూయతే హ్రస్వమాత్రకః।
సాశ్రుతిస్సంపరిజ్ఞేయా స్వరావయవలక్షణా॥

శ్రుతియనఁగా షడ్జాది స్వరారంభకావయవమైన హ్రస్వమాత్రకశబ్దవిశేషము.

షడ్జమము మొదలు ఆరోహగతిగా మరల షడ్జమమునందుట స్థాయి యనంబడును. అది, మంద్రము, మధ్యము, తారము అని త్రివిధము.

మంద్రము=మెల్లగా పలుకఁబడునది.
మధ్యము=మంద్రతారములకు మధ్యనుండునది.
తారము=స్వరమును అన్నిస్థానములవల్లను తరింపఁజేయునది.

ఉదాహరణము.

| మంద్రస్థాయి హృదయము. | మధ్యస్థాయి కంఠము. | తారస్థాయి మూర్ధము. |
|---|---|---|
| స రి గ మ ప ధ ని<br>* * * * * * * | స రి గ మ ప ధ ని | * * * * * * * ‡<br>స రి గ మ ప ధ ని స |

ఇందు నక్షత్రసంజ్ఞగల గుఱుతులు స్వరములకుఁ గ్రిందనుండెనేని తగ్గుస్థాయియని పైనుండెనేని తారస్థాయియని, సంజ్ఞలేకుండెనేని, సాధారణస్థాయియనియు నూహించునది.

ఈగుఱుతులు గీతవర్ణాదులందు స్థాయిభేదంబు సులభంబుగఁ దెలుపును. మఱియుఁ బ్రతిస్థాయియును ఈమంద్రమధ్యతారభేదంబులొందుటచే మూడుస్థాయులును తొమ్మిదిభేదంబులగును.

ఉ॥ మంద్రమంద్రము. మంద్రమధ్యము. మంద్రతారము.
మధ్యమంద్రము. మధ్యమధ్యము. మధ్యతారము.
తారమంద్రము. తారమధ్యము. తారతారము.

సప్తస్వరంబులయందు షడ్జముపంచమము లెప్పుడును బ్రకృతిరూపంబులై యుండును. ఇతరంబులు వికృతింబొందును.

| స్వరములు. | ప్రకృతి. | వికృతి. |
|---|---|---|
| ఋషభము. | ౧ | ౨ |
| గాంధారము. | ౧ | ౨ |
| మధ్యమము. | ౧ | ౧ |
| ధైవతము. | ౧ | ౨ |
| నిషాదము. | ౧ | ౨ |

ఇందుచేస్వరంబులు. షడ్జమపంచమములతోడఁ బదియాఱు భేదంబులగును - వాని పేళ్లీ క్రింద వ్రాయఁబడుచున్నవి.

| | ప్రకృతి. | వికృతి. | వికృతి. |
|---|---|---|---|
| రి | శుద్ధఋషభము | చతుశ్ర్శుతిరిషభము | షట్ఛ్రుతిరిషభము |
| గ | శుద్ధగాంధారము ఇది చతుశ్రుతిఋషభమునందుఁబుట్టును | సాధారణ గాంధార షట్ఛ్రుతిఋషభమే ఇట్లుచెప్పంబడు | అన్తరగాంధారము |
| మ | శుద్ధమమధ్యమము | ప్రతిమధ్యమము | ౦ |
| ధ | శుద్ధధైవతము | చతుశ్ర్శుతిధైవతము | షట్ఛ్రుతిధైవతము |
| ని | శుద్ధనిషాదము ఇదిచతుశ్ర్శుతిధైవతమునందుఁబుట్టును | కైశికినిషాదము షట్ఛ్రుతి ధైవతమే ఇట్లుచెప్పంబడు | కాకలినిషాదము |

దీనికి వివరణము.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | శు,రి | చ,రి / శు,గ | ష,రి / సా,గ | అం,గ | శు,మ | ప్ర,మ | ప | శు,ధ | చ,ధ / శు,ని | ష,ధ / కై,ని | కా,ని |

దశవిధగమకములు.

శ్లో॥ ఆరోహమవరోహంచ ఢాలుస్ఫురితకంపితాః।
ఆహతప్రత్యాహతశ్చ త్రిపుశ్చాందోళమూర్ఛనాః॥

ఆరోహణము. సరిగమపధనిస.
అవరోహణము. సనిధపమగరిస.
ఢాలు సపసమసగ.
స్ఫురితము. ససరిరిగగమము.

| | |
|---|---|
| కంపితము. | పాపపపప. |
| ఆహతము. | సరిరిగగమ. |
| ప్రత్యాహతము. | సనినిదధప. |
| త్రిపుశ్చము. | ససస రిరిరి గగగ. |
| ఆందోళము. | సరిసపాప. |
| మూర్ఛన. | సరిగమపధని, రిగమపధనిస. |

శ్లో॥ యథాకుటుంబినస్సర్వే ఏకీభూతాభవంతిహి।
తథాస్వరాణాంసందోహో గ్రామ ఇత్యభిధీయతే॥

శ్లో॥ క్రమాత్స్వరాణాంసప్తానా మారోహశ్చావరోహణమ్।
మూర్ఛనేత్యుచ్యతేగ్రామస్తా ఏతాస్సప్తసప్తచ॥

---

శ్లో॥ చతుర్విధాస్స్వరావాదీ సంవాదీచవివాద్యపి.
అనువాదీచవాదీతు ప్రయోగేబహుళస్వరః॥

శ్లో॥ వాదీరాజస్వరస్తస్య సంవాదీస్యాదమాత్యవత్।
రిపూపమోవివాదీస్యాదను వాదీతుభృత్యవత్॥

ఈస్వరములు, వాది, సంవాది, వివాది, అనువాది అనిమరల చతుర్విధంబగు. అందు, వాదిస్వరమురాజని, సంవాదిమంత్రియని, వివాదిశత్రువని, అనువాదిభృత్యుఁడనియుఁ జెప్పంబడును.

## ఉదాహరణము.

వాది.—సరిగమపధనిస, రిగమపధనిస, గమపధనిస, మపధనిస, పధనిస, ధనిస, నిస, స॥

సంవాది.—సనిధపమగరిస, నిధపమగరిస, ధపమగరిస, పమగరిస, మగరిస, గరిస, రిస, స॥

వివాది.—సమ్మగరి, సరిగమ, రిప్పమగ, రిగమప, గధ్ధపమ, గమ పధ, మన్నిధప, మపధని, పస్సనిధ, పధనిస॥

అనువాది.—సరిగా, రిగమా, గమపా, మపధా, పధనీ, ధనిసా, సనిధా, నిధపా, ధపమా, పమగా, మగరీ, గరిసా॥

ఇది స్వరప్రకరణము.

---

## రాగప్రకరణము.

రాగము. మూడుస్థాయులయందును క్రమంబుగ మంద్రాదిగా, ఆరోహణ. అవరోహణాదులను, తత్తన్మార్గా స్థానంబుల నెఱింగి సంకలితముగాకుండునట్లు ఆలాపింపఁదగినది.

అది, ఔడువము-షాడవము-సంపూర్ణము- అనిత్రివిధము.

శ్లో॥ ఔడువఃపంచభిఃప్రోక్త స్స్వరైష్షడ్భిస్తుషాడవః।
సంపూర్ణస్సప్తభిర్జ్ఞేయ ఏవంరాగా స్త్రిధానుతాః॥

ఔడువము=ఐదుస్వరంబులుగలది. ఉ, సరిగపధస - సధపగరిస

షాడవము=ఆఱుస్వరంబులుగలది. ఉ, సరిగమధనిస - సనిధమగరిస

సంపూర్ణము=అన్నిస్వరంబులును గలయది. ఉ; సరిగమపధనిస సనిధపమగరిస

సంపూర్ణరాగము, వికృతింబొందెడి స్వరపంచకముచే ప్రస్తారక్రమంబున డెబ్బదిరెండుభేదంబులొంది, జనకరాగములు, మేళకర్తలు, అను పేళ్లంబరఁగుచున్నవి.

## ప్రస్తారక్రమము.

శుద్ధఋషభముమీఁద గాంధారములు మూడును వచ్చును.

చతుశ్శ్రుతి ఋషభమునందే శుద్ధగాంధారము పుట్టుటచే తక్కిన రెండుగాంధారములువచ్చును.

షట్శ్రుతి ఋషభమే సాధారణ గాంధారమగుటచే దీని మీఁద అంతరగాంధారము మాత్రము నిలుచును. ఇందుచే ఆఱు భేదంబులగును.

ఇట్లు ధైవతనిషాదంబుల నూహించునది.

పైఁజెప్పిన ఋషభగాంధార ప్రస్తారంబుచేఁగలిగిన ఆఱు భేదంబులలో ఒక్కొక్క భేదంబునకు ధైవతనిషాదభేదంబు లాఱింటిని గూర్ప ముప్పదియాఱు రాగంబులగును, వీనినే ప్రతిమధ్యమ భేదముచే రెట్టింప డెబ్బదిరెండు రాగంబులగుచున్నవి.

ఉ॥ శుద్ధమధ్యమరాగములు.

| ౧-చక్రము. | ధ | ని |
|---|---|---|
| శు, రి, శు, గ | శు | శు |
| ,, | శు | కై |
| ,, | శు | కా |
| ,, | చ | కై |
| ,, | చ | కా |
| ,, | ష | కా |

| | |
|---|---|
| ౨-చక్రము | శు,రి,సా,గా |
| ౩-చక్రము | శురి,అం,గా |
| ౪-చక్రము | చరి,సాగా |
| ౫-చక్రము | చరి,అంగా |
| ౬-చక్రము | షరి,అంగా |

వీనికి ధైవతనిషాదములు, మొదటిచక్రమునందువలె - ప్రతి చక్రమునందును ఆఱుభేదంబులగుచుండును - ఇట్లే ప్రతిమధ్యమముల నూహించునది.

## మేళకర్తలు.

| | | |
|---|---|---|
| ౧. కనకాంగి | ౨౫. మారరంజని | ౪౯. ధవళాంబరి |
| ౨. రత్నాంగి | ౨౬. చారుకేశి | ౫౦. నామనారాయణి |
| ౩. గానమూర్తి | ౨౭. సరసాంగి | ౫౧. కామవర్ధని |
| ౪. వనస్పతి | ౨౮. హరికాంభోజి | ౫౨. రామప్రియ |
| ౫. మానవతి | ధీరశంకరాభరణము | ౫౩. గమనశ్రయ |
| ౬. తానరూపి | ౩౦. నాగానందిని | ౫౪. విశ్వంభరి |
| ౭. సేనావతి | ౩౧. యాగప్రియ | ౫౫. శ్యామలాంగి |
| ౮. హనుమతోడి | ౩౨. రాగవర్ధని | ౫౬. షణ్ముఖప్రియ |
| ౯. ధేనుక | ౩౩. గాఙ్గేయభూషణి | సింహేంద్రమధ్యమ |
| ౧౦. నాటకప్రియ | ౩౪. వాగధీశ్వరి | ౫౮. హేమవతి |
| ౧౧. కోకిలప్రియ | ౩౫. శూలిని | ౫౯. ధర్మవతి |
| ౧౨. రూపవతి | ౩౬. చలనాట | ౬౦. నీతిమతి |
| ౧౩. గాయకప్రియ | ౩౭. సాలగము | ౬౧. కాంతామణి |
| ౧౪. వకుళాభరణము | ౩౮. జలార్ణవము | ౬౨. రిషభప్రియ |
| మాయామాళవగౌళ | ౩౯. ఝాలవరాళి | ౬౩. లతాంగి |
| ౧౬. చక్రవాకము | ౪౦. నవనీత | ౬౪. వాచస్పతి |
| ౧౭. సూర్యకాన్తము | ౪౧. పావని | ౬౫. మేచకల్యాణి |
| ౧౮. హాటకాంబరి | ౪౨. రఘుప్రియ | ౬౬. చిత్రాంబరి |
| ౧౯. ఝంకారధ్వని | ౪౩. గవాంభోధి | ౬౭. సుచరిత్ర |
| ౨౦. నఠభైరవి | ౪౪. భవ్రయ | ౬౮. జ్యోతిస్వరూపిణి |
| ౨౧. కీరవాణి | ౪౫. శుభపంతువరాళి | ౬౯. ధాతువర్ధని |
| ౨౨. ఖరహరప్రియ | ౪౬. షడ్విధమార్గిణి | ౭౦. నాసికాభూషణి |
| ౨౩. గౌరీమనోహరి | ౪౭. సువర్ణాంగి | ౭౧. కోసలము |
| ౨౪. వరుణప్రియ | ౪౮. దివ్యమణి | ౭౨. రసికప్రియ |

ఈమేళకర్తలకుఁగల పేళ్లయందు మొదటి రెండువర్ణములను కటపయాది సంకేతంబునఁ జూచి మొదటి యక్షరసంఖ్యను ఏకస్థానంబునను రెండవయక్షర సంఖ్యను దశస్థానమందును ఉంచి చూడఁగా ఇన్నవ ఇన్నవభేదంబని తెలియును.

## దీనికివివరణము.

క ఖ గ ఘ జ చ ఛ జ ఝ ఇదికాదినవము - ట ఠ డ ఢ ణ త థ ద ధ ఇదిటాదినవము ప ఫ బ భ మ ఇది పాదిపంచకము య ర ల వ శ ష స హ ఇది యాద్యష్టము నకారము శూన్యార్థకము. ఈసంకేతంబునఁజూచునది ఉ - కనకాంగి—ఇందలికకారము కాదినవంబున మొదటిదిగాన ఆ ఒకటిని ఏకస్థానంబుననుంచి దశస్థానంబునకు నకారముండుటచే సంఖ్యలేదుగాన ఇది మొదటి భేదంబని చెప్పవలయు. రసికప్రియ.—ఇందలి రేఫమునకు ఏకస్థానమందు ౨ను, దశస్థానమున సకారమునకు ౭ను వ్రాసి డెబ్బదిరెండవదని చెప్పవలయును. ఇట్లింతటనూహ్యంబు.

ఈ మేళకర్తలయందు, ఆరోహణావరోహణంబుల ఔడువషాడవాదిభేదంబులచే నించుకించుక రూపభేదంబునొంది పెక్కులగు రాగంబులు జనించుచున్నవి.

## జన్యరాగముల యారోహణావరోహణక్రమము.

---

౧.—కనకాంగి - శురి, శుగా, శుమ, ప, శుధ, శుని.

| | |
|---|---|
| కనకాంబరి | సరిగమపధనిధస - సనిధపమగరిస |
| శుద్ధముఖారి | సరిగమపధనిస - సనిధమగరిస॥ |

౨.—రత్నాంగి - శురి, శుగా, శుమ, ప, శుధ, కైని.

| | |
|---|---|
| ఫేనద్యుతి | సరిమపధనిస - సనిధమగరిస |
| పుష్పవసంతము | సరిగపమధనిస - సధనిపమగరిస |
| శ్రీమణి | సరిగపధస - సనిధపగరిస |
| ఘంటారవము | సగమపనిస - సనిధపమగరిస॥ |

౩.—గానమూర్తి - శురి, శుగా, శుమ, ప, శుధ, కాని.

| | |
|---|---|
| సామవరాళి | సరిమపధనిస - సనిధపమగరిస |
| భిన్నపంచమము | సరిమధనిస - సనిధపమగరిస॥ |

౪.—వనస్పతి - శురి, శుగా, శుమ, ప, చధై, కైని.

| | |
|---|---|
| భానుమతి | సరిగరిమపస - సనిధపమగరిస |
| రసావళి | సరిమపధనిస - సధపమరిస॥ |

౫.—మానవతి - శురి, శుగా, శుమ, ప, చధై, కాని.

| | |
|---|---|
| మనోరంజని | సరిమపధనిస - సనిధపమగరిస |
| ఘనశ్యామల | సగమపధస - సనిధపమగరిస॥ |

౬.—తానరూపి - శురి, శుగా, శుమ, ప, షధై, కాని.

| | |
|---|---|
| తనుకీర్తి | సరిమపనిస - సనిధపమగరిస |
| శృంగారిణి | సగరిపమపస - సనిధపమగరిస॥ |

౭.—సేనావతి - శురి, సాగా, శుమ, ప, శుధ, శుని.

| | |
|---|---|
| సేనాగ్రణి | సరిగరిమగమధనిస - సనిధపమగరిస |
| భోగి | సగమపధనిధస - సనిధపమగరిస |
| చింతామణి | సరిగమసమపధనిస - సధనిపమగరిస॥ |

౮.—హనుమత్తోడి - శురి, సాగా, శుమ, ప, శుధ, కైని.

| | |
|---|---|
| తోడి | సరిగమధనిస - సనిధమగరిస |
| భూపాలము | సరిగపధస - సధపగరిస |
| నాగవరాళి | నిసగరిగమపధ - పమగరిసని |
| నాధనాళి | సరిగమపనిస - సనిధపమగరిస |
| శుద్ధసామంతము | ధసరిమపధ - ధపమగరిస |
| అసావేరి | సరిమపధస - సనిసపధమపరిగరిస |
| పున్నాగవరాళి | నిసరిగమపధని - నిధపమగరిసని |
| శుద్ధసీమంతి | సరిగమపధస - సధపమగరిస |
| ఆహిరి | సరిసగమపధనిస - సనిధపమగరిస |
| ధన్యాసి | సగమపనిస - సనిధపమగరిస |
| చంద్రకాంతము | సరిగమపధనిస - సనిధపమగరిస |
| కళాసావేరి | సరిగమపధనిస - సనిధపమగరిస॥ |

౯.—ధేనుక - శురి, సాగా, శుమ, ప, శుధ, కాని.

| | |
|---|---|
| భిన్నషడ్జమము | సరిగరిపమపనిస - సధపమగరిస |
| శోకవరాళి | సగమనిధపమగరిస - |
| టక్క | సగమపమధనిస - సనిధపమగరిస॥ |

౧౦.—నాటకప్రియ - శురి, సాగా, శుమ, ప, చధ, కైని.

| | |
|---|---|
| దీపరము | సరిగమపధనిస - సనిధనిపమగరిస |
| నటాభరణము | సరిగమపధపనిస - సనిధపమగమరిస |
| మాగధశ్రీ | సగరిమపధస - సనిపగస॥ |

౧౧.—కోకిలప్రియ - శురి, సాగా, శుమ, ప, చధ, కాని.

| | |
|---|---|
| కోకిలారవము | సరిగరిమపధనిస - సనిధపమగరిస |
| వర్థని | సగమపమపధనిస - సనిపధపమగస॥ |

౧౨.—రూపవతి - శురి, సాగా, శుమ, ప, షధ, కాని.

| | |
|---|---|
| రాప్యనగము | సమపధనిస - సధనిపమగరిస॥ |

౧౩.—గాయకప్రియ-శురి, అంగా, శుమ, ప, శుధ, శుని.

| | |
|---|---|
| హెజ్జజ్జి | సరిగమపధస - సనిధపమగరిస |
| మేఘరాగము | సరిమపనిధపస - సనిధపమరిస |
| జుజాహులి | సమగమపధనిస - సధనిధపమగస |
| కలకంఠి | సరిమపధనిస - సనిధపమరిస |
| కలగడా | సరిగపధనిస - సనిధపగరిస॥ |

౧౪.—వకుళాభరణము-శురి, అంగా, శుమ, ప, శుధ, కైని.

| | |
|---|---|
| రాగవసంతము | సరిమపనిధస - సనిధమపమగరిస |
| వసంతభైరవి | సరిగమధనిస - సనిధమపమగరిస |
| సోమరాగము | సరిమపమధనిస - సనిధమగరిస |
| వసంతముఖారి | సమగమపధనిస - సనిధపమగరిస॥ |

౧౫.—మాయామాళవగౌళ - శురి, అంగా, శుమ, ప, శుధ, కాని.

| | |
|---|---|
| సావేరి | సరిమపధస - సనిధపమగరిస |
| జగన్మోహిని | సగమపనిస - సనిపమగరిస |
| గౌళ | సరిగమరిమపనిస - సనిపమగమరిస |
| బౌళి | సరిగపధస - సనిధపగరిస |
| సారంగనాట | సరిమపధస - సనిసధపమగరిస |
| నాథనామక్రియ | సరిగమపధని - నిధపమగరిసని |
| మేచబౌళి | సరిగపధస - సనిధపమగరిస |
| గుమ్మకాంభోజి | సరిగపధనిస - సధనిపమగరిస |
| రేగుప్తి | సరిగపధస - సధపగరిస |

| | |
|---|---|
| మలహరి | సరిమపధస - సధపమగరిస |
| హాళంగనాట | సరిసమపధస - సధపసనిసధపమగరిస |
| మంగళకైశిక | సమగమపమధనిస - సనిధపమగరిస |
| లలితపంచమము | సరిగమధనిస - సనిధమపమగరిస |
| మారువ | సగమపధనిధపస - సనిధపమధమపమగరిస |
| శుద్ధక్రియ | సరిపమపధస - సధపమగరిస |
| మేఘరంజి | సరిగమనిస - సనిమగరిస |
| పాడి | సరిమపనిస - సనిపధపమరిస |
| పూర్ణపంచమము | సరిగమపధ - ధపమగరిస |
| ఘనసింధు | సమగమపధనిధస - సనిధపమగరిస |
| సురసింధు | సమగమపధనిధస - సనిధపమరిగరిస |
| దేశ్యగౌళ | సరిసపధనిస - సనిధపమరిస |
| గౌరి | సరిమనిస - సనిధపమగరిస |
| సింధురామక్రియ | సగమపధనిస - సనిపధపమగస |
| గౌళిపంతు | సరిగరిమపధపనిస - సనిధపమగరిస |
| సౌరాష్ట్రము | సరిగమపధనిస - సనిధపమగరిస |
| ఆర్ద్రదేశిక | సరిగమపధనిస - సధపమగరిస |
| ఘూర్జరి | సరిగమపధనిస - సధనిపమగరిస |
| గుండక్రియ | సరిమపనిస - సనిపధపమగరిస |
| మార్గదేశిక | సరిగపధస - సధమపగరిస |
| ఫరజు | సరిగమపధనిస - సనిధపమగరిస |
| పూర్వి | సరిగమపధనిధస - సనిధపమధమగరిస |
| కన్నడబంగాళ | సరిమగమధపధస - సధపమగరిస |
| వసంత | సగమధనిస - సనిధమగరిస |

| | |
|---|---|
| ఛాయాగౌళ | సరిమపనిస - సనిధపమగరిస |
| లలిత | సరిగమధనిస - సనిధమగరిస॥ |

౧౬.—చక్రవాకము - శురి, అంగా, శుమ,ప,చధ, కైని.

| | |
|---|---|
| కళావతి | సరిమపధస - సధపమగసరిస |
| వేగవాహిని | సరిగమపధనిధస - సనిధపమగరిస |
| భుజంగిణి | సరిసమగమనిధనిస - సనిధమగరిస |
| బిందుమాలిని | సగరిమపనిస - సపనిధపగరిస |
| మలయమారుతము | సరిగపధనిస - సనిధపగరిస॥ |

౧౭.—సూర్యకాంతము-శురి, అంగా,శుమ,ప,చధ,కాని.

| | |
|---|---|
| సుప్రదీపము | సరిమపధనిస - సనిధపమగమరిస |
| భైరవము | సరిగమపధనిస - సధాపమగరిస॥ |

౧౮.—హాటకాంబరి-శురి, అంగా, శుమ, ప,షధ, కాని.

| | |
|---|---|
| శుద్ధమాళవి | సగరిగమపధనిస - సధనిపమగరిస |
| సింహాళ | సరిగమపధనిస - సనిధనిపమగరిస |
| కల్లోలము | సపధనిస - సనిధనిపమగస |
| దివ్యగాంధారి | సమగరిపధనిస - సధనిపమగసరిస॥ |

౧౯.—ఝంకారధ్వని-చరి, సాగా, శుమ, ప,శుధ, శుని.

| | |
|---|---|
| ఝంకారభ్రమరి | సరిగమపధనిధస - సధనిపమగరిస |
| చిత్తరంజని | సరిగరిగమపధ - నిధపమరిగరిస |
| పూర్ణలలిత | సరిగరిమపస - సనిధపమగరిస॥ |

౨౦.—నఠభైరవి - చరి, సాగా, శుమ, ప, శుధ, కైని.

| | |
|---|---|
| పూర్వభైరవి | సరిగమనిధనిస - సనిధపమగరిస |
| భైరవి | సరిగమనిధనిస - సనిధమగరిస |

| | |
|---|---|
| రీతిగౌళ | సగరిగమనిధమపనిస - సనిధమపధమగరిస |
| జయంతశ్రీ | సగమధనిస - సనిధమపమగస |
| నారాయణదేశాక్షి | సరిసగమపధపనిస - సనిధపమగరిస |
| హిందోళము | సమగమధనిస - సనిధమగస |
| ఆభేరి | సగమపనిస - సనిధపమగరిస |
| ఉదయరవిచంద్రిక | సగమపనిస - సనిపమగస |
| ఆనందభైరవి | సగరిగమపధపస - సనిధపమగరిస |
| దేవక్రియ | సరిగమనిధని - పధమగరిసని |
| బిందుఘంటారవము | సగమపధపని - ధపమగరిసని |
| వసంతవరాళి | సరిమపధని - నిధపగరిసని |
| కోకిలవరాళి | సరిగరిమపధనిధస - సధనిధపమరిగరిస |
| నాగగాంధారి | సరిగమపధని - నిధపమగరిసని |
| సారమతి | సరిగమపధనిస - నిధమగసరిస |
| మాంజి | సరిగమపధనిస - సనిధపమగరిస |
| శుద్ధదేశి | సరిమపధనిస - సనిధపమగరిస |
| మార్గహిందోళము | సరిగమపధనిస - సనిధపమగస |
| నాయకి | సరిమపధనిధపస - సనిధపమగరిస |
| కనకవసంతము | సగమపనిధస - సనిధపమగరిస |
| పూర్ణషడ్జమము | సపమపధపసా - సనిధమగరిస |
| గోపికావసంతము | సమపనిధనిధస - సనిధపమగస |
| చాపఘంటారవము | సగామపని - ధమగరిసని |
| హిందోళవసంతము | సగమపధనిధస - సనిధపమగధమగస |
| సారంగకాపి | సరిపమరిపరిమపనిస - సనిధపమగరిస |
| అమృతవాహిని | సరిమపధనిస - సనిధమగరిస |
| జింగ్ల | సరిగమపధనిధపసా - సనిధపమగరిస॥ |

౨౧.—కీరవాణి - చరి, సాగా, శుమ, ప, శుధ, కాని

| | |
|---|---|
| జయశ్రీ | సరిగమపధనిధస - సనిధపమగరిస |
| కిరణావళి | సరిగమపధనిస - సధపమగరిస |
| సంజీవని | సరిసగమపనిస - సనిధనిపమగరిస |
| మాధవి | సమగమపధనిస - సనిధపమసమగరిస |
| కల్యాణవసంతము | సగమధనిస - సనిధపమగరిస |
| కర్ణాటకదేవగాంధారి | నిసగమపాధ - పమగరిసని॥ |

౨౨.—ఖరహరప్రియ-చరి, సాగా, శుమ, ప, చధ, కైని

| | |
|---|---|
| శ్రీరాగము | సరిమపనిస - సనిపధనిపమరిగరిస |
| మాళవశ్రీ | సగమపనిధనిపధనిస - సనిధపమగస |
| కన్నడగౌళ | సరిగమపనిస - సనిధపమగస |
| మధ్యమావతి | సరిమపనిస - సనిపమరిస |
| సలమంజిరి | సగమధస - సనిధపమగమరిస |
| మనిరంగు | సరిమగమపనిస - సనిపమగరిస |
| జయంతసేన | సగమపధసా - సనిధపమగస |
| సైంధవి | నిధనిసరిగమ - పమగరిసనిధనిసా |
| శుద్ధధన్యాసి | సగమపనిపసా - సనిపమగస |
| శుద్ధభైరవి | సగమనిధస - సనిధమగరిస |
| ఆభోగి | సరిగమధస - సధమగరిస |
| సాళగభైరవి | సరిమపధస - సనిధపమగరిస |
| జయనారాయణి | సరిగమపధస - సనిధపమగరిస |
| మనోహారి | సగరిగమపధస - సధపమగరిస |
| మారువధన్యాసి | సగమపధనిధపనిస - సనిధపమధమగరిస |
| కళానిధి | సరిగమసపమధనిస - సనిధపమగరిస |

| | |
|---|---|
| పంచమ రాగము | సరిధపనిస - సనిధపమగరిస |
| శుద్ధబంగాళ | సరిమపధస - సధపమరిగరిస |
| మంజరి | సగరిగమపనిధనిస - సనిధపమగరిస |
| హుసేని | సరిగమపధనిస - సనిధపమగరిస |
| కాపి | సరిగమరిపమపధనిస - సనిధపమగరిస |
| శ్రీరంజని | సరిగమధనిస - సనిధమరిగరిస |
| శుద్ధవేళావళి | సరిమపనిస - సనిధనిపమగరిస |
| దర్బారు | సరిమపధనిస - సనిధపమగరిస |
| మందమారి | సరిమపధసా - సనిసధపమరిగస |
| సిద్ధసేన | సగరిగమపధస - సనిధమపమరిగరిస |
| మల్లారు | సరిమగమపధపసా - సధపమరిస |
| ముఖారి | సరిమపధనిధస - సనిధపమగరిస |
| దేవమనోహరి | సరిమపధనిస - సనిధనిపమరిస |
| బాలఘోషి | సరిగపమనిధస - సనిధపమగరిస |
| నాదవరాంగిణి | సపమరిగరిస - సపనిధపమగరిగస॥ |

౨౩.—గౌరీమనోహరి-చరి, సాగా, శుమ,ప,చధ, కాని.

| | |
|---|---|
| వేళావళి | సరిమపధస - సనిధపమగరిస॥ |

౨౪.—వరుణప్రియ-చరి, సాగా, శుమ, ప, షధ, కాని.

| | |
|---|---|
| వీరవసంతము | సగరిమపస - సనిధపమగరిస॥ |

౨౫.—మారరంజని-చరి, అంగా, శుమ, ప, శుధ, శుని.

| | |
|---|---|
| శరద్ద్యుతి | సరిగమపధనిధస - సనిధపమగరిస |
| దేశముఖారి | సరిగమపధనిధస - సధనిధపమగరిస |
| కేసరి | సరిగమమధమధస - సధనిధపమగరిస |
| దేవసాళగము | సగమధనిస - సపనిధపమగరిస॥ |

౨౬.—చారుకేశి - చరి, అంగా, శుమ, ప, శుధ, కైని.

| | |
|---|---|
| తరంగిణి | సరిమగరిమపధనిధస - సనిధపమగరిస |
| శుక్రజ్యోతి | సరిగమపధనిస - సనిపధమగరిస॥ |

౨౭.—సరసాంగి - చరి, అంగా, శుమ, ప, శుధ, కాని.

| | |
|---|---|
| సురసేన | సరిమపధస - సనిధపమగరిస |
| దివ్యపంచమము | సరిగమపధనిస - సనిధపమగరిస |
| కమలామనోహరి | సగమపనిస - సనిధపమగస |
| భోగలీల | సమగమపధనిస - సనిధపగరిస॥ |

౨౮.—హరికాంభోజి-చరి, అంగా, శుమ,ప,చథ, కైని.

| | |
|---|---|
| కాంభోజి | సరిగమపధస - సనిధపమగరిస |
| కేదారగౌళ | సరిమపనిస - సనిధపమగరిస |
| నారాయణి | సరిమపధస - సనిధపమరిస |
| నారాయణగౌళ | సరిమపనిధనిస - సనిధపమగరిస॥ |
| మాళవి | సరిగమపనిమధనిస - సనిధనిపమగమరిస |
| ఛాయాతరంగిణి | సరిమగమపనిస - సనిధపమగరిస |
| బలహంస | సరిమపధస - సనిధపమరిమగస |
| నటనారాయణి | సరిగమధనిధస - సనిధపమగమరిస |
| మోహన | సరిగపధస - సధపగరిస |
| కాపినారాయణి | సరిమపనిస - సనిధపమగరిస |
| ఝంఝూటి | ధసరిగమపధని - ధపమగరిసనిధపధస |
| శహాన | సరిగమపమధనిస - సనిధపమగమరిగరిస |
| ఈశమనోహరి | సరిగమపధనిస - సనిధపమరిమగరిస |
| ప్రతాపవరాళి | సరిమపస - సధపమగరిస |
| కుంతలవరాళి | సమపధనిధస - సనిధపమస |

| | |
|---|---|
| సరస్వతీమనోహరి | సరిగమధస - సధనిపమగరిస |
| నీలాంబరి | సరిగమపధపనిస - సనిపమగరిగస |
| సామరాగము | సరిమపధస - సధపమగరిస |
| మాయాతరంగిణి | సరిమగపమనిస - సనిధపమగరిస |
| ఉమాభరణము | సరిగమపధని - సనిపమరిగమరిస |
| ఆంధాళి | సరిమపనిస - సనిపమరిగమరిస |
| ద్విజావంతి | సరిమగమపధనిస - సనిధపమగరిగస |
| మత్తకోకిల | సరిధపని - ధపసరిని |
| బంగాళ | సరిగమపమరిపస - సనిపమరిగరిస |
| రాగపంజరము | సరిమపధనిధస - సనిధమరిస |
| రవిచంద్రిక | సరిగమధనిధస - సనిధమగరిస |
| కోకిలధ్వని | సరిగమధనిధస - సనిధనిపమగరిస |
| నవరసకన్నడ | సగమపస - సనిధమాగరిస |
| స్వరావళి | సమగమపనిధనిస - సనిధపమగరిస |
| నాగస్వరావళి | సగమపధస - సధపమగస |
| బహుదారి | సగమధపధనిస - సనిపమగస |
| యదుకులకాంభోజి | సరిమపధస - సనిధపమగరిస |
| సురటి | సరిమపనిస - సనిధపమగపమరిస |
| కమాసు | సగమపధనిస - రిసనిధపమగస |
| నాటకురంజి | సరిగమధనిస - సనిధమగస |
| దేశాక్షి | సరిగమపధస - సనిధమగమరిస |
| సింధుకన్నడ | సమగమరిగమపధపస - సనిధనిధపమగరిస॥ |

౨౯.—ధీరశంకరాభరణము - చరి, అంగా, శుమ, ప, చధ, కాని.

| | |
|---|---|
| సురంజి | సనిసరిగమపధ - ధపమగరిసనిస |

| | |
|---|---|
| కేదారము | సమగమపనిస - సనిపమగమధమగరిస |
| ఆహిరినాట | సమగమపధనిస - సనిపధనిపగమగస |
| మాహురి | సరిగరిమపని - ధపమగరిస |
| కోలాహలము | సపమగమపధనిస - సనిధపమగరిస |
| జనరంజని | సరిగమపధపనిస - సధపమరిస |
| బ్యాగు | సగమపనిధనిస - సనిధపమగరిస |
| హంసధ్వని | సరిగపనిస - సనిపగరిస |
| పూర్ణచంద్రిక | సరిగమపధపస - సనిపధపమగమరిస |
| దేవగాంధారి | సరిమపధస - సనిధపమగరిస |
| ఆరభి | సరిమపధస - సనిధపమగరిస |
| నవరోజు | పధనిసరిగమప - మగరిసనిధప |
| జూఠాణి | సరిమపనిస - సనిధపమగరిస |
| ఝులాపు | పనిసరిగమప - మగరిసనిపని |
| కన్నడ | గరిసరిగమపమధనిస - సనిసధపమపగమరిస |
| బిలహరి | సరిగపధస - సనిధపమగరిస |
| శుద్ధసావేరి | సరిమపధస - సధపమరిస [స |
| నాగధ్వని | సరిసమగమపనిధమపనిధనిస - సనిధనిపమగ |
| శుద్ధవసంతము | సరిగమపనిస - సధనిపమగరిస |
| ధీరమతి | సగరిగమపమనిధస - సనిపధసపమగరిస |
| బేగడ | సగరిగమపధనిధపస - సనిధపమగరిస |
| వివర్ధని | సరిమపస - సనిధపమగరిస |
| సింధురాగము | సరిగరిమపస - సనిధపనిధమగరిస |
| పూర్వగౌళ | సరిమగరిమపనిధనిస - సనిధపమగరిస |
| శంభుక్రియ | సగరిమపనిస - సనిపనిమగరిస |

గౌడమల్లారు సరిమపధస - సనిధమగరిస

గరుడధ్వని సరిగమపధనిస - సధపగరిస॥

౩౦.—నాగానందిని-చరి, అంగా, శుమ, ప, షధ, కాని.

సామంతము సరిగమపధనిస - సనిధనిపమగరిస॥

౩౧.—యాగప్రియ-షరి, అంగా, శుమ, ప, శుధ, శుని.

కలహంస సరిమపధనిధస - సనిధపమరిస॥

౩౨.—రాగవర్ధని - షరి, అంగా, శుమ, ప, శుధ, కైని.

రాగచూడామణి సరిగమపస - సనిధమరిగస॥

33.—గాంగేయభూషణి - షరి, అంగా, శుమ, ప, శుధ, కాని.

గంగాతరంగిణి సరిగమపస - సనిధపమగమరిస॥

౩౪.—వాగధీశ్వరి - షరి, అంగా, శుమ, ప, చధ, కైని.

ఛాయానాట సరిగమపమపస - సనిధనిపమరిస

భానుమంజరి సరిగమపనిస - సనిపమరిగరిస

శారదాభరణము సమగమపధనిస - సనిధమపమరిస॥

౩౫.—శూలిని - షరి, అంగా, శుమ, ప, చధ, కాని.

గానవారిధి సమరిగమపధనిస - సధనిపమరిస॥

౩౬.—చలనాట - షరి, అంగా, శుమ, ప, షధ, కాని.

నాట సరిగమపధనిస - సనిపమరిస

ఘంజుళ సరిగమపధనిస - సనిధపమగరిస

గంభీరనాట సరిగమపధనిస - సనిధపమగరిస॥

౩౭.—సాలగము - శురి, శుగ, ప్రమ, ప, శుధ, శుని.

సాళవి సగరిగమపధనిధస - సనిధపమగరిస

భోగసావేరి — సరిమపధని - ధపమగరిస

ఆలాపి — సరిగమపధనిస - సనిధపమగరిస॥

౩౮.—జలార్ణవము - శురి, శుగ, ప్రమ, ప, శుధ, కైని.

జగన్మోహనము — సరిమపధసనిస - సనిధపమగరిస॥

౩౯.—ఝాలవరాళి - శురి, శుగ, ప్రమ, ప, శుధ, కాని.

కోకిలపంచమము — పధనిసరిగరిసనిధపధనిస

భూపాలపంచమము — సగరిగపమధస - సపధమసరిస॥

౪౦.—నవనీత - శురి, శుగ, ప్రమ, ప, చధ, కైని.

నభోమణి — సరిగరిమపస - సనిధపమగరిస॥

౪౧.—పావని - శురి, శుగ, ప్రమ, ప, చధ, కాని.

ప్రభావతి — సరిమపధనిస - సనిధమపమరిగరిస

చంద్రజ్యోతి — సరిగమపధస - పధపమగరిస॥

౪౨.— రఘుప్రియ - శురి, శుగ, ప్రమ, ప, షధ, కాని.

రఘులీల — సమరిపమగమపమరిమపనిస - సనిధనిపమగ మరిమగరిస

గంధర్వము — మపధనిసరిగరిస - నిపమపధనిస

గోమతి — సరిగమపధని - పమరిగరిస॥

౪౩.—గవాంభోధి - శురి, సాగా, ప్రమ, ప, శుధ, శుని.

గీర్వాణి — సరిగరిమగమధనిపనిధస - సనిధపమగరిస

కలివసంతము — సగమపధనిస - సనిపమగస॥

౪౪.—భవప్రియ - శురి, సాగా, ప్రమ, ప, శుధ, కైని.

భవాని — సరిగమధనిస - సనిధమగరిస

సరసీరుహము — సరిగమధనిధస - సనిధమగరిస॥

౪౫.—శుభపంతువరాళి-శురి. సాగా, ప్రమ.ప.శుధ.కాని.

| | |
|---|---|
| పంతువరాళి | సరిగమపధనిస - సనిధపమగరిస॥ |

౪౬.—షడ్విధమార్గిణి-శురి. సాగా. ప్రమ, ప. చధ. కైని.

| | |
|---|---|
| తీవ్రవాహిని | సరిగమపధపనిస - సనిధపమగరిగమరిస |
| శ్రీకంఠి | సగమపధనిస - సనిధపమగస॥ |

౪౭.—సువర్ణాంగి - శురి. సాగా, ప్రమ. ప, చధ. కాని.

| | |
|---|---|
| సౌవీరము | సరిగరిమపధనిస - సనిపధపమగరిస |
| రతిక | సరిగరిగమపధనిస - సనిధపమగరిస |
| ఆభీరు | పధనిసమగమప - మగసనిధప॥ |

౪౮.—దివ్యమణి - శురి, సాగా, ప్రమ, ప, షధ, కాని.

| | |
|---|---|
| జీవంతిని | సమపధనిస - సనిపమగస |
| శుద్ధగాంధారి | సరిగమనిస - సనిధనిపమరిస |
| ఆమ్రుపంచమము | సరిగమధనిస - సనిధమగసరిస |
| ఆదిపంచమము | సరిపధనిస - సనిధనిపమగరిస॥ |

౪౯.—ధవళాంబరి - శురి. అంగా, ప్రమ. ప, శుధ, శుని.

| | |
|---|---|
| ధవళాంగి | సమగమపధనిధస - సనిధపమగరిస |
| భిన్నహేరాళి | సమపధనిధస - సనిధపమగరిస |
| దేవగిరి | సరిమపధస - సనిధపమగరిగస |
| ధర్మిణి | సరిగమధనిస - సనిధమగరిస॥ |

౫౦.—నామనారాయణి-శురి. అంగా, ప్రమ.ప, శుధ, కైని.

| | |
|---|---|
| నర్మద | సరిగమధనిస - సనిధమపమగరిస |
| మందారి | సరిగమపనిస సనిపమగరిస |
| ప్రతాపము | సగమపధనిస - సనిధపమసరిస |
| మధుకరి | సరిగమపధనిస - సనిధపమగరిస॥ |

౫౧.—కామవర్ధని - శురి. అంగా. ప్రమ. ప. శుధ. కాని.

రామక్రియ    సరిగమపధనిస - సనిధపమగరిస
దీపకము    సగమపధపస - సనిధనిపమగరిస
భోగవసంతము    సరిగమధనిస - సరిధమగరిస॥

౫౨.—రామప్రియ - శురి. అంగా, ప్రమ. ప. చధ. కై. ని.

రామమనోహరి    సరిగమపధనిస - సనిధపమగరిస॥

౫౩.—గమనశ్రమ - శురి. అంగా. ప్రమ. ప. చధ. కాని.

గమనక్రియ    సరిమపధనిస - సనిధపమగమరిస
పూర్వకల్యాణి    సరిగమపధనిధస - సనిధపమగస॥

౫౪.—విశ్వంభరి - శురి. అంగా. ప్రమ. ప, షధ. కాని.

వైశాఖము    సరిగమపధనిస - సనిధనిపమగమరిస॥

౫౫.—శ్యామలాంగి - చరి. సాగా. ప్రమ. ప. శుధ. శుని.

శ్యామల    సగరిగమపధనిధస - సనిధపమగరిస
దేశావళి    సరిగమధనిధస - సనిధమగరిస॥

౫౬.—షణ్ముఖప్రియ - చరి. సాగా. ప్రమ, ప.శుధ. కై. ని.

త్రిమూర్తి    సరిగమధనిస - సనిధమగరిస
వసుకరి    సగమపధనిస - సనిధమగస
భాషిణి    సగరిగమపధనిస - సనిధపమగరిస
గురుగద్య    నిసగమపధని - ధపమగరిసని॥

౫౭.—సింహేంద్రమధ్యమ - చరి. సాగా. ప్రమ. ప. శుధ, కాని.

సీమంతిని    సరిగమపధనిస - సపమగరిస
మాధవమనోహరి    సగరిగమపనిధనిస - సనిధమగరిస
శేషనాదము    సరిగమపధస - సనిధపమగరిస

ఘూర్ట్టాణము — సరిగమధనిస - సనిధమగరిస
సర్వాంగి — సరిమధనిస - సనిధమగసరిస
శుద్ధరాగము — సరిగమపనిస - సనిపమగసరిస॥

౫౮.—హేమవతి - చరి. సాగా. ప్రమ. ప. చధ. కైని.

సింహారవము — సరిమపనిస - సనిపమరిగరిస॥

౫౯.—ధర్మవతి - చరి. సాగా. ప్రమ. ప. చధ. కాని.

ధౌమ్యరాగము — సరిగమపధస - సనిధపమగరిస
రంజని — సరిగమధస - సనిధమగసరిస

౬౦.—నీతిమతి - చరి. సాగా. ప్రమ. ప. షధ. కాని.

నిషధరాగము — సగరిమపస - సనిధమపనిపమగరిస
హంసనాదము — సరిమపధనిస - సనిధనిపమరిస
గౌరీక్రియ — సగమపధనిస - సనిధనిపమగస
కైకవశి — సరిగమపధనిస - సనిపమగరిస॥

౬౧.—కాంతామణి - చరి. అంగా. ప్రమ. ప. శుధ. శుని.

కుంతలము — సరిగమపధనిధస - సనిధపమగమరిస
శ్రుతిరంజని — సరిగమపధని - నిధపమగసరిస॥

౬౨.—రిషభప్రియ - చరి. అంగా. ప్రమ. ప. శుధ. కైని.

రత్నభాను — సరిమగరిమపనిధనిస - సనిధపమగరిస॥

౬౩.—లతాంగి - చరి. అంగా. ప్రమ. ప. శుధ. కాని.

గోత్రారి — సరిమపధస - సనిధపమగరిస॥

౬౪.—వాచస్పతి - చరి. అంగా. ప్రమ. ప. చధ. కైని.

బర్బర — సగమరిగమధనిస - సనిధమగస
ఉత్తరి — సగమపధనిస - సనిధమగస

భూషావళి సరిగమపధస - సనిధపమగరిస
సారంగ సరిగమపధనిస - సనిధపమరిగమరిస
సరస్వతి సరిమపధస - సనిధపమరిస
భోగీశ్వరి సరిగపధనిధస - సనిధపమగరిస॥

౬౫.—మేచకల్యాణి - చరి. అంగా. ప్రమ, ప, చధ, కాని.

ఆమోద సరిగమనిస - సనిమగరిస
యమునాకల్యాణి సరిగపమపధస - సధపమపగరిస
చంద్రకాంతము సరిగమపధనిస - సనిధపమగరిస॥

౬౬.—చిత్రాంబరి - చరి. అంగా. ప్రమ. ప, షధ, కాని.

చతురంగిణి సమగమపనిస - సనిధనిపగమగరిస॥

౬౭.—సుచరిత్ర - షరి. అంగా. ప్రమ. ప. శుధ. శుని.

సత్యవతి సరిమపధనిధస - సనిధపమగమరిస॥

౬౮.—జ్యోతిస్వరూపిణి-షరి.అంగా. ప్రమ.ప.శుధ. కైని.

జ్యోతిష్మతి సరిగమపస - సనిధమపమరిగస॥

౬౯.—ధాతువర్ధని - షరి. అంగా. ప్రమ. ప. శుధ. కాని.

ధాతపంచమము సరిగమపనిపస - సనిధపమరిగమరిస॥

౭౦.—నాసికాభూషణి - షరి. అంగా. ప్రమ.ప.చధ. కైని.

నాసామణి సరిగమపమపస - సనిధనిపమరిస॥

౭౧.—కోసలము - షరి. అంగా. ప్రమ. ప. చధ. కాని.

కుసుమావళి సగమపధస - సనిధపమగమరిస॥

౭౨.—రసికప్రియ - షరి. అంగా. ప్రమ. ప. షధ. కాని.

రసమంజరి సరిగమపధనిస - సనిపమరిస॥

పైఁజెప్పిన రాగములందు మిక్కిలి వాడుకయందుండునవి
అకారాదిగా వాని మేళకర్తలసంఖ్యలతోడ
ఈక్రింద వివరింపఁబడుచున్నవి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అఠాణా | ౨౯ | ద్విజావంతి | ౨౮ | మాంజి | ౨౦ |
| అసావేరి | ౮ | ధన్యాసి | ౮ | ముఖారి | ౨౨ |
| ఆనందభైరవి | ౨౦ | నవరసకన్నడ | ౨౮ | మేఘరంజి | ౧౫ |
| ఆభోగి | ౨౨ | నాగస్వరావళి | ౨౮ | మోహన | ౨౮ |
| ఆరభి | ౨౯ | నాట | ౩౬ | యదుకులకాంభో | ౨౮ |
| ఆహిరి | ౮ | నాటకురంజి | ౨౮ | యమునాకల్యా | ౬౫ |
| కన్నడ | ౨౯ | నాధనామక్రియ | ౧౫ | రీతిగౌళ | ౨౦ |
| కమలామనోహరి | ౨౭ | నాయకి | ౨౦ | రేగుప్తి | ౧౫ |
| కమాసు | ౨౮ | నారాయణగౌళ | ౨౮ | లలిత | ౧౫ |
| కాంభోజి | ౨౮ | నీలాంబరి | ౨౮ | వసంత | ౧౫ |
| కాపి | ౨౨ | పరజు | ౧౫ | వేగవాహిని | ౧౬ |
| కుంతలవరాళి | ౨౮ | పున్నాగవరాళి | ౮ | శహాన | ౨౮ |
| కురంజి | ౨౯ | పూర్వకల్యాణి | ౫౩ | శుద్ధసావేరి | ౨౯ |
| కేదార | ౨౯ | పూర్ణచంద్రిక | ౨౯ | శ్రీరంజని | ౨౨ |
| కేదారగౌళ | ౨౮ | బంగాళ | ౨౮ | శ్రీరాగము | ౨౨ |
| కైకవశి | ౬౦ | బలహంస | ౨౮ | సరస్వతీమనోహ | ౨౮ |
| కోలాహలము | ౨౯ | బిలహరి | ౨౯ | సామ | ౨౮ |
| గౌళ | ౧౫ | బేగడ | ౨౯ | సారంగ | ౬౪ |
| గౌళిపంతు | ౧౫ | బౌళి | ౧౫ | సావేరి | ౧౫ |
| జంఝూటి | ౨౮ | బ్యాగు | ౨౯ | సురటి | ౨౮ |
| జనరంజని | ౨౯ | భూపాలము | ౮ | సైంధవి | ౨౨ |
| తోడి | ౮ | భైరవి | ౨౦ | సౌరాష్ట్ర | ౧౫ |
| దర్బారు | ౨౨ | మందారి | ౫౦ | హంసధ్వని | ౨౯ |
| దేవమనోహరి | ౨౨ | మధ్యమావతి | ౨౨ | హుసేని | ౨౨ |

శ్లో॥ సంయోగేచవియోగేచ వర్తతేహస్తయోర్ద్వయోః॥ వ్యాప్తమానోదశప్రాణై స్సకాలస్తాళసంజ్ఞికః ॥ తకారశ్శంకరః ప్రోక్తోలకారశ్శక్తిరుచ్యతే। శివశక్తిసమాయోగాత్తాళ నామాభిధీయతే॥ శివశక్త్యాత్మకం పుణ్యంయశస్యం భుక్తిముక్తిదం | దశప్రాణాత్మకంతాళంయోజానాతిసతత్త్వవిత్ ॥ గీతంవాద్యంచనృత్యంచ తాళహీనంన రాజతే ॥ తౌర్యత్రికం తాళహీనంచాల యేత్పురుషాధమః। సపాపీనరకం ఘోరమనుగచ్ఛతి సాన్వయః ॥ తా ॥ హస్తద్వయమందును సంయోగ వియోగంబులంగల్గి దశప్రాణాత్మకంబగునది తాళమనంబడును. తాళశబ్దమందలి వర్ణములు రెంటికిని శంకరుఁడును పార్వతియు నధిదేవతలగుటంజేసి తాళము శివశక్త్యాత్మక మనందగు. అట్టి భుక్తిముక్తిప్రదంబగు తాళముతెలిసినవాఁడు తత్త్వవిదుఁడన నొప్పును. తాళహీనంబైనచో గీతవాద్యనృత్యములు ప్రకాశింపవు. తాళానుగుణంబుగా నుండునట్లు నడిపించువాఁడు ఘోరనరకము ననుభవించునని శాస్త్రసిద్ధాంతమని యెఱుంగునది. మఱియు, తలప్రతిష్ఠాయాం, అనుధాతువువలన గీతవాద్యనృత్యంబులు తాళమునందు నెలకొనియుండునని వ్యక్తీకరించుచున్నది. శ్లో॥ కాలోమార్గః క్రియాంగాని గ్రహోజాతిః కళాలయః। యతిః ప్రస్తారకంచేతితాళ ప్రాణదశస్మృతః ॥ కాలము, మార్గము, క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రస్తారము, ఇవి తాళమునకు దశప్రాణములు.

౧. కాలము.— నూఱుతామరరేకులు ఒకటిమీఁద నొకటి దొంతరగాఁజేర్చి సూదిగొని పొడువగా ఒకరేకు తెగినకాలము క్షణమనంబడును. అట్టి క్షణములు ఎనిమిదైన లవము. లవములు ఎనిమిదిగూడిన కాష్ట. ఎనిమిది కాష్టలు నిమిషమనంబడును.

నిమిషములు ఎనిమిదిగూడినకళ. నాలుగుకళలు అనుద్రుతమగును. అవి రెండైన ద్రుతము. ద్రుతములు రెండుకూడిన లఘువు. లఘువులు రెండుకూడిన గురువని, మూఁడుకూడిన ప్లుతమని, నాలుగుకూడిన కాకపాదమనియుఁ జెప్పంబడును.*

౨. మార్గము.— దక్షిణము, వార్తికము, చిత్రము, చిత్రతరము, చిత్రతమము, అతిచిత్రము, అని మార్గములు ఆఱువిధములు. దక్షిణమార్గమున ఎనిమిదిమాత్రలుగలది ఒక్కకళయనంబడును. వార్తికమున నాలుగుమాత్రలు గలదగును. చిత్రమున రెండుమాత్రలు, చిత్రతరమున ఒక్కమాత్ర, చిత్రతమమున అరమాత్ర, అతిచిత్రమున అనుద్రుతమే ఒక్కకళయనఁబడును.

3. క్రియ.— మార్గక్రియలు, దేశ్యక్రియలు. అని క్రియలు రెండువిధములు. మార్గక్రియలు, నిశ్శబ్దక్రియలని, సశబ్దక్రియలని రెండువిధములు. ఆవాపము, విక్షేపము, ప్రవేశము, నిష్క్రామము, ఇవి నిశ్శబ్దక్రియలు. ధ్రువము, శమ్యము, తాళము, సన్నిపాతము, ఇవి సశబ్దక్రియలు. ఆవాపమనఁగా, వ్రేళ్లన్ని ముడుచుట. విక్షేపమనఁగా, వ్రేళ్లన్నివిప్పుట. ప్రవేశమనఁగ, కుడివంకకుతెచ్చుట. నిష్క్రామమనఁగ, పాడవుగాఁజూపుట. ధ్రువమనఁగా, చిటికవేయుట. శమ్యమనఁగా, కుడిచేతిమీఁద ఎడమచేతితో ఘాతవేయుట. తాళమనఁగా, ఎడమచేతిమీఁద కుడిచేతితో ఘాతవేయుట. సన్నిపాతమనఁగా రెండుచేతుల ఘాతలు సమముగాపడుట. దేశ్యక్రియలు ౮ విధములు గలవి. అవిధ్రువక, సర్పిణి, కృష్య, పద్మిని, విసర్జిత, విక్షిప్త, పతాక, పతిత, అనంబడును. అందు మొదటిది నిశ్శబ్దమైన చిటిక. ౨ది, కుడివంకకు చేయిచాచుట. 3ది, ఎడమవంకకు చేయి

చాచుట. ౪ది, అధోగతిగా చేయిచాచుట. ౫ది, వెలపట విసరుట. ౬ది, వ్రేళ్లన్నిముడుచుట. ౭ది, పాడవుగా నెత్తుట. ౮ది, ఎడమువంకకు లోనుగా తెచ్చుట.

౪. అంగము.— తాళసంఖ్యను దెలియుటకు సాధనంబగు సంజ్ఞా విశేషము అంగమనంబడును. అనుద్రుతము, ద్రుతము, లఘువు, గురువు, ప్లుతము, కాకపాదము అని అంగములాఱు. తత్సంజ్ఞలు, అక్షరకాలమును, ఈక్రిందవ్రాయఁబడుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| ౧ - అనుద్రుతము | ◡ | ౮ - గురువు | 8 |
| ౨ - ద్రుతము | ౦ | ౧౨ - ప్లుతము | • 3 |
| ౪ - లఘువు | । | ౧౬ - కాకపాదము | + |

౫. గ్రహము.— అతీతము, అనాగతము, సమము, విషమము, అని నాలుగువిధములుగలది. గీతము నడిచినపిమ్మట తాళము నడుచుట అతీతమనంబడును. తాళము నడిచినపిదప గీతము నడుచుట అనాగతమనఁబడును. తాళగీతములు సమముగానడుచుట సమమనంబడును. ఈమూడువిధములుగాక వేఱుగానడుచుట విషమమనంబడును.

౬. జాతి.— చతురశ్రము, త్రిశ్రము, మిశ్రము, ఖండము, సంకీర్ణము, అని ఐదువిధముల నొప్పును. అవి, వరుసగా, ౪, ౩, ౭, ౫, ౯ - సంఖ్యలుగల్గి, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, సంకీర్ణ జాతు లనంబరగును.

౭. కళ.— దీర్ఘాక్షరములు బిందుపూర్వాక్షరములు సంయుక్తాక్షరమునకు ముందున్నయక్షరములు గురువులనంబడును. తక్కినవి

లఘువులు. అందుగురువు రెండుకళలుగలది. లఘువు ఒక్కకళ గలది. చచ్చత్పుట, చాచత్పుట, షట్పితాపుత్రిక, సంపద్వేష్ట, ఉద్ఘట్టములను ఈ ౫ తాళములు కళలనంబడును.

౮. లయ.— తాళము నడుమనడిచెడికాలము లయ అనంబడును. అది ద్రుతము, మధ్యము, విళంబము, అని త్రివిధము మిక్కిలి శీఘ్రమైనది ద్రుతము. దానిని ఇనుమడింపమధ్యము, దానిని ఇనుమడింప విళంబమగును.

౯. యతి.— లయాప్రవృత్తియొక్క నిర్ణయమందు యుక్తమైనది యతి అనంబడును. అది, సమము, శ్రోత్రోవహము, గోపుచ్ఛ మని త్రివిధము. ఆదిమధ్యాంతములందు ఒక్కలయ గల్గియుం డునది సమయతి. విళంబమధ్య ద్రుతములుగలది శ్రోత్రోవహ యతి, ద్రుతమధ్యవిళంబములుగలది గోపుచ్ఛయతి - మఱియు నీయతియం దనేకభేదంబులుగలవు.

౧౦. ప్రస్తారము.— నష్టము, ఉద్దిష్టము, పాతాళము, ద్రుతమేరువు, లఘుమేరువు, గురుమేరువు, ప్లుతమేరువు, సంయోగమేరువు, ఖండప్రస్తారము, యతిప్రస్తారము, అని పదివిధంబులనుండును. చచ్చత్పుటాది తాళపంచకము, ఈశ్వరుఁడు, సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన్యములను తనపంచ ముఖంబులవలన నందికేశ్వరునికొఱకుకలుగఁజేసెను. పిమ్మట, దత్తిల, ఆంజనేయాది భరతశాస్త్రజ్ఞులు లోకోపకారముగ దానిని విస్తరింపఁజేసి నూటయొక్కతాళము కలుగఁజేసిరి.

తాళప్రకరణము సమాప్తము.

లోకమునందు నాయికా నాయకులకు పరస్పరావలోక నాదికముచే హృదయమందు సముత్పన్నంబగు రతి స్థాయియనంబడును. ఆస్థాయి, విభావ, అనుభావ, సాత్విక, వ్యభిచారి భావములచే మనోజ్ఞత్వము పొందింపఁబడి రసమగుచున్నది.

రసోత్పాదన కారణము విభావమనఁబడును. హృదయస్థితమైనరతిని అభివ్యక్తముచేయుచున్న భ్రూవిక్షేప కటాక్షాదికము అనుభావమనంబడును. పరగత సుఖదుఃఖముల భావనచేనైన యంతఃకరణముయొక్క తన్మయీభావము సత్వమనంబడును. అందుండి కలుగునవి సాత్వికములు. రసోత్పత్తికి సహకారులు వ్యభిచారి భావములనంబడును. ఇవి సంచారులనియు చెప్పనగును.

విభావము.— ఆలంబనము. ఉద్దీపనము, అని ద్వివిధము. ఆలంబనమనఁగా, రత్యాదులకు విషయీభూతులైన నాయికా నాయకులు. ఉద్దీపనమనఁగా గుణచేష్టాలంకార తటస్థములు. గుణములు = రూపయౌవనలావణ్యాదులు. చేష్టలు = హావభావాదులు. అవి ౧౮ - అలంకారము=నూపురాంగదాదులు. తటస్థములు= చంద్రోదయ మలయమారుతకోకిలాలాపాదులు. సాత్వికములు = అశ్రుస్వేదాదికము. అవి ౮-లేఁజెమట, స్తంభితము, రోమాంచము, స్వరభంగము, కంపము. వివర్ణము, బాష్పము, ప్రళయము, అని. సంచారులు = స్థాయిపోషకములగు నిర్వేదాదులు, అవి 33 - ఈ నాలుగువిధములగు భావములచే రసికజనులను బొందెడు స్థాయీ భావము రసత్వమును బొందుచున్నది.

---

రసమునకు ఆధారముగ చెప్పఁబడుచున్న నాయిక, స్వీయ, పరకీయ, సామాన్య, యని త్రివిధయగును.

## స్వీయాప్రకరణము.

పరిణీతయై పతియందుమాత్రము ప్రీతిగల ప్రతివ్రత స్వీయ యనంబడును. దానికి పతిశుశ్రూష, శీలసంరక్షణము, ఆర్జవము, క్షమ, ఇవిచేష్టలు.

స్వీయ.— ముగ్ధ, మధ్య, ప్రౌఢయని మూడువిధములు గలదగును.
అంకురింపఁబడని యౌవనముగలకాంత ముగ్ధ.
లజ్జయు,మదనోత్సాహంబును సమానంబుగాగలదిమధ్య.
పతియందు రతికేళికోవిదయగునది ప్రౌఢ.

మధ్యాప్రౌఢలు కోపముదోఁచునెడ, ధీర, అధీర, ధీరాధీర, అని త్రివిధలగుదురు. ఈధీరాదిభేధంబులాఱును జ్యేష్ఠాకనిష్ఠాభేదంబుచే మరల ద్వివిధంబగు. పతియందు అధికస్నేహంబుగలది జ్యేష్ఠయని, స్వల్పస్నేహంబుగలది కనిష్ఠయనియుఁ జెప్పంబడును.

## పరకీయాప్రకరణము.

పరపురుషునియందు అనురాగము ప్రకాశముచేయకుండునది పరకీయయనంబరఁగు. అది, పరోఢయని, కన్యయని ద్వివిధయగును.

ఈనాయికయందు గుప్త, విదగ్ధ, లక్షిత, కులట, అనుశయాన, ముదిత, సాహసిక, ఇత్యాదిభేదంబు లంతర్భవించుచున్నవి.

తనచేసినకార్యము దాఁపనేర్చినది గుప్త.
పుంశ్చలీభావంబున సమర్థురాలు విదగ్ధ.
సఖ్యాదులచే తెలిసికొనఁబడిన జారసురతముగలది లక్షిత.
జారసమూహమునుబొందినది కులట.
ఇష్టహానిచేతను, అనిష్టప్రాప్తిచేతను, అనుతపించునది అనుశయాన.
ఇష్టప్రాప్తిచే సంతోషించునది ముదిత.
పతిని వంచించునది సాహసిక.

## సామాన్యాప్రకరణము.

ద్రవ్యాదానమాత్రము నిమిత్తముగా సకలపురుషులయందును అనురాగముగలది సామాన్యయనంబరఁగు. ఈముగ్గురు నాయికలును ప్రత్యేకము ఉత్తమ మధ్యమాధమ భేదముచే, త్రివిధలగుదురు. ప్రియుఁడు అహితముచేసినను తాను హితముచేయునది ఉత్తమ. హితాహితములకు తాను నట్లుచేయునది మధ్యమ. హితముచేయు ప్రియునియందు అహితము నేతలంచి కోపించునది అధమ.

ధీరాదిభేదంబుచేతను, జ్యేష్ఠాకనిష్ఠాభేదముచేతను అయిన మధ్యాప్రగల్భలు పన్నిద్దఱును ముగ్ధయుఁగూడ స్వీయయందు పదుముగ్గురు - పరకీయయందిద్దఱును, సామాన్యయుఁగూడ నాయికలు పదియాఱుగురైరి - ఈనాయికలకు ప్రత్యేకము అవస్థాభేదముచే ప్రోషిత భర్తృకాద్యష్టభేదంబులు గణింప నూటయిరువదియెనిమిది భేదంబులయ్యె. మఱియు వానికి ఉత్తమ మధ్యమాధమభేదంబులు గణింప మున్నూటయెనుబదినాలుగు భేదంబులయ్యె. ఇంతియకాక జాతిభేదంబుచే పరిగణించిన నాయికాభేదము లనంతములగును.

## అష్టవిధనాయికాలక్షణము.

౧. పతి దేశాంతరమునకు పోయియుండ వ్యాకులపడునది ప్రోషిత భర్తృక.

౨. అన్యోపభోగచిహ్నితుఁడై ప్రాతఃకాలమందువచ్చిన పతిని జూచునది ఖండిత.

3. పతిని అవమానించి తరువాత తాపపడునది కలహాంతరిత.

౪. సంకేతస్థలంబున పతింగానక వంచింపఁబడి వ్యాకులహృదయయైనది విప్రలబ్ధ.

౫. సంకేతస్థలంబునకు ప్రియుఁడు రాఁడాయెనని విరహముచే చింతించునది విరహోత్కంఠిత. ఇదే ఉత్క అనఁబడును.

౬. ఇప్పుడు ప్రియుఁడు రాఁగలఁడని సురత సామగ్రీ సన్నాహంబు చేయునది వాసకసజ్జ.

౭. ఎల్లప్పుడును తనయింగిత మెఱింగి ఆజ్ఞనుచేయు పతిగలది స్వాధీనపతిక.

౮. తానుప్రియునిగూర్చి అభిసరించునదియేని, ప్రియుని అభిసరింపఁజేయునదియేని అభిసారిక.

మఱియు, పతి, ఉత్తరక్షణంబుననే పయనంబుపో నిశ్చయించియుండ అది ప్రవత్స్యత్పతికయని, పతి ఆక్షణమే దేశాంతరమునుండి వచ్చుచుండఁగా చూచునది సమాగచ్ఛత్పతి కయనియు పూర్వులుదాహరించిరి. వీరికి, ఇతరనాయికలయందు అంతర్భావములేదు. నాయిక నమ్మికకుపాత్రమై చేరువనుండునదిసఖి. దానికి, అలంకార ఉపాలంభ శిక్షాపరిహాసాదులు కర్మములు.

దూత్య వ్యాపార పారంగత దూతియనంబడును - దానికి, సంఘటనము, విరహముదెలుపుట మొదలగునవి వ్యాపారములు.

## నాయకప్రకరణము.

నాయకులు.— పతి, ఉపపతి, వైశికుఁడు అని త్రివిధులు.

విధ్యుక్తప్రకారమున పాణిగ్రహణము చేసినవాఁడు [పతి.
ఆచారహాని హేతువగువాఁడు ఉపపతి.
సకలవేశ్యోప భోగరసికుఁడు వైశికుఁడు.

పతి.— అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు, అని నాల్గువిధములనొప్పు.

పరాంగనా పరాఙ్ముఖుఁడై స్వీయయందు అనురక్తుఁడగు వాఁడు అనుకూలుఁడు.

సర్వనాయికలందు సమమైన అనురాగము గలవాఁడు దక్షిణుఁడు.

నిశ్శంకముగా నేరముఁజేసియుండియు, నాయిక యెంత పరిహరించినను, పోక మఱియు ప్రియముచెప్పవాఁడు ధృష్టుఁడు.

కాంతలయందు కపటముఁజేయసమర్థుఁడగువాఁడు శఠుఁడు నాయకులకు పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు; విదూషకుఁడు, నని నర్మసచివులు నలుగురుగలరు. కుపితస్త్రీప్రసాదుఁడు పీఠమర్దుఁడు.

కామతంత్రకలాకోవిదుఁడు విటుఁడు. సంధానచతురుఁడు చేటుఁడు.

అంగములు వికృతములుగాఁజేసికొని పరిహాసము సేయునతఁడు విదూషకుఁడు.

సంభోగ విషయకేచ్ఛారూపంబగు చిత్తవృత్తివిశేషము రతియనంబడును - రతిస్థాయి భావము శృంగార మనంబడును. అది సంభోగశృంగారమని, విప్రలంభశృంగారమని ద్వివిధము - దర్శనస్పర్శనాదికము సంభోగము. కారణవిశేషముచే విశ్లేషంబగునది విప్రలంభము. విప్రలంభమున దశావస్థలగును.

అనుక్తంబులు గ్రంథాంతరంబులం దెలియునది.

---

## అభినయదీపిక.

హస్తన్యాసాదులచే పదములయర్థములను వ్యక్తముగాఁ దెలియఁజేయునది అభినయ మనంబడును.

అది.— ఆంగికము, వాచికము, ఆహార్యము, సాత్వికము, అని నాల్గువిధములు. అంగములచేఁజూపఁబడునది ఆంగికము. మాటలచే రచింపఁబడునది వాచికము. హారకేయూరాదులచే నలంకరించుకొనుట ఆహార్యము. సాత్వికాదిభావములచే అభినయించుట సాత్వికము.

నృత్యము.— శిరోభేద, దృష్టిభేద, గ్రీవాభేద, హస్తభేదంబులం బరగుచుండు.

అందు శిరోభేదములు ౯.

౧. సమము = తలనువంచక, పొడవుగానెత్తక, కదలింపక, సమముగానిలుపుట - దీనిని, నృత్తారంభము మొదలగు వానియందుపయోగించునది.

౨. ఉద్వాహితము=శిరస్సును ఊర్ధ్వభాగమున కెత్తి ఆపి దప సమముగానుంచుట - దీనిని, ధ్వజము మొదలగువానియందుపయోగించునది.

3. అధోముఖము = క్రిందిప్రక్కగా శిరస్సునువంచుట- దీనిని, సిగ్గు మొదలగువానియందుపయోగించునది.

౪. ఆలోళితము=శిరస్సును చక్రాకారముగా త్రిప్పుట- దీనిని, గాఢనిద్ర మొదలగువానియందుపయోగించునది.

౫. ధుతము = ఎడమ కుడిప్రక్కలయందు శిరస్సును కదలించుట-దీనిని, లేదనుట మొదలగువానియందుపయోగించునది.

౬. కంపితము = మీఁదుక్రిందుగా శిరస్సును గదలించుట- దీనిని. కోపము మొదలగువానియందుపయోగించునది.

౭. పరావృత్తము = ప్రక్కగా శిరమును ద్రిప్పుట-దీనిని, అట్లుచేయుదునుట మొదలగువానియందుపయోగించునది.

౮. ఉత్క్షిప్తము = పొడవుగా నెత్తఁబడిన శిరస్సు రెండు ప్రక్కలఁ గదలించుట - దీనిని, చేకొనుము మొదలగువానియందుప యోగించునది.

౯. పరివాహితము = రెండుప్రక్కలను చామరమువలె శిరమువంచబఁడుట-దీనిని, వలచుట మొదలగు వానియందుపయోగించునది.

---

## దృష్టిభేదములు ౮.

౧. సమము=ఱెప్పపాటులేకుండునట్లు దేవతాస్త్రీలవలె సమముగాఁజూచెడు చూపు - దీనిని నాట్యారంభము, మొదలగువానియందుపయోగించునది.

౨. ఆలోకితము = త్వరగా కనుబొమ్మలను చక్రాకారముగాత్రిప్పి వ్యక్తముగా చూచునట్టి దృష్టి-దీనినికుమ్మరవానిచక్రము చుట్టుట, మొదలగువానియందుపయోగించునది.

3. సాచి=దృష్టిస్వస్థానమందేనిలిచి కడకంటివఱకు చలనక్రమమువలన చలించుట - దీనిని అభిప్రాయము, మొదలగువానియందుపయోగించునది.

౪. ప్రలోకితము = చూపులు రెండుప్రక్కల కడవఱకు చలించుట - దీనినిసన్న చేయుట, మొదలగువాని యందుపయోగించునది.

౫. నిమీలితము = సగము కన్నునుదెరచుట - దీనిని ఋషివేషము, మొదలగువానియందుపయోగించునది.

౬. ఉల్లోకితము = దృష్టిని పైకిప్రసరింపఁజేసి క్రిందికివంచుట - దీనినిధ్వజాగ్రము, మొధలగువానియందుపయోగించునది.

౭. అనువృత్తము = అతి శీఘ్రముగా క్రింద మీఁదుగాఁ జూచుట - దీనినికోపముతోఁ జూచుట, మొదలగువాని యందుపయోగించునది.

౮. అవలోకితము = క్రిందుగాఁ జూచుట - దీనిని నీడ చూచుట, మొదలగువాని యందుపయోగించునది.

---

## గ్రీవాభేదములు ౪.

౧. సుందరి = అడ్డముగా మెడకదల్చుట - దీనిని స్నేహారంభము, మొదలగువాని యందుపయోగించునది.

౨. తిరశ్చీన = రెండుప్రక్కల నూర్ధ్వభాగములయందు సర్పగతివలె మెడకదలించుట - దీనినికత్తినిద్రిప్పుట, మొదలగువాని యందుపయోగించునది.

3. పరివర్తిత = రెండుప్రక్కల అర్ధచంద్రాకారముగా మెడకదల్చుట - దీనిని శృంగార నటనము, మొదలగు వాని యందుపయోగించునది.

౪. ప్రకంపిత = ముందు వెనుకగా పావురమువలె మెడను కదలించుట - దీనినినీవనుట, మొదలగువాని యందుపయోగించునది.

---

## హస్తభేదములు.

అసంయుతములు సంయుతములు అని హస్తభేదము ద్వివిధము.

### అందు - అసంయుతములు ౨౮.

పతాకము, త్రిపతాకము, అర్ధపతాకము, కర్తరీముఖము, మయూరము, అర్ధచంద్రము, అరాళము, శుకతుండము, ముష్టి,

శిఖరము, కపిత్థము, కటకాముఖము, సూచి, చంద్రకల, పద్మకోశము, సర్పశీర్షము, మృగశీర్షము, సింహాముఖము, లాంగూలము, సోలపద్మము, చతురము, భ్రమరము, హంసాస్యము, హంసపక్షము, సదంశము, ముకుళము, తామ్రచూడము, త్రిశూలము, అని.

## సంయుతహాస్తములు ౨౪.

అంజలి, కపోతము, కర్కటము, స్వస్తిక, డోల, పుష్పపుటము, ఉత్సంగము, శివలింగము, కటకావర్ధనము, కర్తరీస్వస్తికము, శకటము, శంఖము, చక్రము, సంపుటము, పాశము, కీలకము, మత్స్యము, కూర్మము, వరాహము, గరుడము, నాగబంధము, ఖట్వా, భేరుండము, అవహిత్థము, అని.

మఱియు - బాంధవ్యహాస్తములు, బ్రహ్మాదిదేవతాహాస్తములు, రాక్షసహాస్తములు, నవగ్రహహాస్తములు, దశావతారహాస్తములు, బ్రాహ్మణాది చతుర్వర్ణహాస్తములు, లోనగు ననేకభేదంబులు గలవు.

వానినిదెలియుటకు ప్రత్యేకముగ గ్రంథముండుటచే స్వరూపమాత్రము తెలియుటకు ఇందు సంగ్రహముగా వ్రాయుటయ్యెను.

---

గద్య ॥ శ్రీమదాపస్తంబసూత్ర, కాశ్యపగోత్ర, లక్ష్మీనృసింహా
చరణారవింద వందనాభిలాష, నరసింహార్యతనూభవ,
తచ్ఛాత్రు - శింగరార్యప్రకటితంబగు సంగీత
కళానిధియను గానశాస్త్రంబున, స్వర
రాగతాళరసాభినయప్రకరణం
బులంగల పూర్వభాగము.

సమాప్తము.

శ్రీరస్తు.

# సంగీతకళానిధి.

## ఉత్తరభాగము.

### దీక్షితులవారి కృతులు.

వేగవాహిని.— ఖండజాతిలఘువు.

౧. వీణాపుస్తకధారిణీ మాశ్రయే - వేగవాహినీ వాణీమాశ్రయే॥ ఏణాంకయుతజటాజూటమకుటాంతాం-ఏకాగ్రచిత్తనిర్గతాం-విధికాంతాం॥ వీ ॥ పరాద్యఖిలశబ్దస్వరూపావకాశాం - పౌర్ణమీ చంద్రికాధవళ సంకాశాం - కరారవిందాం - కల్యాణదాం భాషాం - కనకచంపకదామభూషావిశేషాం ॥ నిరంతరంభక్త జిహ్వాగ్రవాసాం - నిఖిలప్రపంచ సంకాశవికాసాం - నరాధమానన విలోకనశోకాపహాం - నరహరిహరగురుగుహ పూజిత విగ్రహాం ॥ వీ ॥

అమృతవర్షిణి.— ఆదితాళము.

౨. ఆనందామృతాకర్షిణి - అమృతవర్షిణి - హరాదిపూజితే శివే భవాని॥ ఆ ॥ శ్రీనందనాది సంరక్షిణీ - శ్రీగురుగుహజననీ - చిద్రూపిణి - సానందహృదయనిలయే - సదయే - సద్యస్సువృష్టియే తవేత్వాంసంతతంచింతయే - అమృతేశ్వరి సలిలంవర్షయ వర్షయవర్షయ॥ ఆ ॥

ఆంధాళి.— ఆదితాళము.

3. బృహన్నాయకి - వరదాయకి - బ్రహ్మాది జనని - దేహిముదం దేహిమాంపాహి ॥ అంతస్స్వరూపిణి - చిద్రూపిణి - ఆంధాళిహరణ చణప్రతాపిని ॥ సహస్రదళ సరసీరుహవాసిని - సదానందగురు గుహవిశ్వాసిని ॥ బృ ॥

## నీలాంబరి.— ఆదితాళము.

౪. అంబనీలాయ తాక్షీ - కరుణా కటాక్షీ - అఖిలలోకసాక్షీ - కటాక్షీ ॥ బింబాధరి చిత్ప్రతి బింబాధరి - బిందునాద వశంకరి శంకరి ॥ అంబుజారమణసోదరి ఆదరి - అంబరి కాదంబరి నీలాంబరి ॥ అం ॥ శివరాజధాని క్షేత్రవాసిని - శ్రితజనవిశ్వాసిని శివకాయారోహణే ఉల్లాసిని - చిద్రూపవిలాసిని - నవయోగిని - చక్రవికాసిని - నవరసదరహాసిని - సువర్ణమయవిగ్రహ ప్రకాశిని - సువర్ణమయరాశిని ॥ భువనోదయస్థితిలయవినోదిని - భువనేశ్వరిక్షిప్రప్రసాదిని - నవమాణిక్య వల్లకీవాదిని - భవగురుగుహవేదిని సమ్మోదిని ॥ అం ॥

## ఆనందభైరవి.— రూపకము.

౫. త్యాగరాజయోగవైభవం - సదాశ్రయామి - సదాశివం ॥ అగరాజయోగవైభవం - రాజయోగవైభవం - యోగవైభవం - వైభవం - భవం - వం ॥ త్యా ॥ నాగరాజవినుతపదం - నాదబిందు కళాస్పదం - యోగిరాజ విదితపదం - యుగపద్భోగ మోక్ష ప్రదం - యోగరూఢనామరూప విశ్వసృష్ట్యాదికరణం - యుగపరివృత్త్యబ్ద మాసదినఘటికాద్యావరణం ॥ శ్రీగురుగుహగురుం సచ్చిదానంద భైరవీశం - శివశక్త్యాది సకలతత్త్వస్వరూప ప్రకాశం - సంప్రకాశం - స్వరూపప్రకాశం - తత్త్వస్వరూపప్రకాశం - సకలతత్త్వ స్వరూప ప్రకాశం - శివశక్త్యాది సకలతత్త్వ స్వరూపప్రకాశం ॥ త్యా ॥

## శంకరాభరణము.— చాపు.

౬. అక్షయలింగవిభో - స్వయంభో - అఖిలాండకోటిప్రభో ॥ అక్షర స్వరూప అమితప్రతాప - ఆరూఢవృషవాహ - జగన్మోహ ॥

దక్షశిక్షణదక్షతరసుర - దక్షణవిధివిలక్షణలక్ష్య - లక్షణబహు
విచక్షణసుధా - భక్షణగురుకటాక్షవీక్షణ ॥ బదరీవనమూల
నాయికాసహిత - భద్రకాళీశ భక్తవిహిత - మదన జనకాది
దేవమహిత మాయాకార్య కలనారవిహిత - సదయ గురుగుహ
తాతగుణాతీత - సాధుజనోపేత శంకర నవనీత - హృదయ
విభక్తతుంబురు సంగీత - హ్రీంకారసంభూత హేమగిరినాథ ॥
సదాశ్రిత కల్పక మహీరుహ - పదాంబుజ భవరథ గజతురగప
దాతి సంయుత చైత్రోత్సవ - సదాశివసచ్చిదానందమయ॥అ॥

బేగడ.— రూపకము.

౭. త్యాగరాజాయనమస్తే - నమస్తే ॥ శ్రీ ॥ కాత్యాయనీపతే - పశు
పతే - సింహాసనపతే ॥ వాగీశాద్యఖిల దేవ - వందితపదపంక
జాయ - యోగీశ్వరమానస సంయుక్తవదన వారిజాయ ॥ భోగ
మోక్షదానవాహ - భాగస్థితశైలజాయ - యోగగురు గుహాత్మ
జాయ - త్యాగధ్వజాయ అజాయ ॥ త్యా ॥ ముకుందాదిపూజిత
సోమస్కంద మూర్తయే - ముచుకుందాది భక్తజన మనోరథ
పూర్తయే - ముకురబింబప్రతి బింబితముఖస్ఫూర్తయే - ముని
పక్షిమృగకీటాదిముక్తి ప్రదకీర్తయే ॥ సకలాగమ మంత్రతంత్ర
సారజ్ఞానురక్తయే - అకథాదిత్రిరేఖాత్మకాధారప్రవృత్తయే -
సకలనిష్కళ స్వరూప సచ్చిత్సుఖ వ్యాప్తయే - వికల్ప భేద
యుక్తయే - విటంక రూపశక్తయే ॥ త్యా ॥

కాంభోజీ.— రూపకము.

౮. శ్రీసుబ్రహ్మణ్యాయ నమస్తే - నమస్తే - మనసిజ కోటికోటి
లావణ్యాయ దీనశరణ్యాయ ॥ శ్రీ ॥ భూసురాది సమస్తజన
పూజితాబ్జచరణాయ - వాసుకితక్షకాది సర్పస్వరూపధర

ణాయ - వాసవాది సకలదేవవందితాయ వరేణ్యాయ - దాస
జనాభీష్ట ప్రదదక్షతరాగ్రగణ్యాయ ॥ శ్రీ ॥ తారక సింహముఖ
శూరపద్మాసుర సంహర్త్రే - తాపత్రయహరణ నిపుణతత్త్వోప
దేశకర్త్రే - వీరనుతగురుగుహాయాజ్ఞానధ్వాంతసవిత్రే - విజయ
వల్లీభర్త్రే - శక్త్యాయుధధర్త్రే ॥ ధీరాయనతవిధాత్రే - దేవ
రాజజామాత్రే - భూరాదిభువనభోక్త్రే భోగమోక్షప్రదాత్రే ॥ శ్రీ ॥

## మోహన.— చాపు.

౯. నరసింహాగచ్ఛ పరబ్రహ్మ పుచ్ఛ - స్వేచ్ఛ స్వచ్ఛ ॥ హరిహర
బ్రహ్మేంద్రాదిపూజితాద్యశ్చ - పరమభాగవత ప్రహ్లాదాభయ
దశ్చ ॥ న ॥ ధీరతరఘటికాచలేశ్వర - సారకర హేమకోటీశ్వర-
వీరపర మోహనవిభాస్వర - మారపరమానవహరీశ్వర ॥ మురహర
నగధరసరసిజకర - పరమపురుష పవనజశుభకర - సురుచిర
కరిగిరివరదవిచర - సరసగురుగుహ హృదయసహచర ॥ న ॥

# శ్యామాశాస్త్రులవారికృతులు.

## పున్నాగవరాళి.— ఆదితాళము.

౧. కనకశైలవిహారిణీ - శ్రీకామకోటిబాలే - సుశీలే ॥ వనజభవహరి
నుతే - దేవిహిమగిరి జేలలితే సతతం - వనితం మాం [illegible]రి పాలయశం
కరవనితే సతిమహాత్రిపుర సుందరి ॥ క ॥ చండఖండ ఖండన
పండితేక్షు అండకోదండ మండితపాణి - పుండరీకనయనార్చిత
పద - పురవాసిని శివేహరవిలాసిని ॥ క ॥ కంబుకంఠికంజ సదృశ
వదనే కరిరాజగమనే మణిసదనే - శంబరవిదారితోషి శివశంకరి
సదామధురభాషిణి ॥ క ॥ శ్యామలాంబికే భవాబ్ధితరణ శ్యామ
కృష్ణ పరిపాలితజననీ - కామితార్థఫలదాయకి - కామాక్షీ సకల
లోకసాక్షి ॥ క ॥

## పున్నాగవరాళి.— ఆదితాళము.

౨. బ్రోవసమయమునీవేగతివిను - దేవరాజనుతపరదేవతా ॥ బ్రో ॥ భావజారిరాణి భక్తపాలినీ బృహదాంబననుఁ॥ బ్రో॥ అంబుజదళనయనా - విధు - బింబనిభానన - గజగమనా - బింబఫలాధరి- కుందరదనా - అంబికేపరాకు నేయతగునా ॥ బ్రో ॥ అంబరచరవినుతా - కదంబవన ప్రియశ్రీలలితా - కంబుగళవరదాననిరతా- తుంబురు నారదసంగీతరతా ॥ బ్రో ॥ శ్యామగిరితనయా - గుణ- ధామ కరధృతమణివలయా - సోమకళాధరి - గౌరిశివప్రియ - శ్యామకృష్ణ హృదయాంబుజనిలయా ॥ బ్రో ॥

## కేలగడా.— రూపకము.

౩. పార్వతినినునే నెరనమ్మితి - శుకపాణిబ్రోవు పరాకిక నేలేను శీలే ॥ గీర్వాణవందిత పదసారస సంగీతలోలే సుగుణజాలేజాలమేలె కామాక్షీ ॥ పా ॥ ఇందువదన - కుందరదన - సింధురగమన- మకరందవాణి - నీలవేణి - గీర్వాణి ॥ పా ॥ శ్యామకృష్ణసోదరిశివ శంకరిగౌరీ-గుణధామ-కామపీఠవాసినీశాంభవి-మృడాని ॥ పా ॥

## సావేరి.— ఆదితాళము.

౪. దురుసుగాకృపఁజూచి సంతతమరోగ దృఢశరీరముగ సలుపు నను ॥ పరమపావని కృపావనివినుత - పదసరోజ ప్రణతార్తిహరు రాణి - పరాకుధర్మసంవర్ధని బహుపరాకములగుణాత్రిపుర సుందరి ॥ దు ॥ నీసన్నిధిని జేరికొలిచినినెన్నెపుడు తలఁచే సుజనదాస జనభాగ్యమెటు తెలుపుదునే - ఓసకలపాపశమ నీవినుమోంకారి నియతియెటులను - నీసాటియెవరీజగంబులను - నేదానిదెలిసి కొలిచితిని ॥ దు ॥ ఏమోకలకఁ జెందినుననమున నే - నెచటగతిగాన

కను - నీమహిమ లెల్ల చెవులెనయవిని - యీమనసులోని వెత దీర్చుట - కీవేళబహుని వుణవని - కామాక్షీయు నీవు వేరెతను గాదని - తలచికొలిచితిని ॥ దు ॥ ధారాధరవినీలకచలసితా - సరసకవితానిచిత - సారఘనసార సితదరహసిత ॥ వారిరుహవారివదనోచిత - వాగీశవినుత భృత్యనత - నారాయణిశ్యామకృష్ణనుత - నామనవివినుగిరినుత ॥

నిధానిప ధ ప - గరి నిధమాగరిగరీ - సారి ని ధ-స రిమపధా-
సరోజనయన - నతజనపాలినివనీ - వేదములు-మొరలిడగా-
నిప ధ - సరి స-మపమ - ధప - స నిధ రి స - గ రీ స నిధ -
నితరు - లెవరు-మనవి - విని - కృపసలువు - పరాకుసలు -
రిసానిధపా-గ రి ని ॥ } మరుసుగా ॥
పరాదికన్నీ -విపుడు ॥ }

ఘరజు.—— చాపు.

౫. త్రిలోకమాతనను బ్రోవుకరుణను - దినదినమికను ॥ విలోకింపుముసదయనన్ను చల్లనివీక్షణమున కామాక్షీ ॥ త్రి ॥ నినునమ్మియుండఁగా శ్రమపడవలెనా - నేనెందుగాన దిక్కు-నిన్నువినా- ఘనముగాకోరికల కోరి కోరియేమి గానక ఖిన్నుడైతి ధన్యుజేసి ॥ త్రి ॥ జపములెఱుఁగనే తపములెఱుఁగనే - చపలచిత్తుఁడను సంతతము - కృపకుఁబాత్రుడనుచువేఁడెదను నినుకీర్తించి యెట్లాయున్న బిడ్డయని ॥ త్రి ॥ మఱువకనిన్ను నే మదిదలచఁగను- మన్నించివెఱవకు మనరాదా - శరణనేసుజనుల పాలికల్పవల్లి శంకరిశ్యామ కృష్ణసోదరి ॥ త్రి ॥

మధ్యమావతి.—— ఆదితాళము.

౬. పాలించు కామాక్షీ పావనీ - పాపశమనీ ॥ చాలాబహు విధము గానిను సదావేఁడుకొనెడినాయందేల - యీలాగుచేసేవు వెద

హారించవేవేగమే నన్ను ॥ పా ॥ స్వాంతంబులోన నిన్నే తలచే సుజనులకెల్లనే వేళ సంతోషము లొసఁగేవని నీవుమనోరథ ఫలదాయిని కాంతమగు పేరుపొందితివి - కారుణ్యమూర్తివై జగము కాపాడినతల్లి గదా నేను నీదుబిడ్డను లాలించి ॥ పా ॥ ఈమూర్తియింత తేజోమయమై యిటువలె కీర్తివిస్ఫూర్తి యిట్లానయగుణమూర్తి త్రిలోకములో జూచినదైనగలదా - ఏమితొలి నోముసోచితినో నీపాదపద్మ దర్శనము వేమారు లభించి కృతార్థుండనైతి నామనవియాలించి ॥ పా ॥ రాజాధి రాజరాజన్మకుటీ తటమణి రాజ భాజాల నిజసన్నిధి దేవీ - సమస్తజనులకెల్లవరదా - రాజముఖి శ్యామకృష్ణనుత కాంచీ పురీశ్వరి వికచరాజీవదళాక్షి జగత్సాక్షి - యోప్రసన్నపరా శక్తి ॥ నిసరి - పమరిస - నిసరిమరిస - నిసరిసా - రిసనిపా - పమపనిసరీ - పమప - సరిస - మపమ - నిప - సనిరిస - మరీ సనిప - రిసానిపమారీస ॥ పా ॥

## పూర్వకల్యాణి.—— చాపు.

నిన్నువినాగా మరిదిక్కెవ్వరున్నారు - నిఖిలలోకజనని నన్ను బ్రోచుటకు॥ ని॥ పన్నగభూషణుడైన కాంచి ఏకామ్రపతిమనో హారిణి శ్రీకామాక్షి ॥ ని ॥ పరమలోభులను పొగడి పొగడియతి పామరుడై తిరిగి తిరిగి వేసారి - స్థిరములేక అతిచపలుడైతి నాచింతదీర్చివేగమే బ్రోచుటకు ॥ ని ॥ ఇలనునీవలెనె గలదనీ మహిమ - ఎంతనియోచింప ఎవరితరమమ్మ - పలుకవశము ఆది శేషునికైనను - పతితపావని నన్ను బ్రోచుటకు॥ ని॥ తామసం బిటులనేయరాదికను - తల్లినామొరవిన రాదాదయలేదా-కా మితార్థ ఫలదాయకిలలిత - శ్యామకృష్ణ సోదరిబ్రోచుటకు ॥ ని ॥

## భైరవిస్వరజతి.— చాపు).

ాా. నీ ధాపా - ధ ని సరి గ - మపమగ రీ-నీసారి గ మపా- ధ ని
కామాక్షీ - అనుదినము - మఱవక నే-నీపాదములె ది -క్క-ను
స నీ ధ ప-మ-గారీ స॥ నీ ॥ సారినిస రీ - ని రిస ని ధ ప మా-
చునమ్మితి-ని శ్రీకంచి॥ కా ॥ కుందరదనా - కువలయనయనా-
, పాధానీ సా రి॥ నీ ॥ రీ గ రిగసా - నిగ రిస రీ - ని రి సనిధా-
త ల్లీ రక్షించు॥ కా॥ కంబుగళనీ - రదచికురా - విధువదనా-
నీ గా రి ॥ నీ ॥ గామగ రి సరి - నీ సనిసరిగ - మాప గ రి-
మాయమ్మ॥ కా॥ కుంభకుచమద - మత్తగజగమ - పద్మభవ-
గ మపా ధమగరిస - నీ సనీగా - రి గామాపధ - నీ నీధపాపా-
హరి శంభునుతపద - శంకరీ నీ - వునాచింతల - వేవేగదీ ర్చ-
మా గ రి స॥ నీ ॥ మాపనిధ - మాప ధపమాగ రి - గామపా -
మ్మాయిపుడు॥ కా॥ భక్తజన - కల్పలతికాకరు - ణాలయా-
గమ పా - గపమగ రి -నీ సరీ - నిసరీ - నిస రి గమ - పా ధ
సదయా - గిరితనయ-కావవే - శరణా - గతుడుగద - తామ
ని స - పాస నిధప మ గ రి॥ నీ ॥ పాధపమ గరి-గామపామగ-
సము - నేయకవరమొసగు॥ కా॥ పాతకములను-దీర్చి నీ పద-
రీ గమాగ రి-నీ స రీ - గామగరిసా-ప మగరి సా-రిసానీధపా-
భక్తిసంతత-మీయవే - పావనిగదా-మొరవినదా-పరాకేలన -
మా గరిస ॥ నీ ॥ ధపనిధా - పమగ రీ - గమపధపా-మ గమ -
మ్మావినమ్మ॥కా॥ కలుషహా - రిణిసదా - నత ఫలదా-యకియ-
పమ- గ రి గ మగా - రిగమగ రి గ స రి నిసా - గ రి స నిధప
నిభి- రుదుభువిలో - గలిగినదా రయనుచువే - దములొరలిడ

మగరి॥ నీ ॥ నీరిసరి - నిరి నీ ధ [illegible]

గవని॥ కా॥ నీపవన - నిలయాసురస - [illegible] ధృత

రి గమపా - మపసనిధపామగరి సా- నీ ధ నిసరి గమపమ

సువలయా - మదదనుజవార ణమృగేం-ద్రార్చితకలుషదహన

గ రీ - నిసరిగమపా - సరిగమపధా- మపగరి గమా-పమప

ఘనా - అపరిమితవై - భవముగల నీ - స్మరణమదిలో-దలచి

ధనిసా-పధనిస రి గా - మగరిసా- నీ ధ ప - గ రీ స ని ధ పా-

సజనా-దులకుబహుసం - ప దలని -చ్చేవి వు- డుమాకభయమీ-

గ రి ॥ నీ ॥ సా గరీ - సరి సా రినీధమ - పాధనీ-ధనిసా-

యవె॥ కా॥ శ్యామకృ - ష్ణసహూదరీశి వ - శంకరీ- పరమే-

గ రిసరిస నీ ధ ప - మగామ గ రి స - నిసా - రిగమపా- గ మ

శ్వరిహరిహరాదుల - కు నీ మహిమలు - గణిం - పతరమా-నుతు

గా రీ - సనిసా - పమపా - ధా నీ సారీ - గామగా-రీ గ రి-

డమ్మా - అభిమా - నము లే - దా నాపై దే - వీ పరా- కేల నే-

సా రిన్నీ ధ ప - మగారీ గరి॥ నీ ॥

బ్రోవవేయి వు - డు శ్రీ భైరవి॥ కా॥

## యదుకులకాంభోజి.—— చాపు.

ప. సాపా - ధాసా - రిప మ గ స - రిమగగరీ - పాధ సా-

కామా - క్షీ నీ - పదయుగము - స్థిరమనినే - న మ్మియు-

రీ మపాధాసనీధా - పమాగా రి ॥ సా ॥ సా రిస రి మాగ -

న్నానునాచింత లెల్లా - నుదీ ర్చమ్మ॥ కా ॥ అంబననుబ్రోవ -

సరిమ గగరి రీ - పపదధా - సరిగ ॥ సా ॥ సరిపమగ -

సమయముమినుమా - పతితపా - వనిగ ॥ కా ॥ అనుది నము-

సరిమగరి - ససరీరి - పప దా ద - ధ పమా గ రిమగ॥
శరణమని - నినువేడు - కొనియుండె - సుతుడమ్మ సదయ॥
సా॥ రి సరిపామగ - సరీసనిధపధా - ధాపామాగారి॥ సా॥
కా॥ సరసిజాసన - హరీశవినుతపా - దానాతోవాద॥ కా॥
రిస రి-పపమమగ గరి - సనిధప -దదా - దధపపమమగగరి॥
కమల-దళ సమనయన - కచజిత -ఘనా - శశధరనిభ వదన॥
సా॥ మాపనిధ-మప ధపామగరి గ- సారి సరిమాగ రి-మ గ గ రీ-
కా॥ మానవతి- నినుసదాతలచిన- మానవులకెల్లఘ-లమొసగే-
ససరిససరీ - పపదధసా - పపదధసా - నిధప మ గ రి ॥సా॥
బిరుదుగలదే - వతయనినే - వినబడి నీ - వెగటియనుచు॥ కా॥
పా - మప నిధప మగ-రి గ రీ - సా రి పమగస-రిగసా-పాధస
పా - వనిపురహరుని-రమణీ - పార్వతిస కల-జననీ -పాతక
రి - మప దధసా - పారిసని - ధ పమ గ॥ సా॥ పమపనిధ-
ము - లనువడిగా - దీర్చివర - మొసగుము॥ కా॥ కనకగిరి-
మపనిధప మగరిగ - ససరీసరి - పమమగస -ధపమ గ రీ-
సదననినుగొలిచిన - జనములకు - దినదినము-శుభ మొసగే-
పప ద ధ స- స రిమపధా- ప ధరిసనిధపమగ॥ సా॥ పాదధస-
వనిశ్రుతులు-మొరలిడగా-మొరలువినివిని విని॥ కా॥ బాలకిస-
ప ధ సనిని దధ ప మ-పానినిధ - మప నిదధపమ గ రి - సా రి స
లయచరణనిమిషము-తాళనిక - వినిమదగజగమన - తామస
రి మా ప - మపధా - ప ధ రి సా - మ పధ పా-మగ॥ సా॥
ముసేయ - కనైన - న్నివుడుబ్రో - వుముపరా-త్పరి॥ కా॥
ధాపమగ - రిమగా-స్స రి మా గ-రి స నిధపా - దధస పధసా-
కుందముకు - శరదా-సురబృంద-వినుతపదా - భువిలోవరదా-

రి మపధసా - గ రి స - ని ధపమ - గరిస-నిధప ధ॥ సా॥ ధాప
యకెగ దనా - మొరలు - చెవులకు - వినద-గిరిసుత॥ కా॥ నీ వ
మగరిమగా - రి గ రీ - స రిసా - సనిధ పా - ధాసపధసా- రిమ
లెనెగల దా - నెరదా- తవు-ఈ - జగతిలో - నీ దుపదసా- రస
ప ధ సా - గరిసనిధప - రి స ని ధ ప మ గ రి॥ సా॥ సరి గసా -
ములు ఈ - భవజల ధికి- తరియనుచుమిగుల॥ కా॥ కమలసం-
గ రి సనిధ పా - ద ధసా - పరి స ని ధ పమ గ రి - సరిమమ్మ-
భవసురమునీం - ద్రుల చే - తనునినుపొగడుటకు - తరమమ్మ-
గ మప ప్ప-మప ద ద్ద -పధస స్స-రీ గ సా-మగరి సని ధ పమగ-
శుభమిమ్మ-ని నునమ్మి- తినిశ్యామ-కృష్ణసో-దరిదు రముగనుకరు-
రి స ని ధ ప మ గ॥ సా॥
ణసలుపుమిక ను॥ కా॥

## సుబ్బరాయశాస్త్రులవారి కృతులు.

### తోడి.—ఆదితాళము.

౧. నన్నుబ్రోచుటకు తామసమేలనమ్మ కామాక్షమ్మ - మాయమ్మ కామాక్షీ తామసమేలే॥ పన్నగాభరణురాణి నీదుపదాబ్జములసదా నెరనమ్మియున్న॥న॥ మురాళిగముననను బ్రోవబిరాన రారాదా దయలేదా -పురారిరిపునిరతించితివిగదా-కరుణానిధినీవలనే గలదాధరలోపల నెరదాతవునీవె ॥ న ॥ కలాభరణశేఖరి గౌరిబలారివినుతా సురలోకములోన ప్రబలమైన దనుజ కులబలఖండనములెచేసి సురలకును ఫలమొసగిన లలితాంబికగాదా॥

గా గ మని ధమ గ రిసని రీ స - ని గరి స ని ద ధాని స రి -
నామన వి వినుమికగిరిబాల - నలినదళసునే త్రయుగ -

మగరిసా స నిదమగాగ ధ నిసరి స నీ ధ మ గమా గ రి స
న తజనా ర్తిహరణ నీ వెయనినిను సదాబుధులు సన్నుతియు
ధా ని సరి - } న॥
నే యగను - }

## దర్బారు.— ఆదితాళము.

౨. మీననయననీవు నామీఁదకరుణఁజూడవమ్మ ॥ భానుకోటితేజ
నీసమానదైవము నేఁగాన ॥ మీ ॥ మధురానగరనివాసిని - మధు
కైటభభంజని - విధుబింబవదన నేనీవాఁడను పరులనువేఁ
డను ॥ మీ ॥ త్రిపురాంతకునివిలాసిని - త్రిపురాంబనువాసిని-
కృపఁజూడు మంచిసమయముగాదా నాతోనువాదా ॥ మీ ॥
శ్రుతిశాస్త్రివినుత వినుమా స్తుతిసేయనే పాత్రమా - గతినీ
వేయని కుమారుఁడు - కోరిన వాఁడను నీవాఁడను ॥ మీన
నయన ॥

## ముఖారి.— ఆదితాళము.

౩. ఏమని నేనీ మహిమదెలుపుదునమ్మ ॥ సామజగామినీ సారస
లోచనీ ॥ హరిహయ సురముని వరులకునీదు - చరణమహిమ
పొగడుటతరమా - నరుఁడను నేను పామరుఁడనుదేవి - వర
కాంచిపురాలయశ్రీ పరదేవత నీదు కుమారుఁడనమ్మ ॥
రీ - రీ గసరిసని ధ పధసా - సరిగసానిధ పామ - పధాస
రా - కేందువదనవినుమిక నీ - సరిగదైవముగాన - పదాబ్జ
రి మ - ప ధాసనిధపమపధ - సరిగ శ్రీ నిధపధపా - మ
ముల - సదావినుతిసలిపితె - నతజనార్తిహరణనీ - వె
గారీస ॥ } ఏమని॥
గాతల్లి ॥ }

## కల్యాణి.— ఆదితాళము.

౪. నినువినాగతిగానజగాన - వనరుహాక్షీ ధర్మసంవర్ధనీ - కామ
సంవర్ధనీ ॥ వన ॥ వినుతపాలినివినీవనుచునే - వినిసదానిన్నే
శరణంటిని - మనవినివినుమని నినువేడ్కొంటిని - వనరుహ
భవదనుజరిపు వినుతపద ॥ పదపంకజములెనమ్మితి ఆపదలెల్ల
నుదీర్తువని - మదిలోనఁదలఁచి నిన్నుఁగొలిచితి - మరాళ
గమనరావె పురారిసతి ॥ ని ॥ శరణాగతజనపోషణచణ -
తరుణాంబుజ నిభచరణా - పరితాపములను దీర్చిబ్రోవుము -
పరాకుసలుపరాదు పురారిసతి ॥ ని ॥ ఇలలోపల కరుణానిధి
నీవలెనేగలదావరదా - నత - కలుషానలజలదసంతతవినుత-
కుమారునికభిమానివినీవెగద॥

నిధమగరి - ధమగరి - మగారి - సరిసా - నిధనిసరిగమ
నిరతముగ - నినుమది - లోనేద - లచికో - రితినినిజముగ
పధపా- మగరిసా- సరిగమపా - ధనిసరి సానిధ - పధ
వరదా- ననిరతా- దురుసుగనా - దురితముదీర్చుట - కిది
పామగరిస - ధానిసరి॥ } ని॥
భారమవిను - తాళనిక॥ }

# త్యాగయ్యగారికృతులు.

## పంచరత్నములు - నాట - ఆదితాళము.

౧. జగదానందకారకా - జయజానకీ ప్రాణనాయకా ॥ గగనా
ధిప సత్కులజరాజరాజేశ్వరా - సుగుణాకర సురసేవ్యభ
వ్యదాయకా - సదాసకల ॥ జ ॥

ససనిపా - మపసస రి - సస మమరి - సమమా పా - పమ
అమరతా - రకనిచయ- కుముద హిత - పరి పూర్ణా - నఘ
మ ప మమరీ స -మరిస సా -నిపామగమపా-సా స్సనినిస-
సురసుర భూజ-దధిపయో- ధివాస హరణా-సుంద రతర-
నినిసని పా - రి స ని పా - సనిపమా- నిపమ రీ - పమరిసా-
వదనసుధా - మయవచో - బృందగో- విందసా- నందమా-
పపాససా ని - ప మరిసా - మగమ ॥ ౧ ॥ పా నిపానిప మ-
వరాజరాప్త - శుభ కరా - నేఎక ॥ జ ॥ ఇంద్రనీ లమణి-
మాప మాపమగ - గామగా మ గస - నీ స గామ పా -
స న్నిభా పఘన - చంద్రసూర్యనయ - నాప్రమేయవా -
పానిపసనిరిస- మారిసని పమా - గమపస.ని ప - పనిపమ
గీంద్రజనకసక- లే శఉభ్రనా - గెంద్రశయన - శమనవ
రిస- సరిగమ॥ ౨॥ పమరి సనిపసాసా - మరిస సా - పమ
ఇరి- సంనుత॥ జ॥ కరధృతశరజాలా - సురమదా - పహ
రిసా-నిపా - ప మరి సా - పమపనీని - పనిస రీ రి - మపని
రణా-వనే - సుర సురా - వన కవీన - బిలజమూని - కృతచ
పాప - సనిప మరీ - ని పమరిసా - రిగమ ॥ ౩ ॥ స ప్పా
రిత్ర - సంనుత శ్రీ - త్యాఅఅగరా - జనుత ॥ జ ॥ సృష్టి

మా రీ - సపామరిస - పమగా మపనిప - గామపామ రీ -
స్థితం - తకారకఅ - మితకామితఫల - దాసమానగా -
పమ రీ - నిపమ రీ - సనిపమ రీ - రిసా - పసా - మపా -
త్రశచీ - పతినుతా - ద్ధిమదహరా - సురా - గరా - గ రా -
రిగమపా - సానిప మ॥ ౪॥ పానిపమప నీ పమానిపమ - పని
జితకథా - సారహిత ॥ జ॥ పాదవిజితమాని శా పశమ - పరి
పామ- మపమా గ- మ పనిపాప - నిసరిసా స - పప్పమరిస-
పాల - వరమంత్ర- గ్రహణలోల - పరమశాంత- చిత్తజనక-
నీ పమ - పసాని - పనిసరి రీ - సానిపమ ॥ ౫ ॥ ప పానిప
జాధిప - సరోజ - భవవరదా - ఆ అఖిల ॥ జ॥ పురాణపు
మని ప - మమాప - మగమరి - సరీ సమగపమ - నిపామగమ
రుషన్న - వరాత్మ - జ అశ్రిత - పరాదినకరఅ - విరాధరఅ
పని - పసాసరి సమరి - సరీ ససనిప మ- గ గామప సని ప -
వణ- విరావణఅనఘ- పరాశరమనొ౦ - హరావిహృతత్యఅ-
మరీస - సరిగమ॥ ౬॥ సానిప - రీ సమరిస- ప పామరి స-
గరాజ - సంనుత ॥ జ॥ సజ్జన - మానస అబ్ధి- సుధాకరకు-
గ మపమామ- నిపపా - ససరిసాస - పామరిస - నిపా-
సుమవిమాన - సురసా - రిపుకరాబ్జ - లాలితచ - రణా-
సని పా - రి సనిపా - మరిసనిపా - ససా - పపామగమ॥ ౭॥
వగుణా - సురగణా - మదహరణా - సనా - తనాజనుత ॥జ॥
సాస్సాస - సారి సనీ- సస ని - ప పససాని - పనిసనిపమరీ -
ఓంకార - పంజరకీ - రపుర - హరసరోజ - భవకేవిశవా-
నిపామ రీ - సనిపమ - రిస సా - పసనిపామరిససా - పపా
దిరూపవా - సవరిపు - జనకాం - తకకళాధరకళా - ధరా

ధ - ని సారి గమ - రిగామధని - ప సాసని ధ - స సా ధమ రి-
_త్త - ఘృణాకలశ - రణాగ తజ - నపాలన సు - మనోహర మణి-
సారి నీ స - పనిమపామగమ ॥ ౮ ॥ ప పనిధ - ధ నిపధ -
నిర్వికార - నిగమసార తర ॥ జ ॥ అగణిత - గుణకన -
మపానిపా - నిపపమ - మాప మా - నిప మా - సని ధమా - పామ
క చేలసా - లవిదళ - నారుణా - భసమా - నచరణా - పార
గమ పా - మ రి స - పమ రి స - ని ప మరిస - స ని ప మరిస-
మహిమా - ద్భుతసు - కవి జన - హృదుత్సదన - సురముని గణ-
ఘమప - సరిసపా - నిసరిసా - మ రి స - పామరిస - ని పాప -
విహిత - కలశ నీ - రనిధిజా - ర మణ - పాప గజ - నృసింహా-
సని పా - రిసాసానిప మ ॥ ౯ ॥
వరత్యా - గరాజాదినుత ॥ జ ॥

గౌళ.— ఆదితాళము.

౨. దుడుకుగలనన్నేలురా - కొడుకుబ్రోవరా ॥ ఎంతో ॥ దు ॥
కడుదుర్విషయాసక్తుడై - గడియగడియకు నిండారు ॥ దు ॥
రిరిససా - రి స రి మా మ - సరి మా - ని సరిగమా - స రిగామ-
సకల భూ - తములయందు - ని ఇవై - యుం డగా - మదిలే క -
రి రి సస ॥ ౧ ॥ రి రిపపమ - రి రి ససాస - రి పమా రి స-
పొఁబయిన ॥ దు ॥ చిరుతప్ర అ - యములనాడె - భజనామృత-
నిస రిసాస - ప మమ్మ రిరిసస ॥ ౨ ॥ పపమమ రి రి స స -
ర సవిహీన - కుతర్కుడైన ॥ దు ॥ పరధనములకొఱ -
రి ప మమరి స - రిపమ - రిపమ - ని స రి మామ - రిరిససాస ॥
కు నొరుల మది - కరగ - బలికి - గడుపునింప - దిరిగినట్టి ॥

౩॥ నిపమపని - రి మప నీ - మ ప నీ - పనిసా - రి మ ప
దు॥ తనమదిని - భువి నిసా - ఖ్యాపుజీ - వన మే - యనుచు
ని సా - నిస రి మరి రిసస॥ ౪॥ రి రి ప ప - రి రిమమ - సస
సదా - దినములుగడిపె॥ దు॥ తెలియని - నటవి ట - శుఉ
రి రి - పనిసరి - ప మమరి సస - నిపమపాని - పనిసరిమ-
ద్రులు - వని తలు - స్వవశమపుట - కుపదిశించి - సంత సిల్లి-
రి సని సా రి - మ రీ రిసని - రిసాస నిప - స నీ పమరి-
స్వరలయంబు - లెఱుంగకను - శిలాత్ములఇ - సుభక్తులకు-
నిపామరి స ॥ ౫ ॥ సరిససాసా - రి సరిగమా - రి పమా -
సమానమను ॥ దు ॥ దృష్టికిసారం - బగులలనా - సదనా -
రి నిపామా - స నిపమా - రి రిససా - పస నిపా - రిసని పా-
ర్భకనే నా - మితధనా - దులను దే - వఅఅదే - వ నెరనం-
స నిపమా - నిపమ రీ సస - ససాని పమ రిస॥ ౬॥ పప్ప మ
మితినిగా - కనుపదాబ్జభ - జనంబుమఱచిన॥ దు॥ చక్కని
రి స - రిమపామ రి స - రి రీ మా - స రిమాని సరిగామరీ-
ముఖ - కమలంబునను - సదానా - మదిలో-స్మరణ లే కనే-
సరి స సా స - పమరిసాస - నిపపా - పస నిపా-పమరి మ
దుఉర్మదాంధ - జనులకోరి - పరితా - పములచే -తగి లినె
పని - పస్సని పా - రి రీమరిమ - స రిమ రీస - ని పని స-
గిలి - దుర్విషయా - దురాశలను - రొఒయలేక - సతతమ-
రిసాని ప మ - రిమపనీ పమారిస ॥౭॥ సారిస - నిస రీ రి స -
పరాధియఇ - చపలచిత్తుడైఇన ॥దు॥ మానవ - తనుదుర్లభ -
ని స రి మమ్మ - సరిమా - రిమసరీ ససాసా - ప పమరిస -
మనుచునెంచి - పరమా - నం దమందలే కా - మదమత్సర -

రిమప రీ మ - రీ పమరి - పా మరిమ - స రిమరీ స -
కలమలోభ - మోహములకు - దాసుడఇ - మొఓసపోతి -
సాసా - ప నిప పనిప - మపమరి పమ - రి మప నిప ని స-
గాకా - మొదటికులజు - డగుచుభువిని - శుద్రులపనులు-
రీ మ ప నిప మరిస - సాసా - ససాస - రి రిమరీ మ -సరి
సల్పుచునునుంటిని - గాకా - న రాధ - ములనురోయ-సల
మరీ స-ని పనిస-రి సాసనిప-పామరీ స॥ ౮ ॥
ర హీన-మఇఇన-నుసాధి ంప-తారుమారు॥ దు ॥
సతులకైకొన్నాళ్లాస్తికై - సుతులకైకొన్నాళ్లు ధనతతులకై
తిరిగితిని గాని - త్యాగరాజాప్తయిటువంటి ॥ దు ॥

ఆరభి.— ఆదితాళము.

3. సాధించెనే - ఓమనసా ॥ బోధించినసన్మార్గవచనముల - బొం
కుచేసితాపట్టినపట్టు ॥ సా ॥ సమయానికి తగుమాటలాడె నే॥
పా - పామగరిరి - మగరి రిససా - సనిదదాధప - ధసాస
దే - వాకి ఇఇఇ - వలనుఉదెవి - ఎవులనే ఎఎ - గి ం చి
రిమ॥ ౧॥ పాపామగ రీ - రి మ్మగరిరిసస - దాధాససా
నటు॥ స॥ రంగే శుడుస - ద్గంగఅజనకుడు - సంగీ తసాం
రి రీ - స రిమ ॥ ౨॥ దాధాపధప పాధప మ - మమపమ
ప్రదా - యకుడు॥ స॥ గో పీ జనమనోరథమొ - సంగలె
గరి రీ - రీ రిమ పాపా - సారి మ ॥ ౩ ॥ ధపమపధ సా -
ఎకనే - గేలియుజేసే - వాడుడు ॥ స ॥ వనితలసదా -
ద ధప పామ గరి - రీ స సాసా - దధపా - మ గరి
సాఒక్కజేయుచును - మొక్కజే సే - పరమా - త్ముడది

రి సాసా - స ధాప - మప ధ సాని - ధ రీ రి ససధా
యుగాకా - యశోద - త నయుడంచు - ముదంబున ను-ము
సపాధ - మాప మగ రి రి మ ॥ ౪ ॥ రిమపధాప - మపద
ద్దుపెట్ట - న వ్వుచుండువారి ॥ స ॥ పరమభ క్త - వఅత్స
ధ ప - మ పధపాపామగరీ -దాధాపమగరి రీ - దధపా-
లుడు - సుగుణ పారావఅరుం-డాజ న్మమనఘుడీ - కలిబా-
సనిధా - రి సాస - మగ రీ - స సాస - దధ పపా ప -
ధలదీ - ర్చువాడ - నుచు నే - హృదంబు - జమునజూచు-
మగరిసరిమ ॥ ౫ ॥ సపామాపమగ రీ - మగ రిరీరి - స
చుంంండగ ॥ స ॥ హారే రామచంద్రా - ర ఘుకు లేశ - మృ
రి ససాస - పాపమగ రి - దధపా - దధపా - ధసాస - ధ
దుసుభాష - శేషశయన - పరనా - రిఇస్రో - దరాజ - వి
రీ రి-స రిమగా రి - పామగరి - ధపాస ధా -రిరి స-మగరీ-
రాజ-తురగ రాజ - రాజనుత - నిరామయా-పఘన-సరసీ-
సరి ససాస - ద ధ పపాప - మగరి రీ స సా-పా ధపమ॥
రుహాదళాక్ష - యనుచు వేడు - కొఒన్న నన్ను తా-బ్రోవకను॥
౬॥ పాదధపపాప - మ గ రి రీ రి - పమపా - రి స రీ-దధ
స॥ శ్రీ వెంకటేశ - సుఉప్రకాశ - సఅర్వో- న్నతస-జ్జన
సాస - సధ రీరిరి - సరిమా గరి - మపధపాప - ససధా-
మాన - సన కేతన - కనకాంబర - ధరలస న్మ - కుటకుం-
రిరిసధా - మగరి రీ - స రి ససా - ద ధపపా - మ గ రి రీ
డలవి రా - జితహారే - యనుచు నే - శోగడగా - త్యఅగరా
ససాస - ధ సా - ధరీ స - మగరి-పాపమగరి మ ॥ ౭ ॥
జ గేయు - డుమా - న వేంద్రు - డఇన-రామచంద్రుడుడు॥ స ॥

సద్భక్తులనడతలిట్లనెనే- అమరికగానాపూజకొనెనే - అలుగ వద్దనెనే - విముఖులతో చేరఁబోకుమనెనే - వెతగల్గితె తాళు కొమ్మననే - దమశమాది సుఖదాయకుఁడగుశ్రీ - త్యాగరాజ నుతుఁడుచెంతరాకనే॥ సా॥

## శ్రీరాగము.— ఆదితాళము.

౪. ఎందఱో మహానుభావులందఱికి వందనము ॥ చందురువర్ణుని యందచందమును హృదయారవిందమునఁజూచి బ్రహ్మానంద మనుభవించువా॥ ఎం॥

సా-సాసస్సనినిస-నినిసని - పా-పా-మపనిసరీ -రీ -గరిరి
సా-ఆ మగ అఅఅ-అఅఅన - లో-లా-మనసిజలా-ఆ-వం౦
గరిరి -గరిరిగరిరి సా -గరిరిసాని ॥ ౧ ॥ రీ గరి-రిగరిరిసని-
౦ణ్యా-ధం౦౦౦న్యమూ-ర్థం౦౦ న్యు॥ ఎం॥ మానస-వనచరవర-
సాసారిస - సరిససనిని - గాగరి - సరిగరీరిసని॥
సంచారము - నిలిపిమూర్తి - బాగుగ - పొడగనేవఅఅ॥
౨ ॥ పపమరిరీ - పఝమరి - పా పమరి - నిపానిపమ-
ఎం॥ సరగునపా - దములకు - స్వాంతమును - సరోజమును-
మపామ - రిరిగారి రిససని ॥ 3 ॥ పమమ - రిరి
సమర్ప - ణముసేయువఅఅఅ ॥ ఎం ॥ హరిగుణ - మణి
గరి - నిసరిగ - రిరిసని - పనిసరీరి - రీగగరిస -రిమ
లగు - సరములు - గళమున - శోభిల్లు- భక్తకోటు-లిల
పా - పనిసరీ - రిమపనీ - మపనిసారి - గరిరీగరి -
లో - తెలివితో - చెలిమితో - కరుణగల్గి - జగమెల్లను-
రి సాసనిప - పమరి గరిసాని ॥ ౪ ॥ ససనిపా - రిస
సుధాదృష్టి - చేబ్రోచువాఅ ॥ ఎం ॥ పతితపా - వను

నిపా - గరీ స నిప - మపాప - నిసరీ గ రి స - రిమపా-స
డనే - పరాత్పరుని - గురించి - పరమార్థముగు - నిజమా-ర్గ
ని సా - ప పామ - రి మప నిపా - సని పా - రి సనిపా -
ముతో - నుబాడు - చునుసలల్లా - పముతో - స్వరలయా-
గరీసనిపమ - రి గ రీ స ని ॥ ౫ ॥ ప ని సపాని -
దిరాగములతె - లియువాఅఅ ॥ రెం ॥ పొలయలు మీఱ -
మపని - రీమపనిప మ - రి రీ గరి స - ని సని గ రి స-ని ప
న డలు - కల్గుసరసుని - సదాకనుల - జుఉఉచుచును-పుల
నిస - రీమరిమ - పానిమపనిసా రి - గరీ స నిప-స నీ ప
కశ - రీరులఇ - ఆనందపయోధి - నిమగ్నులఇ-ముదంబు
మరి - ప మ ప రిగరిస ని ॥ ౬ ॥ రిమప నీమపని - రీ మప
నను - యశముగలవఅఅ ॥ రెం ॥ పరమభాగవత - మౌనివ
నిపమ - రి రీ గరిసనిప - మపనినిసా-నిపానిస -రి రీ గ రి స-
రశశి - విభాకరసనక - సనందనా-దిగీశను-రకిం పురుష-
రిమపనిపని మ ప - రి గ రిస - రి మపమ పా - నిపని మా ప -
కనకకశిపుసుత - నఅరద - తుంబురూ - పవనసూను-
రీ మపాని - మపనిస - రి రీ గ రి సని ప - మ పనిని సా-
బాలచంద్ర - ధరశుక - సరోజభవభుఉ - సురవరులూ-
రిగరి రీ గ రి స - ని సరి సాస ని ప - మప రిమరిప మని -
పరమపావనులు - ఘనులుశాశ్వతులు - కమలభవసుఖము -
ప సాని పమ - రి గరిసాని ॥ ౭ ॥ పా- రి మప రీ మరిమపా
సదానుభవు - లుగఅఆక ॥ ఎం ॥ నీ - మొఎనునామవఇ ఈ
మపా - రి గరి రీగరిసని ప నిస - పని స పా ప-రీ గరి స-
భవం - షులనునీపరఅక్రమధఇ - ర్యములశాంత-మానసము-
పాప మరి - మపని - రీమ ప ని - సరి మపనీ - ప నిస ని
నీ పుఅను - వచన - సత్యమున - రఘువరనీ - యెడసఅ

సా - ని స రి రీ - రి గరి రీ గ రి - రి గరి రీరి - సరిస
ద్భ - క్తియుజనిం - చకనుదుర్మత - ములనుకల్గ - జెవని
సాని - పనిస రి - గ రీ రిసా-సనీ ని పమ-రి మప ని-సాని
న ట్టి - నిఇమది - నెఱింగిసం-తసంబుననను - గుణభజ-నాఅ
పామ - రీ గరి స - ని సరి సాని ॥ ౮ ॥ రీ - పనిప రీ -
నంద - కీర్తనము - సెఎయువాఅ ॥ రెం ॥ భా - గవతరా-
ని సరిగ రిరీసా - సని పమప ని స రీ - ప నిపా-రి స
మఅఅయణగీతా - దిశ్రుతి శఅస్త్ర పురా - ణపుమ-ర్మము
రీ గరీ సనిస - రి మప నిపా - పమ రీ - ప ప మరిరీ -
లన్ శివాదిషఅ - ణ్మతములగూ - ఢములన్ - ముఉప్పదిము-
ని పపా - సని పా - రిరీ సనిప - పాప-గ రిరిగ-రిరీ
క్కో_ఒటి - టిసురాం - తరంగముల - భావ-ములనెఱి-గిభా
రిరీ - గరి రి గరి రీ రి - స సా - ప పా - రి రీ -గరిసని-
వరా - గలయఅదిసౌఖ్య - ముచే - చిరా-యువుల్-గలిగని-
పనిసరి - సాస సా - పా పపా - రీ రి రీ-గరిస ని॥ ౯ ॥
రవధిను - ఖాత్ములై - త్యాగరా - జాప్తులై-నవఅఅ॥ రెం॥
ప్రేమముప్పిరిగొను వేళ నామమును దలంచువారు - రామభక్తుఁ
డైన త్యాగరాజనుతునికి నిజదాసు॥ రెం॥

వరాళి.— ఆదితాళము.

౫. కనకనరుచిరా - కనకవసన నిన్ను ॥ దినదినమును మనసున
చనువుననిన్ను ॥ క ॥ కలకలమను ముఖకళగలిగినసీత - కుఱు
కుచు నోరకన్నులనుజూచెనిన్ను - సతతము ప్రేమ పూరితుఁ
డగు త్యాగరాజనుత ముఖజితకుముదనతవరదా నిన్ను ॥ క ॥

## తోడి.—చాపు.

౧. ఎందు దాగినాఁడో - శ్రీరాముఁ - డెందు - ఈడకురాఁడెన్నఁడూ దయవచ్చునో - ఓమనసా ॥ ఎందుకు చపలము విన వేనామన విని - ముందటివలె భక్తుల పోషించుట ॥ కెందు ॥ గారినీ - రీనిధా - నీనీ ॥ సా - ధనిసస్సా - ధనిసరి ॥ రిరీగారీ - మగామా - దాధానిధమ - గాగామగరి - రీగరిస - ధామగ - నీధ - గరిరీగరిసనిద - ధానిధమ - గమధని - గరిని - ధమగరిని ॥ ఎందు ॥ అలనాఁడు కనకకశిపునిండార - చలముచేసి సుతుని - సకలబాధలపెట్టగ మదిని - తాళకనిశ్చలుఁడైన ప్రహ్లాదుకొఱకు కంబములోపల నుండఁగ లేదా - ఆరీతిని నే ॥ డెందు ॥

## తోడి.—ఆదితాళము.

౨. కద్దనువారికి కద్దు కద్దని మొరలనిడు - పెద్దల మాటలు నేడబద్ధమానో ॥ క ॥ అద్దంపు చెక్కిళ్ల చేముద్దుగారు మోముఁజూడ - బుద్ధిగల్గినట్టిమా ఒద్దరావదేమిరా ॥ క ॥ నిద్దురని రాకరించి - ముద్దుగా తంబురఁబట్టి - శుద్ధమైనమనసుచే సుస్వరముతో - పద్దుతప్పక భజియించే భక్తపాలనము సేయ - తద్దయశాలివి నీవే త్యాగరాజసన్నుత ॥ క ॥

## తోడి.—రూపకము.

3. తప్పిబ్రదికిపోవతరమా - రామకలిలో ॥ ముప్పునవిషయతటాకమునమునుగక దృఢమనసై ॥ క ॥ కంచు మొదలులోహ ధన కనకములనుజూచి విషమంచుమఱియు పెంకులనుచు ఎంచి అంటనిమనసై ॥ త ॥ నంగనాచుల మానవ అంగవస్త్రముల బాగుగ - మింగురుచులఁగని అంతరంగమునను ఆశించక ॥ త ॥

జాజిమల్లెమందార సరోజములను మనసార - రాజిపదముచే త్యాగరాజనుతుని పూజించక ॥ త ॥

## తోడి.—రూపకము.

౪. నినువినా సుఖముగాన - నీరజనయనా ॥ మనసు కెంతో ఆనందమై మైపులకరించఁగ ॥ ని ॥ రూపము ప్రతాపముశరచాపము సల్లాపముగల ॥ ని ॥ కరుణారసపరిపూర్ణవరదామృత వార్తలుగల ॥ ని ॥ రాగరసిక రాగరహిత - త్యాగరాజభాగధేయ ॥ ని ॥

## తోడి.—రూపకము.

౫. రాజువెడలెఁజూతామురారే - కస్తూరిరంగ ॥ రా ॥ తేజినెక్కి సామంతరాజులూడిగము సేయ - తేజరిల్లునవరత్నభూషణములుతొడిగిరంగ ॥ రా ॥ కావేరితీరమునను పావనమగు రంగపురిని - శ్రీవెలయుచిత్రవీధిలోరాగా - సేవలుగని సురలు విరులచే ప్రేమను పూజించగ - భావమెఱిఁగి త్యాగరాజు పాడగవైభోగరంగ ॥ రా ॥

## అసావేరి.—ఆదితాళము.

౬. రారామాయింటిదాకా - రఘువీరా సుకుమారా మ్రొక్కెదరా ॥ రా ॥ రారాదశరథకుమారా నన్నేలుకోరా - తాళలేరా ॥ రా ॥ కోరినకోరికకొనసాగకనే - నీరజనయననీదారి నిగనివే - సారి భజించితి సాధుజనావన - స్వారివెడలి సామినేడైన ॥ రా ॥

## అసావేరి.—ఆదితాళము.

౭. లేకనానిన్ను చుట్టుకొన్నారు - ఏకహృదయులై నిత్యానందము ॥ లే ॥ శ్రీకరకరుణాసాగరనిరుపమ - చిన్మయాశ్రితచింతా

మణినీయెడ ॥ లే ॥ సౌందర్యములలో సుఖము సీతమ్మకు - సౌమిత్రికి కనులజాడలో సుఖము ॥ లే ॥ సుందరముఖమున సుఖముభరతునికి - సుజ్ఞానరూపమున సుఖమురిపుఘ్నునికి ॥ లే ॥ చరణయుగములందు సుఖమాంజనేయునికి - వరగుణ త్యాగరాజవరదానందము ॥ లే ॥

## ధన్యాసి.—ఆదితాళము.

౮. ధ్యానమేవరమైన గంగాస్నానమేమనసా ॥ రాము ॥ ధ్యా ॥ వానసీటమునిగిమునిగిలోన - వంచనద్రోహమును కలపోనా ॥ ధ్యా ॥ పరధన నారీమణులనుదూటి - పరనిందల పరహింసల మీటి - ధరను వెలయు శ్రీరామునిగోరి - త్యాగరాజు తెలుసుకొన్న రాము ॥ ధ్యా ॥

## ధన్యాసి.—రూపకము.

౯. శ్యామసుందరాంగసకలశక్తియునీదేరా ॥ తామసగుణరహితసాంద్ర - ధరను వెలయురామచంద్ర ॥ శ్యా ॥ దుష్టజనమదవిదార - శిష్టజనహృదయవిహార - ఇష్టదైవమునునీవే - ఇలను త్యాగరాజవేరా ॥ శ్యా ॥

## ధన్యాసి.—ఆదితాళము.

౧౦ సంగీతజ్ఞానముభక్తివినా - సన్మార్గముగలదే-మనసా ॥ సం ॥ భృంగినటేశసమీరజ ఘటజమతంగ నారదాదులుపాసించే ॥ సం ॥ న్యాయాన్యాయము దెలుసును - జగములుమాయమని తెలుసును - దుర్గుణ - కామాది షడ్రిపుల జయించే కార్యముతెలుసును త్యాగరాజునికి ॥ సం ॥

## మాళవగౌళ.—రూపకము.

౧౧. తులసీదళములచే సంతోషముగా పూజింతు ॥ పలుమాఱు చిరకాలము పరమాత్ముని పాదములను ॥ తు ॥ సరసీరుహ పున్నాగ చంపక పాటలకురువక - కరవీరమల్లికా సుగంధ రాజసుమముల్ ॥ ధరనివియొక పర్యాయము - ధర్మాత్ముని సాకేతపుర వాసుని శ్రీరాముని - వరత్యాగరాజనుతుని ॥ తు ॥

## మాళవగౌళ.—మధ్యాది.

౧౨. మేరుసమానధీరవరద రఘువీర చూతాము రారామహా ॥ మే ॥ సారసార ఒయ్యారపు నడలను - నీరజకాంతి నీ ఠీవి ॥ మే ॥ అలకలముద్దున తిలకపు తీరున + తళుకు చెక్కులచేఁ దనరు మోమున - గళమున శోభిల్లు కనకభూషణముల - దళితదుర్మానవ త్యాగరాజార్చిత ॥ మే ॥

## సావేరి.—ఆదితాళము.

౧౩. రామబాణ త్రాణశౌర్యమే మని పొగడుదురా - ఓమనసా ॥ భామ కోసపడు రావణుమూల - బలముల నెల్ల కూలఁ జేయు ॥ రా ॥ తమ్ముఁడు బడలిన వేళ సురరిపు తెమ్మని చక్కర పంచీయగఁగని - లెమ్మనుచును ఇంద్రాదిపల్కు సమయమ్మని లేవగా - సమ్మతితో నిలబడి కోదండజ్యాఘోషముల జనుల జేసితా - నెమ్మదిగల తోడును జూచెనురా నిజమైన త్యాగరాజనుతుఁడా ॥ రా ॥

## సింధురామక్రియ.—ఆదితాళము.

౧౪. దేవాదిదేవ సదాశివ - దిననాధ సుధాకరదహన నయన ॥ దే ॥ దేవేశ పితామహ మృగ్యశమాదిగుణా భరణా గౌరీరమణా ॥ దే ॥

భవచంద్రకళా ధరనీలగళా - భానుకోటి సంకాశ శ్రీశనుతా - తవపాదభక్తిం దేహిదీనబంధో - దరహాసవదనా త్యాగరాజనుత ॥ దే ॥

## వసంత—ఆదితాళము.

౧౫. ఎట్లాదొరికితివో - రామతన ॥ కె ॥ చుట్లారగడియదోషకునా దుపట్ల అభిమానములేకుండగ ॥ ఎ ॥ పాదమహిమో - పెద్దలాశీర్వాదబలమో - సుస్వరమో నాదఫలమో త్యాగరాజ ఖేద హరశ్రీనాథ తన ॥ కె ॥

## వసంత.—రూపకము.

౧౬. సీతమ్మమాయమ్మ శ్రీరాముడుతండ్రి ॥ వాతాత్మజ సౌమిత్రివైనతేయరిపుమర్దన - ధాతభరతాదులు సోదరులుమాకు ఓమనసా ॥ సీ ॥ పరమేశవసిష్ఠపరాశరనారదశౌనకశుక - సురపతిగౌతమలంబోదరగుహ సనకాదులు - ధరణిజభాగవతాగ్రేసరులెవరోవారెల్లను - వరత్యాగ రాజునికి పరమబాంధవులు మనసా ॥ సీ ॥

## కళావతి.—ఆదితాళము.

౧౭. ఎన్నడుచూతును ఇనకులతిలకా - పన్నగశయన నాభక్తజనావనా ॥ పున్నమచందురు (బోలుముఖంబును ॥ ఎ ॥ ధరణిజసౌమిత్రి భరత శత్రుఘ్న వానర యూధ పతి వరుణాంజనేయులు - కరుణను ఒకరికొకరువర్ణింపఁగాధరణిని బిలిచినన్నుత్యాగరాజార్చిత ॥ ఎ ॥

## బిందుమాలిని.—ఆదితాళము.

౧౮. ఎంతముద్దు ఎంతసొగసు - ఎవరివల్లవర్ణింపతరమె ॥ ఎం ॥ ఎంతవారలైనఁగాని కామచింతాక్రాంతులైనారు ॥ ఎం ॥ అత్త

మిదకనులాసమదాసులై - సత్తభాగవతవేషులైరి - దు_త్తపాల
రుచితెలియు సామ్యమె-ధురీణుఁడాత్యాగ రాజనుతుఁడు॥ఎం॥

సూర్యకాంతము.—ఆదితాళము.

౧౯. ముద్దుమోము ఏలాగు చెలంగెనో - మునులెట్లాకని మోహిం
చిరో ॥ కద్దనుచును చిరకాలముహృదయము - కరగికరగినిల్చు
వారికెదుట రాముని ॥ ము ॥ మనసు నిర్మలమగు భూసురకృత
మవు పూజాఫలమో - తొలుతటి తపమో - ఘననిభదేహుని
జననస్వభావమో - ధనపతిసఖుఁడైన త్యాగరాజనుతుని ॥ము॥

భైరవము.—ఆదితాళము.

౨౦. మరియాద గాదయ్యా - మనుపవదేమయ్యా ॥ సరివారిలో
నన్ను చౌకచేయుటెల్ల శ్రీహరిహరినీవంటికరుణానిధికి ॥ మ ॥
తనవారన్యులనే తారతమ్యము - మునుఘనుఁడైన దాశరథికే
కలదా - నీకీ_ర్తిగదా - నినుబాయనేరని నన్నుబ్రోవకుండేది-
ఘనదాసుఁడగు త్యాగరాజసన్నుత ॥ మ ॥

భైరవి.—రూపకము.

౨౧. ఉపచారము చేసేవారున్నారని మఱవకురా ॥ ఉ ॥ కృపగా
వలెనని నేనీ - కీ_ర్తినిబల్కుచునుండగ ॥ ఉ ॥ వాకిటనేపదిలము
గావాతాత్మజుఁడున్నాఁడని - శ్రీకరులగు నీతమ్ములు చేరియు
న్నారని - ఏకాంతమునను జానకి విర్పడియున్నదని - శ్రీకాం
తపరులెవ్వరు శ్రీత్యాగరాజనుత ॥ ఉ ॥

భైరవి.—ఆదితాళము.

౨౨. కొలువైయున్నాఁడే కోదండపాణి ॥ తొలికర్మ మణఁగ
జూతాము రారే తోయజారిరోహిణిఁగూడినరీతి ॥ కొ ॥ మనసు

రంజిల్ల సురసతులు అణిమాదులు గొలువవేయివన్నె - కనకశ
లాకను గేరు శ్రీకాంతతోను త్యాగరాజ నుతుడు ॥ కొ ॥

## భైరవి.—ఆదితాళము.

౭౩. సర్వాంతర్యామి నీవనే సామ్రాజ్యము నిజమేరాము ॥ స ॥
నిర్వాహములేని యీజనులకని - నిర్మలాత్మ లెటు నైరించిరో
కాని ॥ స ॥ దారితెలియలేరు - కొందఱుదరిద్రులైనారు - దుర
హంకారులై పరమ నికృష్ట మతాచారులైనారు - జారులై
నారదిగాక తారుమారు పనులఁ జేసేరు సంసారులైనారు
త్యాగరాజస్వాంతసదన కపటమేమో తెలియదు ॥ స ॥

## రీతిగౌళ.—ఆదితాళము.

౭౪. ద్వైతము సుఖమా అద్వైతము సుఖమా ॥ చైతన్యమా విను
సర్వసాక్షివి సారముగాను దెల్పుమునాతో ॥ ద్వై ॥ గగనప
వనతపనభువనాద్యవనిలో నగధరాజశివేంద్రాది సురులలో
భగవద్భక్తవరాగ్రేసరులలో బాగా రమించే త్యాగరాజా
ర్చిత ॥ ద్వై ॥

## ఆభేరి.—ఆదితాళము.

౭౫. నగుమోముగనలేనినాజాలిదెలిసి - నన్నుబ్రోవగరాదా - శ్రీరఘు
వరనీ ॥ న ॥ నగరాజధరనీదు పరివారమెల్ల - ఒగిబోధనచేసే
వారలుగారే - అటులుండదురానీ ॥ న ॥ ఖగరాజునీయానతి
విని వేగచనలేదో - గగనానికిలకుబహు దూరంబనినాఁడో -
జగమేలేపరమాత్మ ఎవరితో మొరలిడుదు - వగచూపకుతాళను
నన్నేలుకోరా - త్యాగరాజనుతనీ ॥ న ॥

## దేవక్రియ.—ఆదితాళము.

౨౬. నాటిమాటమఱచితివో ॥ మాటిమాటికినాపై మన్ననచేయుచు-
ఏటికియోచననీభాగ్యమునీదను ॥ నా ॥ తరుణులుబాగనాతను
వును జూచువేళ చరణములను కొనినేకరగుచు సేవింప - భర
తునికనిచామరముల నింపుచు - కరుణ నుత్యాగరాజవరదుఁ
డనిపల్కిన ॥ నా ॥

## నాయకి.—జంపె.

౨౭. దయలేనిబ్రతుకేమి - దాశరథేరామ ॥ వయసు నూఱైన
ఈవసుధనేలినిగాని ॥ ద ॥ రాజాధిరాజ రతిరాజశతలావణ్య-
పూజజపములవేళ పొందుగానెదుట - రాజిల్లిలోకాంతరంగ
మర్మముదెలిపి - రాజీనేయని త్యాగరాజ సన్నుతనీదు ॥ ద ॥

## నాయకి.—ఆదితాళము.

౨౮. నీభజనగాన రసికులనే నెందుఁగాన రారామ ॥ శ్రీభవసరో
జాసనాధిప - శ్రీమనోరమణవంద్య ఇలలో ॥ నీ ॥ సగుణనిర్గుణ
పునిజదబ్బరలను షణ్మతముల మర్మమష్టసిద్ధుల - పగలురేయు
సంతసిల్లినట్టివరాననా త్యాగరాజ ఇలలో ॥ నీ ॥

## పూర్ణషడ్జము.—రూపకము.

౨౯. లావణ్యరామకనులారఁజూడవే - అతి ॥ శ్రీవనితా చిత్తకుము
ద్రశితకరసుగుణాన్యజ ॥ లా ॥ నీమనసు నీసొగసు నీదినుసు
వేరే - తామసమదదైవమేల త్యాగరాజనుతదివ్య ॥ లా ॥

## పూర్ణషడ్జము.—ఆదితాళము.

౩౦. శ్రీమానినీమనోహరా-చిరకాలమునామాటయొకటిరా ॥ వేమా
రుపల్కఁజాలరా ॥ శ్రీ ॥ శ్రీమంతులు నీసోదరులు నేయురీతి

పాదసేవకోరితిని ॥ శ్రీ ॥ ధర్మాద్యఖిల పురుషార్థములు - ధాశార్థ్మనిరూపమబ్బైనా - మర్మంబువేరై యున్నది - మన్నించుమిక త్యాగరాజనుత ॥ శ్రీ ॥

ఖరహరప్రియ.—ఆది తాళము.

3౧. కోరిసేవింపరారే కోర్కు లీడేర ॥ శ్రీరమణీకరమా కోపూరి సుందరేశ్వరుని ॥ కో ॥ సురలువేయివన్నె బంగారువిరులచే పూజింపగభూసురులు సనకాదిమునివరులు నుతింపగా - నిరులిత్తుననికొలువై యుండే శ్రీసౌందర్య నాయకివరుని శ్రీత్యాగరాజవరదుని పరమాత్మునిహరుని ॥ కో ॥

ఖరహరప్రియ.—ఆది తాళము.

3౨. చక్కనిరాజమార్గ మేయుండగ - సందులుదూర నేల ఓమనసా॥ చిక్కనిపాలుమీఁగడయుండగ - చీయనుగంగా సాగర మేలే ॥ చ ॥ కంటికిసుందర కరమగురూప మే ముక్కంటి నోటచెలగే నామమే త్యాగరా - జింటనేబాగా నెలకొన్నాది దైవమే యిటువంటి శ్రీసాకేత రాముని భక్తియనే ॥ చ ॥

ఖరహరప్రియ.—త్రిపుట.

33. పక్కలనిలబడికొలిచేముచ్చట - బాగాదెల్పరాదా ॥ చుక్కలరాయనిగేరు మోముగలసుదతి సీతమ్మసౌమిత్రి రామునికిరు ॥ ప ॥ తనువుచేవందన మొనరించు చున్నార - చనువున నామకీర్తన సేయుచున్నార - మనసునఁదలచి మైమఱచియున్నార - నెనరుంచిత్యాగరాజునిపై హరిహరిమీరిరు ॥ ప ॥

ఖరహరప్రియ.—ఆది తాళము.

3౪. పట్టివిడువరాదు - నాచేయి ॥ పుట్టిననాడే నిజభక్తిని మెడగట్టి గుట్టుచెదరకబ్రోచిచేయి ॥ ప ॥ నిత్యానిత్యములను బోధించి -

కృత్యాకృత్యములను దెల్పించి - ప్రత్యేకుఁడు నీవనికనుపించి-
భృత్యుఁడైన త్యాగరాజునిచేయి ॥ ప ॥

### ఖరహరప్రియ.—రూపకము.

౩౫. రామనీసమానమెవరు - రఘువంశోద్ధారకా ॥ రా ॥ భామా మరువంపు మొలక - భక్తియనుపంజరపు చిలుక ॥ రా ॥ పలుకు పలుకులకు తేనె - లొలుకమాట్లాడు సోద - రులుగలహరిత్యాగ రాజకులవిభూషణ మృదు సుభాష ॥ రా ॥

### ఖరహరప్రియ.—ఆదితాళము.

౩౬. రామానీయెడ ప్రేమ రహితులకు - నామరుచి తెలుసునా ఓసీతా ॥ కామినివేష ధారికిసాధ్వినడత లేమైనఁదెలుసునా ఓసీతా ॥ రా ॥ తనసౌఖ్యము తానెఱుఁగక నొరులకు - తగు బోధనసుఖమా - ఘనమగు పులిగోరూపమైన త్యాగరాజ శిశు పాలుగల్గునా ॥ రా ॥

### కన్నడగౌళ.—రూపకము.

౩౭. సొగసుఁ జూడతరమా - నీ ॥ సొ ॥ నిగనిగమను సుకపోల యుగముచే మెఱయు మోము ॥ సొ ॥ అమరార్చితపదయుగము- అభయమిచ్చు కరయుగము - కమనీయతను నిందిత - కామ కామరిపునుతనీ ॥ సొ ॥ చిరునవ్వులుముంగురులో -మరికన్నుల తేటో - వరత్యాగరాజార్చిత వందనీయ యిటువంటి ॥ సొ ॥

### మధ్యమావతి.—మధ్యాది.

౩౮. రామకథాసుధారస పానముఖ - రాజ్యముచేసునే ॥ రా ॥ భామామణి జానకిసౌమిత్రి - భరతాదులతో భూమివెలయు సీతా ॥ రా ॥ ధర్మాద్యఖిల పాలనమే మనసా - ధైర్యానంద

సౌఖ్యనికేతనమే - కర్మబంధోజ్జ్వలనాబ్ధినామమే - కలిహరమే
శ్రీత్యాగరాజవినుతుఁడా ॥ రా ॥

### జయంతసేన.—ఆదితాళము.

౪౯. వినతాసుతవాహన శ్రీరమణా - మనసారగ సేవించెద రామ ॥
నినుసారెకుజూడనిబ్రతుకేలే - మనుజుల నేచేజీవనమేలే॥వి॥
మతభేదమనేశఘనార్చక సమ్మతవాక్కులుపలుకుటసుఖమా-
క్షితిలో సత్సంగతిసౌఖ్యము పాలిత త్యాగరాజామరపూ
జిత ॥ వి ॥

### హుసేని.—రూపకము.

౫౦. రఘువీరరణధీర - రారారాజకుమార ॥ భృగుసూనుమదవి
దార - బృందారకాధార ॥ ర ॥ రావణఘట కర్ణబలారాతిరి
పునిధన కారీ-స్థావరజంగమరూప - త్యాగరాజహృచ్చారి॥ర ॥

### శ్రీరంజని.—ఆదితాళము.

౫౧. మారుపల్కకున్నావేమిరా - మామనోరమణ ॥ జారచోరభ
జనచేసితి - సాకేతసదనా ॥ మా ॥ దూరభారమందు - నాహృద
యారవిందమందు - నెలకొని - దారిదెలిసి సంతసిల్లి నట్టి
త్యాగరాజనుత ॥ మా ॥

### శ్రీరంజని.—ఆదితాళము.

౫౨. సరియెవ్వరే - శ్రీజానకినీ ॥ పరమాత్మునికై గడిదేరిసదా -
సిరులిచ్చుటకుచేరి కొల్చిననీ ॥ వనమందు భయంకరమైన
తావుననిల్తునని మనసుతెలిసి - కనకాంగి యందంబున రాజ
సుఖంబునుగల్గఁజేసితివే త్యాగరాజనుత ॥ స ॥

### శ్రీరంజని.—రూపకము.

౫౩. సొగసుగా మృదంగతాళము - జతగూర్చినిను సొక్కఁజేయు
ధీరుఁడెవ్వడో ॥ నిగమ శిరోర్థముగల్గిన నిజ వాక్కులతో

స్వరశుద్ధముతో ॥ సా ॥ యతివిశ్రమ సద్భక్తివిరతి ద్రాక్షా
రసనవరస - యుతకృతిచే భజియించేయుక్తి త్యాగరాజుని
తరమా - శ్రీరామా ॥ సా ॥

దర్బారు.—ఆదితాళము.

౪౪. ముందు వెనుక ఇరుప్రక్కలతోడై - మురహరహర రారారారా॥
ఎందుఁగాన నీయందమువలె రఘునందన వేగమే రారారారా॥
ముం ॥ ఓగజరక్షక ఓరాజకుమార - ఓంకార సదన రారా
రారా - భాగవతప్రియ బాగబ్రోవవయ్య - త్యాగరాజార్చిత
రారారారా ॥ ముం ॥

ముఖారి.—రూపకము.

౪౫. ఎంతని నేవర్ణింతునుశబరిభాగ్య ॥ ఎం ॥ దాంతులువరకాంతలు
జగమంతనిండి యుండగ ॥ ఎం ॥ కనులార సేవించి కమ్మనిఫల
ములనొసగి - తనువు పులకరింప పాదయుగములకు మ్రొక్కి -
ఇనకులపతి సముఖంబున పునరావృత్తి రహితపద - మును
బొందిన త్యాగరాజనుతురాలి పుణ్యంబును ॥ ఎం ॥

ముఖారి.—ఆదితాళము.

౪౬. సంగీతశాస్త్రజ్ఞానము - సారూప్య సౌఖ్యదమే మనసా ॥
శృంగారరసాద్యఖిలసార పూజితరామకథానందాబ్ధియుత॥
సం ॥ ప్రేమభక్తసుజన వాత్సల్యము - శ్రీమాత్రమావరకటా
క్షము - నేమనిష్ఠయశోధనముకల్గునే - నేర్పుగల్గ త్యాగరాజు
నేర్చిన ॥ సం ॥

ముఖారి.—ఆదితాళము.

౪౭. సరసీరుహానన - రామా - సమయము బ్రోవ చిద్ఘనా ॥ పర
భామలనాశించి అన్నమిడి పగలు రేయుసరసమాడువారినెల్ల॥

స ॥ బ్రాహ్మణీకముఁబాయునీచులబ్రదుకై యున్నదిగాకలిలో-
బ్రాహ్మ్యశమైన మాటలు నేర్చుకొని - పరగేరయ్యా త్యాగ
రాజనుత ॥ స ॥

## దేవమనోహరి.—ఆదితాళము.

౪౮. కన్న తండ్రి నాపై కరుణమానకే - గాసితాళలేనే ॥ నిన్ను చేయు
పనులు నేడుగాక వేరైన లేదనుచు వేమారులకు ॥ క ॥ ఎదురు
తాననే ఇంగితం జెలిఁగి - చెదరనీక పంచేంద్రియ ములఁగఁ
జేసి - వదలలేని ధైర్యశాలిగాదని - మదనకోటిరూప త్యాగ
రాజనుత ॥ క ॥

## నాదచింతామణి.—ఆదితాళము.

౪౯. ఎవరనినిర్ణయించేదిరా - నిన్నెట్లారాధించేదిరా - నరవరు ॥ లె ॥
శివుఁడనో - మాధవుఁడనో - కమలభవుఁడనో - పరబ్రహ్మ
మనో - ని ॥ న్నె ॥ శివమంత్రమునకు మాజీవము మాధవ
మంత్రమునకు రాజీవము ఈ - వివరము తెలిసిన ఘనులకు
మ్రొక్కెద - వితరణగుణశ్రీత్యాగరాజనుతని ॥ న్నె ॥

## కానడ.—మధ్యాది.

౫౦. సుఖియెవ్వరో రామ నామ ॥ సుఖియెవ్వరో సుముఖి యెవ్వరో-
అఖిలసారమగుతారకనామ ॥ సు ॥ సత్యముతప్పక సకలలో
కులకు - భృత్యుఁడై దైవభేదములేక - నిత్యమైన సు స్వరగా
నముతో - నిరంతరము త్యాగరాజనుతనామ ॥ సు ॥

## హరికాంభోజి.—ఆదితాళము.

౫౧. ఎంతరాని, తనకెంతపోని, నీచింతవిడువఁజాల - శ్రీరామా ॥
అంతకారినీ చెంతఁ జేరిహనుమంతుఁడై కొలువలేదా ॥ ఎం ॥

శేషుఁడుశివునికి భూషణులక్ష్మణవేషియై వెలయలేదా ॥ ఎం ॥
శిష్టుఁడుమౌనివరిష్ఠుఁడు గొప్పవసిష్ఠుఁడితఁడుగాలేదా ॥ ఎం ॥
నరవరనీకై సురగణములువానరులై కొల్వలేదా ॥ ఎం ॥ ఆగ
మోక్తముగునీ గుణములుశ్రీ త్యాగరాజు పాడగలేదా ॥ ఎం ॥

హరికాంభోజి.—ఆదితాళము.

౫౨. ఎందుకునిర్దయ - ఎవరున్నారురా ॥ ఇందునిభాననా ఇనకుల
చందనా ॥ ఎం ॥ శత్రులమిత్రుల సమముగఁజూచేనీ ॥ కెం ॥
పరమపావనపరిమళాపఘన ॥ ఎం ॥ నేపరదేశిపాపవేగానీ॥ఎం॥
ఉడత భక్తిగని ఉప్ప తిల్లగ లేదా ॥ ఎం ॥ ధరలో నీవై
త్యాగరాజుపై ॥ ఎం ॥

హరికాంభోజి.—ఆదితాళము.

౫౩. చనితోడితేవే - ఓమనసా ॥ కనికరముతో కనికరమిడె చిర
కాలముసుఖమనుభవింపవేగమె ॥ చ ॥ పతితులబ్రోచేపట్టాధి
కారినిపరమార్థమత వసిష్ఠానుసారిని - ద్యుతినిర్జిత శతశంబరా
రిని - ధురీణుత్యాగరాజహృచ్చారిని ॥ చ ॥

హరికాంభోజి.—ఆదితాళము.

౫౪. నేనెందు వెదకుదురా - హరి ॥ ఆనాల్గుమోముల వానిమొర -
నాలకించి రాని నిన్ను ॥ నే ॥ కలుషాత్ముఁడై దుష్కర్మ
యుతుఁడై - పలుమాయిదుర్భాషియై - ఇలలోభక్తాగ్రేసరుల
వేషియై త్యాగరాజపూజిత ॥ నే ॥

హరికాంభోజి.—రూపకము.

౫౫. రామనన్నుబ్రోవరా వేమకోలోకాభి ॥ రా॥ చీమలోబ్రహ్మలో
శివకేశవాదులలో - ప్రేమమీఱ చెలఁగియుండే బిరుదువ

హించినసీతా ॥ రా ॥ మెప్పులకై కన్న తావునప్పుపడకవిఱ్ఱవీగి-
తప్పుపనులు లేకయుండే త్యాగరాజవినుతసీతా ॥ రా ॥

## కాంభోజి.—ఆదితాళము.

౫౬. మఱిమఱి నిన్నే మొరలిడనీ - మనసున దయరాదు ॥ కరిమొర
విని సరగునచననీకు - కారణమేమి సర్వాంతర్యామి ॥ మ ॥
కరుణతో ధ్రువుని కెదుటనిల్చినకథ విననాయె - సురరిపుతన
యునికై నరమృగమైసూచన లేమాయె - మఱచియున్నవన
చరునిబ్రోచిన మహిమ దెలుపవయ్యా - ధరనువెలయు త్యాగ
రాజసన్నుత - తరముగాదిక నేవిననయ్యా ॥ మ ॥

## మాళవి.—ఆదితాళము.

౫౭. నెనరుంచినాను - అన్నిటికి నిదానుఁడని నేను - నీదుపై ॥ నె ॥
ఘనాఘనజీమూతా శుకవనధి గాంభీర్య నీపాదములపై ॥ నె ॥
కలిలోమాటలు నేర్చుకొని కాంతలను తనయుల బ్రోచుటకు
శిలాత్ముఁడై పలుకనేరనుర శ్రీత్యాగరాజాప్తనీయెడ ॥ నె ॥

## బలహంస.—ఆదితాళము.

౫౮. నినుఁజూసియెట్లా యుందురు - నిర్మలాత్ములగు జనులు ॥ అన
ఘనుపుణ్య - అమరవరేణ్య - సనకశరణ్య - సత్కారుణ్య ॥
ని ॥ కనులకుచలువ - చెవులకమృతము - వినురసనకురుచి -
మనసుకు సుఖము - తనువుకు ఆనందమును గల్గజేసే - త్యాగ
రాజహృద్ధామ పూర్ణకామ ॥ ని ॥

## మోహన.—ఆతాదిళము.

౫౯. ననుపాలింపనడచివచ్చితివో - నా ప్రాణనాథ ॥ వనజనయన
నీమోహమును చూచుట జీవనమని నెనరునమనసు మర్మము

దెలిసి ॥న॥ సురపతినీలమణినిభతనువుతో - ఉరమునముత్యపు సరులచయముతో - కరమున శరకోదండ కాంతితో - ధరణి తనయతోత్యాగరాజార్చిత ॥ న ॥

## మోహన.—ఆదితాళము.

౯౦. భవనుత నాహృదయమున రమింపు బడలికదీర ॥ భవతారక నాతోబాగుపల్కనబడలికదీర ॥ భ ॥ పవనసుతప్రియతనకై వెలసినబడలికదీర - పవనముఁజేరినను వెఱపించినబడలికదీర॥ భ ॥ ప్రబలఁజేసినను తనకైపాడగన్న బడలికదీర - ప్రభువు నీవు త్యాగరాజునికిబడలికదీర ॥ భ ॥

## మోహన.—మధ్యాది.

౯౧. మోహనరామా - ముఖజితసోమ - ముద్దుగఁబల్కుమా ॥ మోహనరామా మొదటిదైవమా - మోహమునీపై మొనసీయున్నదిరా ॥ మో ॥ ధరమనుజావతారమహిమవిని - సురకిన్నర కింపురుషవిద్యాధర - సురపతివిధి విభాకరచంద్రాదులు - కర ముచుప్రేమతో - వరమృగపక్షి వానరతనువులచే గిరిని వెలయు సీతావరచిరకాలము - గురితప్పకమై మఱచిసేవించరే - వర త్యాగరాజవరదాఖిలజగ ॥ మో ॥

## శహన.—ఆదితాళము.

౯౨. ఈవసుధనీవంటిదైవము - నేనెందుఁగానరా ॥ భావుకముకల్గి వర్ధిల్లుకోవూరిసుందరేశగిరీశ ॥ రీ - రిగమప - రిగమపదాద్ధపమ- గామరీగరిస - నీరిసనిధా - ధనిసరిస - నీరిసనిసా - పపామ- గమరీసని ॥ ససాస - పపాప - మపదదాధ - ధనిసనీసనిస- ధనిధప - మదా ధనిస - రిరీగమ - రిగరిస - నీధపమ -

ధనిసరిససాస - పాప - రిగమరిసని ॥ ఈ ॥ ఆసచే అరనిమి
షమునీపుర - వాస మొనరజేయు వారిమది - వేసటలెల్లను
తొలగించిధనరాసులు నాయువులు - భూసురభక్తిని తేజము
నొసగి - భువనమందుకీర్తికల్గఁజేసే - దాసపరద త్యాగరాజ
హృదయ నివాస చిద్విలాస సుందరేశ ॥ రీ ॥ ఈ ॥

శహాన.—రూపకము.

౬౩. ఏమానతిచ్చేవో - ఏమెంచినావో ॥ నామాటలువినవో రామ -
నాతలవ్రాలేమో ॥ ఏ ॥ యశమాయువుసద్భక్తియు - ఏకాంత
చిత్తము - సుశరీరమొసంగే సురత్యాగరాజనుత ॥ ఏ ॥

శహాన.—రూపకము.

౬౪. రఘుపతే రామారాక్షసభీమా ॥ భృగుసుతమదహరణా శ్రిత -
బృందవందిత చరణా ॥ ర ॥ సరసీరుహ నయనా - సజ్జనహృద
యనికేతన - ధరణీధరసీతామనోహరా ॥ నిరవధిసుఖదాప్ర
మేయ - నిరుపమ నారద సుగేయ - కరధృత శరజాలనీల -
ఘనవర్ణామరపాలా ॥ ర ॥

ప్రతాపవరాళి.—ఆదితాళము.

౬౫. విననాసకొనియున్నానురా - విశ్వరూపుఁడైన ॥ మనసారగ
వీనులవిందుగామధురమైనపలుకుల ॥ వి ॥ సీతారమణితోముసు
గుంటలాడి గెల్చుటచేత ఒకరికొకరుచూచుచు సాకేతాధిప
నిజముగుప్రేమతోబల్కుకొన్నముచ్చట - వాతాత్మజభరతులు
విన్నటుల త్యాగరాజసన్నుత ॥ వి ॥

కుంతలవరాళి.—ఆదితాళము.

౬౬. కలినరులకుమహిమలు దెలిపేమిఫలమనలేదా ॥ ఇలను వెలయు
వరవృషభాదులకటుకులడుచి దెలియుచందము గనదే ॥ క ॥

దారసుతులకై ధనములకై ఊరు పేరులకై బహుపెద్దతన
ముకై - సారెకుభక్త వేసముఁ గొనువారికి - తారక చరిత్రశ్రీ
త్యాగరాజార్చిత ॥ క ॥

కుంతలవరాళి.—ఆదితాళము.

౬౭. చెంత నేస దాయుంచుకోవయ్యా ॥ మంతు కెక్కు శ్రీమంతుఁడౌ
హనుమంతురీతిగ శ్రీకాంతా ॥ చెం ॥ తలచిన పనులను దెలిసి
తలతోనడిచి సంత సిల్లుదురా - పలుమాఱుఁ బల్క పని లేదు
రాము - భరతునివలె త్యాగరాజార్చిత ॥ చెం ॥

కుంతలవరాళి.—ఆదితాళము.

౬౮. శరశరసమరైకశూర - శరధిమదవిదార ॥ సురరిపుమూలబల
మనుతూల - గిరులకనల సమమా శ్రీరామా ॥ శ ॥ తొలిచేసిన
పాపవన కుఠారమా - కలనైనను నేయగలేని - బలు విలున
విఱిచి వెలసిన శ్రీరఘు - కులవర బ్రోవుము త్యాగరాజనుత ॥ శ ॥

సరస్వతీమనోహరి.—ఆదితాళము.

౬౯. ఎంత వేఁడు కొందు రాఘవా - పంత మేలరా - ఓ రాఘవా ॥
చింతదీర్చుట కెంత మోడిరా - అంతరాత్మ నా చెంత రానునే॥
డెం॥ చిత్తమందు నిన్నుఁ జూచు సౌఖ్యమే - ఉత్తమం బనుచు
ఉప్పొంగుచును - సత్తమాత్రమా చాలనమ్మితిని - సార్వభౌమ
శ్రీత్యాగరాజనుత ॥ ఎం ॥

సామ.—ఆదితాళము.

౭౦. శాంతములేక సౌఖ్యములేదు - సారసదళనయనా ॥ దాంతుని
కైన వేదాంతునికైన ॥ శాం ॥ దార సుతులు ధన ధాన్యము
లుండిన - సారెకు జపతప సంపదగలిగిన ॥ శాం ॥ యోగాదిక

ర్మములన్నియుఁ జేసిన - బాగుగ సకలహృద్భావము దెలిసిన ॥ శాం ॥ ఆగమశాస్త్రములన్నియుఁ జదివిన - భాగవతులనుచు బాగుగ పేరైన ॥ శాం ॥ రాజాధి రాజశ్రీ రాఘవ త్యాగరాజ వినుతసాధుసజ్జనరక్షకుప ॥ శాం ॥

బంగాళ.—ఆదితాళము.

౨౧. మునుపే తెలియక పోయెనా - మునినుతదయ లేదాయెనా ॥ అనువిసుమంత లేదనుచునున - న్నలయించి వేడుకచూచు టకు ॥ ము ॥ ఆనాటినుంచి నడతలుచూచి - అత్యంత కృప నేయలేదా - ఈనాడు నాబుద్ధిట్లుండు నని - ఇనకులతిలకశ్రీ త్యాగరాజనుత ॥ ము ॥

నవరసకన్నడ.—రూపకము.

౨౨. నినువినానాముదెందు - నిలువదేహరిహరి ॥ ని ॥ కనులకునీ సొగ సెంతో కమ్మియున్నదిగనుక ॥ ని ॥ నీదుకథలు వీనులందు నిండి యున్నది - శ్రీదనీనామమునోట చెలగియున్నది గనుక ॥ ని ॥ నేను ఎచటజూచినను నీవైయున్నది - భానువంశతిలక నీదు భక్తుఁడనుచు పేరుగమక ॥ ని ॥ కపటమౌ మాటలెల్ల కమ్మనై నది - తపముయొక్కఫలమునీవె త్యాగరాజసన్నుత ॥ ని ॥

నాగస్వరావళి.—ఆదితాళము.

౨౩. శ్రీపతే నీపదచింతనే జీవనము ॥ నేపరదేశినాగానిఁబాపవేచను పునదయచేసి ॥ శ్రీ ॥ రాజాధిరాజ రవికోటితేజ పూజించి నిన్నింద్రాదులు దిగ్రాజులై వెలయ లేదా రాజిల్లుశ్రీత్యాగ రాజునికి ॥ శ్రీ ॥

### యదుకులకాంభోజి.—ఆదితాళము.

౨౪. ఏతావున నేర్చితివో రామ - ఎందుకింత గాసి ॥ సీతాలక్ష్మణభరత
రిపుఘ్న - వాతాత్మజులతో నాడలేదా ॥ ఏ ॥ ఆలువజ్రాల
సొమ్ములడిగెనో - అనుజులుతలిదండ్రులన్నమడిగిరో - శీలు
రైనవరభక్తులుపిలిచిరో - చిరకాలము త్యాగరాజనుత ॥ ఏ ॥

### యదుకులకాంభోజి.—ఆదితాళము.

౨౫. నీదయచేరాము - నిత్యానందుఁడైతి ॥ నాదబ్రహ్మానందరసా
కృతిగల ॥ నీ ॥ వరమృదుభాష - సుస్వరమయ భూషా - వర
త్యాగరాజవాత్సల్యామృత ॥ నీ ॥

### సురటి.—మధ్యాది.

౨౬. గీతార్థము - సంగీతానందము - నీతావునచూడరా - ఓమనసా ॥
గీ ॥ సీతాపతి చరణాబ్జములిడుకొన్న వాతాత్మజునికే బాగా
దెలుసురా ॥ గీ ॥ హరిహరాయభాస్కర కాలాదిధర్మము - లను
మతములను మర్మముల నెఱింగిన - హరిహర రూపుఁడౌ హరి
హయవినుతుఁడౌ వరత్యాగరాజవరదుఁడు సుఖిరా ॥ గీ ॥

### సురటి.—రూపకము.

౨౭. భజనపరులకేల దండపాణి భయముమనసా - రాము ॥ అజరు
ద్రసురేశులకు ఆస్థానమొసగురాము ॥ భ ॥ అండకోట్లునిండిన
కోదండపాణి ముఖమునవ్య - త్పుండరీకమును జూచిపూజ
సల్పుచు - నిండుప్రేమతో కరంగు నిష్కామ్యములకు వరకో -
దండపాణిదాసుఁడైన త్యాగరాజు నేయురాము ॥ భ ॥

కమాసు.—ఆదితాళము.

౭౮. సీతాపతే నామనసున - సిద్ధాంతమని యున్నానురా ॥ వాతా
త్మజాదులచెంత నేవర్ణించిన నీపలుకులెల్ల ॥ సీ ॥ ప్రేమజూచి
నాపై పెద్దమనసు చేసి - నీమహిమలెల్లనిండారజూచి - ఈమ
హానిధి యమేటికన్నమాట - రామచంద్ర త్యాగరాజవినుత ॥ సీ ॥

ప్రతాపనాట.—ఆదితాళము.

౭౯. ఓరజూపుచూచేది న్యాయమా - ఓరఘూత్తమ నీవంటివానికి ॥ ఓ ॥
నీరజాక్షమున్ను నీదాసులకు - నీకేటివావులు దెల్పవే ॥ ఓ ॥
మానమించుకైన నీకు తోచలేకపోయిన వైన మేమి పుణ్యరూప
మాశ్రితమానవసంతాన గానలోల త్యాగరాజపాల ॥ ఓ ॥

నవరసకళానిధి.—రూపకము.

౮౦. వినవే ఓమనసా - వివరంబుగ నేఁదెల్పెద ॥ మనసెఱింగి సుమార్గ
మున మరిపొరలుచు చెడవలదే ॥ వి ॥ ఈనడతలుపనికిరాదు -
ఈశ్వరకృప కలుగఁబోదు - ధ్యానభజన నేయవే వరత్యాగ
రాజుమనవి ॥ వి ॥

సింధుకన్నడ.—ఆదితాళము.

౮౧. ననుగన్నతల్లీ నాభాగ్యమా - నారాయణీ ధర్మాంబికా ॥ కన
కాంగి రమాపతిసోదరీ - కరుణింపవే కాత్యాయనీ ॥ న ॥ కావు
కావుమని మొరపెట్టగా - కరుగదేమిమదికమలలోచనీ - నీవు
బ్రోవకుంటే ఎవరుబ్రోతురు సదా వరం బొసగే త్యాగ
రాజనుత ॥ న ॥

శంకరాభరణము.—ఆదితాళము.

౮౨. ఎందుకు పెద్దలవలె బుద్ధియ్యవు - ఎందుబోదునయ్యా రామయ్యా ॥
ఎం ॥ అందఱివలె దిరిగితిరిగి వేసారితి - అందరానిపండాయె

గదరా ॥ ఎం ॥ వేదశాస్త్రార్థములు తెలిసి - భేదరహిత వేదాంతము దెలిసి - నాదవిద్యా మర్మంబులు దెలిసి - నాథత్యాగ రాజనుత నిజముగ ॥ ఎం ॥

శంకరాభరణము.—ఆదితాళము.

౮౩. ఏమి నేరము నన్ను బ్రోవ - ఎంతభారము ॥ సామజరాజవరదుఁ డనియును పే- సత్కీర్తికల్గలేదా - నాపై ॥ ఏ ॥ దీనబంధువని- దేవదేవుఁడని మానఘనుఁడని ధర్మాత్ముఁడనుచును ॥ జ్ఞాన ధనులు గుణగానము నేయబిరానఁజూడవు త్యాగరాజార్చిత నాపై ॥ ఏ ॥

శంకరాభరణము.—రూపకము.

౮౪. భక్తిభిక్ష మీయవే - భావుకమగు సాత్త్విక ॥ భ ॥ ముక్తికఖిల శక్తికి త్రిమూర్తులకది ఫేల్ మేల్ రామ ॥ భ ॥ ప్రాణములేని వానికి బంగారు పాగఁజుట్టి - అణివజ్ర భూషణ మురమందుఁ బెట్టురీతి - జాణలకు పురాణగమశాస్త్రవేద జపప్రసంగత్రాణ గల్గి ఏమిభక్తి త్యాగరాజనుతరామ ॥ భ ॥

కేదార.— ఆదితాళము.

౮౫. మరచేవాఁడనా - రామునిను - మదనజనక ॥ మరకతాంగనీ యోగమది నెంచవలదు ॥ మ ॥ కానిమానవులు కరుణలేక నాపై- లేని నేరము లెంచినగాని - శ్రీనిజముగా నాచెంతఁజేరినగాని రానినీదయ త్యాగరాజనుత ॥ మ ॥

కోలాహలము.—ఆదితాళము.

౮౬. మదిలోనయోచన పుట్టలేదా - మహారాజరాజేశ్వరా ॥ పది వేసములలో రాము వేసమే - బహుబాగనుచు కోరునన్ను బ్రోవ॥

మ ॥ ఇట్టివేళనీకు - ఎట్టుతోచునని - ఇల్లాలునీతోముచ్చటాడదు. రట్టు నీమనను కెట్టు తోచెనో - రక్షించు టకు త్యాగరాజ నుత ॥ మ ॥

## జనరంజని.—ఆదితాళము.

౮౭. స్మరణేసుఖమ్ము రామనామ । నరుడై పుట్టినందుకు నామ॥స్మ॥ వరరాజ యోగ నిష్ఠులౌ వారి కానంద మయ్యే టట్టు ॥ స్మ ॥ రామనామ శ్రవణంబునిండి- నామరూప మేహృదయంబునిండి- ప్రేమ పుట్టగ నేయగ లేర నిష్కామ త్యాగ రాజు నేయు నామ ॥ స్మ ॥

## పూర్ణచంద్రిక.—ఆదితాళము.

౮౮. పలుకవేమి నాదైవమా - పరులునవ్వేది న్యాయమా ॥ అలుగ కారణమే - ఏమిరారామ - నీవాడించినట్లు ఆడిననాతో॥ ప ॥ తలిదండ్రిభక్తిమొసంగిరక్షించిరి - తక్కినవార లెంతో పొంసించిరి - తెలిసి యూరకుండే దెన్నాళ్లురా - దేవాదిదేవ త్యాగ రాజనుత ॥ ప ॥

## దేవగాంధారి.—రూపకము.

౮౯. నామొరాలకింపవేమి- శ్రీరామా ॥ నీమహిమలువినివిని నేనెంతో నెఱనమ్మితి ॥ నా ॥ ఒకవనచరుడలనాడుసహోదరుబాధలు తాళక మొరలిడ బ్రోచితివితనకు సుగ్రీవముగాదా ॥ నా ॥ ఒకనిశిచరుడన్నమాట ఓర్వకశరణనగా - శుకవచన ములానాడుపలుకులన్ని విభీషణమా ॥ నా ॥ పూనలుగుచ్చిన యటు వలె పూని భజింపగా - ఆసలుగల త్యాగరాజదాసుడనుచు దెలిసి ॥ నా ॥

## దేవగాంధారి.—ఆదితాళము.

౯౦. క్షీరసాగరశయన నన్ను - చింతలఁబెట్టవలెనా రామా ॥ వారణ రాజును బ్రోవను వేగమే - వచ్చినది విన్నానురా రామ ॥ క్షీ ॥ నారిమణికి చీరలిచ్చినది - నాఁడే విన్నానురా - ధీరుఁడౌ రామ దాసుని బంధము - దీర్చినది విన్నానురా ॥ నీరజాక్షికై నీరధి దాటిన - నీకీర్తిని విన్నానురా - తారకనామ త్యాగరాజనుత - దయతో నేలుకోరా రామా ॥ క్షీ ॥

## ఆరభి.—ఆదితాళము.

౯౧. అంబ నిన్ను నమ్మితినంటే నీ - కనుమానమే మమ్మా ॥ శంబర వైరిజనకసోదరినీ - శరణుజొచ్చి మనసార శ్రీజగ ॥ దం ॥ గీర్వాణగణాధారి - అంబ - శర్వాణి అఖండాధారి - పర్వతరాజ మనోజ్ఞకుమారి - నిర్వాహము లేకమదిని గోరి ॥ అం ॥

## ఆరభి.—ఆదితాళము.

౯౨. నామొరలను విని ఏమరవలెనా - పామర మనుజులలో ఓరామ ॥ తామరనారాచములై మనసుకు - తోచెనా భక్తపాపమోచన ॥ నా ॥ ఇభరాజేంద్రుఁడు ఎక్కువైనలంచ మిచ్చినదేమిరా - సభలో మానము బోసమయమున - సతి ఏమిచ్చెనురా - ఓరామ ॥ నా ॥

## అఠాణా.—ఆదితాళము.

౯౩. ఇలలో ప్రణతార్తిహరుఁడనుచు పేరెవరిడిరే శంకరుఁడని నే॥ డి ॥ తలచికరగి చిరకాలము పదముల - దండిమిడిన నాయెడ లేదా ॥ ఇ ॥ కరచరణములను మొసల భుజంబుల ధరపై మ్రొక్కితేకావలేదా - శరణనుచును మొరలిడలేదా పంచన దీశ - త్యాగరాజనుతుని ॥ కి ॥

అఠాణా.—త్రిపుట.

౯౪. ఏపాపముచేసితిరారామ - నీకేపాటైనదయరాదునే ॥ నే ॥ నీపాదములను గనమొరలిడితే - నీపాటున వినివిననట్లుండుటకునే ॥ నే ॥ రాజశేఖర సన్నుతాంగా - త్యాగరాజహృదబ్జసుభృంగా - రాజితకరుణా పాంగ రతిరాజజనక పాపధ్వాంతపతంగనే ॥ నే ॥

అఠాణా.—ఆదితాళము.

౯౫. కట్టుచేసినావు - రామబందు ॥ మట్టుమితములేనట్టిదేవతామతములలోజొరబడుదామంటే ॥ క ॥ మామతములను లలాటమునపితామహుండు వ్రాయలేదనుచును మఱిమఱి - కామమదములకు హేతువనుచు నిష్కామత్యాగ రాజుకుతోచే ॥ క ॥

అఠాణా.—రూపకము.

౯౬. భజనసేయరాదా - రామ ॥ అజరుద్రాదులకు సతతమాత్మమంత్రమైనరామ ॥ భ ॥ కరుకుబంగరు వల్వకటినెంతో మెఱయగ - చిఱునవ్వులుగల ముఖమును చింతించి చింతించి ॥ భ ॥ అరుణబింబాధరమున సురుచిరదంతావళిని - మెఱయుకపోలయుగమును - నిరతమును తలచితలచి ॥ భ ॥ బాగుగమానసభవసాగరమును తరింప - త్యాగరాజుమనవిని విని - తారకమగు రామనామ ॥ భ ॥

కన్నడ.—చాపు.

౯౭. భజరేభజమానస రామం ॥ అజముఖశుక వినుతం - శుభచరితం ॥ భ ॥ నిర్మితలోకం - నిర్జితశోకం - పాలితసుగుణం- మధురామృతపానం ॥ భ ॥ శంకరమిత్రం - శ్యామలగాత్రం - కింకరజనగణ తాపత్రయతమమిత్రం ॥ భ ॥ భూశమశాంతం- భూజాకాంతం - వారముఖిలదం - త్యాగరాజహృద్ధ్వాంతం॥ భ ॥

బిలహరి.—జంపె.

౯౮. తొలిజన్మమున జేయుదుడుకు దెలిసెను రామ ॥ తొ ॥ నీమహిమ ఫలమేమో - అరచేతి వుంటికి అద్దముకావలెనా ॥ తొ ॥ రాగిపైరుల చెంత - రమ్యామావరి మొలక - రాజిల్లనేర్చు నటరా - నాగశయన త్యాగరాజు పాపముతోను - నాదు పుణ్యముచెలగునా నేను ॥ తొ ॥

బిలహరి.—ఆదితాళము.

౯౯. దొరకునా ఇటువంటి సేవ ॥ దొరకునా అల్పతపసానరిం చిన - భూసురులకునైన సురలకైన ॥ దొ ॥ తుంబురునారదులు సుగుణసంకీర్తనంబుల నాలాపము చేయగా - అంబరీష ముఖ్యులు నామము సేయగ జాజులపైఁజల్లగా - బింబాధరులగు సుర వారయిలి వేణులు నాట్యమాడగా - అంబుజభవ పాకారు లిరుగడల - నన్వయ బిరుదావళిని పొగడగ - అంబరవాససతులు కరకంకణంబులు ఘల్లనివిసరగ - మణి హారంబులు కదలగ ఊచేఘణి తల్పంబున నెలకొన్నహరి నికనుగొన ॥ దొ ॥

బిలహరి.—ఆదితాళము.

౧౦౦. నాజీవాధారా. - నానోముఫలమా ॥ రాజీవలోచన రాజ రాజశిరోమణి ॥ నా ॥ నాచూపుప్రకాశమా - నానాసికా పరిమళమా - నాజపవర్ణ రూపమా - నాదు పూజాసుమమా త్యాగరాజనుత ॥ నా ॥

బేగడ.—ఆదితాళము.

౧౦౧. తనవారితనము లేదా - తారకాధిపానన - వాదా ॥ ఇన వంశరాజులకీ గుణములెన్నడైన కలదానాదుపై ॥ త ॥

పేరపేరబిలిచివారములు ప్రేమ - మీఱమీఱాస్సగ లేదానా
దుపై ॥ త ॥ అలనాడుఫలము లారగించువేళ - బలువానరు
లబంతినుంచలేదా ॥ త ॥ రామరామరామరచ్చనేయకవే -
తామసంబులేల - త్యాగరాజునిపై ॥ త ॥

## బేగడ.—మధ్యాది.

౧౦౨. నాదోపాసనచే శంకరనారాయణ విధులు - వెలసిరి ఓమ
నసా ॥ వేదోద్ధారులు - వేదాతీతులు - విశ్వమెల్ల నిండి
యుండేవారలు ॥ నా ॥ మంత్రాత్ములు యంత్రతంత్రాత్ములు
మహా - మంత్రములెన్నో కలవారలు ॥ తంత్రీలయస్వరగాన
వినోదులు - త్యాగరాజవంద్యులు స్వతంత్రులు ॥ నా ॥

## బేగడ.—ఆదితాళము.

౧౦౩. లోకావనచతురా - పాహిమాం ॥ సాకేతాధిప సరసగుణా
ప్రమేయ - సరసిజాసన సనందన వందితాంఘ్రియుగ పద
నిర్జితమునిశాప ॥ లో ॥ రాకాబ్జముఖ పరాకా చెంతకు రాక
తనకోర్వతరమా - షాకారివినుతనీ కాశించితిగాక నేనన్య
మెంచననీదువాంఛనయ్యారామయ్య ॥ లో ॥

## గరుడధ్వని.—ఆదితాళము.

౧౦౪. ఆనందసాగరమీదని దేహముభూభారమురా - రామబ్రహ్మ ॥ బ్ర ॥
శ్రీనాయకాఖిలనైగమాశ్రితసంగీత జ్ఞానమనుబ్రహ్మ ॥ బ్ర ॥
శ్రీవిశ్వనాథాది శ్రీకాంతవిధులు - పావనమూర్తులుపాసించి
చాలా - భావించిరాగలయాదుల - భజియించే శ్రీత్యాగ
రాజనుత ॥ ఆ ॥

పావని.—ఆదితాళము.

౧౦౫. లేమిదెల్ప పెద్దలెవరులేరు ॥ ఆమహిమలెల్లమాని - ఈమహిలోఁబుట్టి ॥ లే ॥ నీరూపమున బూని మనసు నిర్మలులై యుండలేదా - ధారాధరాభశరీర - త్యాగరాజవినుత॥ లే॥

భవప్రియ.—ఆదితాళము.

౧౦౬. శ్రీకాంతనీయెడ బలాతి బలచెలఁగంగా లేదా - వాఁడా ॥ పాకారినుతనీ వారి బలాబలమున తెలియంగదేమి ॥ శ్రీ - కాకదైత్యునికై శరములనేయ - కంజజాస్త్రమైపరగలేదా॥ శ్రీకరాద్యాఖులై తారెఱుంగ లేని - చింతనీకు తోచదేమి త్యాగరాజనుత ॥ శ్రీ ॥

మందారి.—ఆదితాళము.

౧౦౭. పరలోక భయములేక - భవపాశ బద్ధులయ్యేరు ॥ కరివాజి శృంగారారామ శిబికాదులెల్ల మనకేకల్లనని ॥ ప ॥ కొన్న కాంతలను కన్నబిడ్డలను పన్నచీరలను వానగుడిసెలను - తిన్నగా కనిదేవలోనమనే - తన్నుకోళ్లలో త్యాగరాజ నుత ॥ ప ॥

పూర్వకల్యాణి.—ఆదితాళము.

౧౦౮. పరలోకసాధనమేమనసా ॥ స్మరలోభమోహాదిపాపులను - స్మరియించకే శ్రీరామభజన ॥ ప ॥ జననాదిరోగ భయాదులచే - జగమందుగలుగుదురాశలచే - తనయాదిబాంధవుల భ్రమచే - తగలనీదుత్యాగరాజునేయుభజన ॥ ప ॥

కైకవశి.—ఆదితాళము.

౧౦౯. వాచామగోచరమే మనసా - వర్ణింపతరమే రామమహిమ ॥ వా ॥ రేచారి మారీచుని బడగగొట్టి - రెండో వాని శిఖి

కొసగనే ॥ వా ॥ మానవతి మదెటింగి చామర మాట
కస్తురిమువేయఁగని - మానంబుకై మెడదాచగా - మాధ
వుండు కనికరగివేగమే - దీనార్తిభంజనుఁడై ప్రాణ - దానం
బొసగమున్నుచనిన - బాణంబునటు చెదరఁజేయలేదా -
గానలోలత్యాగరాజనుత మహిమ ॥ వా ॥

విజయవసంతము.—ఆదితాళము.

౧౧౦. నీచిత్తము నాభాగ్య మయ్యా - నిరుపాధికా - నీవాఁడ
నయ్యా ॥ నీ ॥ యోచించికార్యములేదనుచు - ఒకపారిశర
ణను కొంటినయ్యా ॥ నీ ॥ పరదైవమును జూచినంతనే -
భావమందునీవే పరగేదయ్యా - ధరలోనను సరివారల్లలో-
దయఁజూడవయ్యా త్యాగరాజనుత ॥ నీ ॥

భూషావళి.—ఆదితాళము.

౧౧౧. తనమీదనే చెప్పకోవలెగాకను నిన్నాడపనిలేదురా ॥ చను
వునకొంతపల్కేవు ఈసునకొంతపల్కేవను నేరమెల్ల ॥ త ॥
ఒకవేళ నిన్ను ప్రేమమీఱ మది - నుంచి మంచి పువ్వుల
పూజించుచు - ఒకవేళ కోపగించినిన్ను దూఱుచుంటిఁగాని
త్యాగరాజనుత ॥ త ॥

సారంగ.—జంపె.

౧౧౨. నీవాఁడనేగాన - నిఖిలలోక నిదాన - నిమిష మోర్వగ
లనా ॥ దేవాదిదేవ భూదేవ వరపక్ష రాజీవాక్ష సాధుజన
జీవనసనాతన ॥నీ॥ సత్యంబునిత్యంబుసమరమునశౌర్యంబు-
అత్యంతరూపంబు - అమితబలము - నిత్యోత్సవంబుగల నీకు
నిజదాసుఁడని - తథ్యంబుపల్కు శ్రీత్యాగరాజార్చిత ॥ నీ ॥

### కల్యాణి.—ఆదితాళము.

౧౧౩. కారువేల్పులు నీకుసరి ॥ కారుకుజిలకర సంబాకంతరమై నట్టుగాని ॥ కా ॥ దివటికి దీపములరీతి - కావేటికి కాలువల రీతి త్యాగరాజనుత ॥ కా ॥

### కల్యాణి.—చాపు.

౧౧౪. నిధిచాలాసుఖమా - రాముని సన్నిధిసేవ సుఖమా - నిజముగఁ బలుకు మనసా ॥ ని ॥ దధినవనీత క్షీరములురుచో - దాశరథిధ్యాన భజన సుధారసములు రుచో ॥ ని ॥ దమశమమనుగంగాస్నానము సుఖమో - కర్దమదుర్విషయ కూపస్నానము సుఖమో - మమత బంధనయుత నరస్తుతి సుఖమో - సుమతిత్యాగరాజనుతునికీర్తన సుఖమో ॥ ని ॥

### అమీరుకల్యాణి.—ఆదితాళము.

౧౧౫. నీదాసానుదాసుఁడనిపేరై యేమిఫలము ॥ పేదసాద లందు నీకు ప్రేమలేకపోయె ॥ నీ ॥ సరివారిలోనన్ను - చౌకచేసితివిగాని - కరుణింపలేక నీమకర్మమనేవు ॥ నీ ॥ రోసము లేదాయె - రుచిరవాక్కులుపోయె - దాసులబ్రోచితివట - త్యాగరాజయిలలో ॥ నీ ॥

### అమీరుకల్యాణి.—ఆదితాళము.

౧౧౬. మానములేదా - తనవాఁడనియభి ॥ మానమురానీవలె నిర్మోహిని - గానరుచి తెలియుకుశలవ జనకా ॥ మా ॥ నీసముఖానరవితనయుఁడునిన్ను - బాసలుపల్కగ రోసముతోనిం-హాసనాధిపతిఁ జేసిన నీకు - దాసుఁడా త్యాగ రాజకరార్చిత ॥ మా ॥

శ్రీరస్తు.

# శ్రీకృష్ణకర్ణామృతము.

---

## శ్లోకములు.—దరువులు.

౧. యాంధృష్ట్వాయమునాంపిపాసురనిశం వ్యూహోగవాం గాహతే - విద్యుత్వానితినీలకంఠనివహో యాంద్రష్టుముత్కంఠతే - ఉత్తంసాయ తమాలపల్లవమితి ఛిందంతియాంగోపికాః - కాంతిః కాళియశాసనస్య వపుష స్సాపావనీపాతునః ॥

### కాంభోజి.—ఆదితాళము.

బాలకృష్ణుతనునీలిమయిటువలె భ్రమగల్పించీని ॥ నీలాంబుదవర్ణుఁడుహరిమానుషలీలనటించీని - అమ్మమ్మ ॥ బా ॥ యమునాజలమని గ్రోలను వృషభములావులఁగూడీని - నెమలిగుములు మెఱసెడుమేఘములని నృత్యముఁజేసీని - రమణులగుమి చీకటితరు లతలని- రయమునఁజీరీని - భ్రమరములెల్లను నల్లకలువలని - పైపైడాసీని - అమ్మమ్మ ॥ బా ॥

---

౨. మందంమందంమధురనినదై ర్వేణుమాపూరయంతం-బృందం బృందావనభువి గవాంచారయంతంచరంతం - ఛందోభాగేశతముఖముఖధ్వంసినాం దానవానాం - హంతారంకథయరసనే గోపకన్యాభుజంగం ॥

### కల్యాణి.—ఆదితాళము.

సదావేడుకొనవే-కృష్ణుని ॥ మదముమానిమధురసజ్జవినుమీ - మదనగురునిమునిమనోవిహారుని ॥ స ॥ మురళినిమెల్లనమధురరసములనుపూరించెడువాని - ఉరిమెనబృందావనినెలకొని ఆవులనుమేపు

వాని - నిరతమునుగలనీ నిగమవిపినముల దిరుగువానిని నల్లనివాని - సురలవైరులను గెలిచినశూరుని - సరసగోపభామావిటరాయని॥స॥

3. అయిమురళిముకుంద స్మేర వక్త్రారవింద శ్వసనమధురసజ్ఞే త్వాం ప్రణమ్యాద్యయాచే - అధరమణి సమీపం ప్రాప్తవత్యాం భవత్యాం - కథయరహసికర్ణేమద్దశాంనందసూనోః ॥

తోడి.—ఆదితాళము.

మురళీతెలుపగదే - చక్కని ॥ మురియుచు కృష్ణుని మోవిమానికము నిరవుకొనిననీకెఱఁగి మ్రొక్కెదను ॥ ము ॥ జగదారాధ్యుని నగవులీను నెమ్మొగమును తమ్మిని - తగుకరువలిలో జిగిగలమధుర మెఱుగగజాలిననని - తగు నేరుపు మెఱయగనెరులకు దెలియగరానట్టివిధంబుగ చెవులను జేరగ నెలకొని అల - నగధరునకు నావలపు సమస్తము ॥ ము ॥

౪. రాధాపునాతు జగదచ్యుత దత్తచిత్తా - మంథానమాకలయతీదధిరిక్తపాత్రే - తస్యాస్తన స్తబక చంచలలోలదృష్టిర్దేవోపిదోహన ధియావృషభంనిరుంధన్ ॥

తోడి.—ఆదితాళము.

పడతులార యీవిటదంపతుల విభ్రమములఁజూడరే ॥ సడలని దురితములాడబడకుండ - సఫలములౌనమ్మా - అమ్మమ్మ ॥ ప ॥ చిత్తముహరిపై నుంచి - అలబిత్తరి రాధ భ్రమించి - ఉత్తరాన లోకవ్వమునుంచి ఊరకచిలికీని ॥ గుత్తగకృష్ణుఁడు దానికుచగుచ్ఛంబుల మనసూని - క్రొత్తవలపునను కలశముఁబూని - కోడెను బితికీని - అమ్మమ్మ ॥ ప ॥

౫. గోధూళిధూసరిత కోమలగోపవేషం - గోపాలబాలకశతై రనుగమ్యమానం - సాయంతనే ప్రతిగృహం పశుబంధనార్థం - గచ్ఛంతమచ్యుత శిశుం ప్రణతోస్మినిత్యం ॥

కల్యాణి.—చాపు

బాలుని - మ్రొక్కెదనిగోపాలుని ॥ బాలురపదియారువేల గూడుకసాయం - కాల సమయములోన ఇండ్లను త్రోలికట్టెడు దురుసు నడకల ॥ బా ॥ అలగోధూళులుగమ్మి అమరుచునుండ - నలుపుమెఱుపుమేననలరు వేషమున - ఇలను అచ్యుతశిశువీలలను వేయుచురాగా - ములుకుగలిగిన తరువులనులేగలను దూడలకడను వెడలెడు ॥ బా ॥

---

౬. అంతర్గృహే కృష్ణ మవేక్ష్య చోరం - బధ్వా కవాటం జననీం గతైకా - ఉలూఖలే దామనిబద్ధమేనం - తత్రాపిదృష్ట్వా స్తిమితా బభూవ ॥

మోహన.—చాపు.

ఇదియేమో మాయమమ్మా - వీనినమ్మ - నెవరికిశక్యమమ్మా ॥ జిలుగుచీకటివేళవచ్చి - మన - చిన్నికృష్ణుడు ఇల్లుచొచ్చి - ఎంతో - గలబరించి వెన్నపాలు నెల్లద్రాగిగాదె మూలదాగనే - తలుపు మూసిదొంగతగిలెనంట వానితల్లికి ఈసుద్ది - తెలుపఁబోదుగద తివిరి ముద్దులచెంత - కలికికృష్ణుడు ఱోటకట్టఁబడియున్నాడు ॥ ఇ ॥

---

౭. విక్రేతుకామాకిలగోపకన్యా మురారి పాదార్పిత చిత్తవృత్తిః - దధ్యాదికం మోహ వశా దవోచ ద్గోవింద దామోదర మాధవేతి ॥

## ధన్యాసి.—చాపు.

గోవిందదామోదర మాధవయని - గోపకన్య పెరుగమ్మెనే ॥ భావించి పెరుగో పెరుగోయనఁబోయి - బాలకృష్ణునిమీఁది మోహావశంబున ॥ గో ॥ హరిపాదపద్మంబున సేవా మధుకరమునవసియించి పరవశయై - శిరమున దధిఘటి మిడుకొని రాగాను - చెలియలు నవ్వఁగ వీధులవెంబడి ॥ గో ॥

---

౮. కృష్ణేనాంబగతేన రంతుమధునామృద్భక్షితా స్వేచ్ఛయా - తథ్యంకృష్ణక ఏవమాహ ముసలీమిథ్యాంబపశ్యాననం - వ్యాదేహీతివిదారితే శిశుముఖేదృష్ట్వాసమస్తంజగ - న్మాతాయస్యజగామ విస్మయపదంపాయాత్సనఃకేశవః ॥

## మధ్యమావతి.—ఆదితాళము.

ఒదిగిఒదిగిమూలకుజరిగేయీ - ఒప్పుఁజూడరమ్మా - కొమ్మా॥ పదరుచుతనయ భ్రాంతిచే జగత్ప్రభుఁ - డితఁడని తెలియకనందునిసతి ॥ ఒ ॥ నాయన్నామన్ను తిందురా నవనీతచోర - ఓయమ్మనీకెవ్వరే యిట్లొగిబోధించిరి - నీయన్న బలరాముఁడేరా నెఱియకల్లరీఁడేవాఁడు - వేయేలచూపవేయనిన - వెన్నుఁడునోరుతెఱవగ - ఆయెడ బ్రహ్మాండంబులు కనుగొని - అదరి బెదరియెదపడి మనయశోద ॥ ఒ ॥

---

౯. ఓష్ఠంజిఘ్రన్ శిశురితిధియా చుంబితో వల్లవీభిః - కంఠంగృహ్ణన్నరుణితపథంగాఢమాలింగితాంగః - దోర్ద్వాలజ్జాపదమభివృశన్నంకమారోపితాత్మా - ధూర్తస్వామీ హరతుదురితం దూరతో బాలకృష్ణః ॥

## కేదారగౌళ.—ఆదితాళము.

లోకములోపలిశిశువనికృష్ణుని - చేకొనరాదమ్మా - శ్రీకృష్ణుని ॥ చేకొన్నంతనేనలుగురిముంగలనిగ్గుపోవునమ్మా- కొమ్మా ॥ లో ॥ చంటిబిడ్డఁడని ముద్దిడఁబోతే - జుంటిమోవిపలు గంటుచేసెనే - అంటికౌఁగిటనుజేర్చినకుచముల వెంటనెచీరెనే - జంటగతొడపైనుంచిననవ్వుచు - సంకోచవు తావునంటీనే - కొంటెలకెల్లను గురువైనాఁడే - గోపాలుఁడుధూర్తాగ్రేసరుఁడే ॥ లో ॥

---

౧౦. ఏతేలక్ష్మణజానకీ విరహితం మాంఖేదయంత్యంబుదా - మర్మాణీవచఘట్టయంత్యలమమీ క్రూరాః కదంబానిలాః - ఇత్థంవ్యాహృతపూర్వజన్మ చరితం యోరాధయావీక్షిత - స్సేర్ష్యాశంకితయాసనస్సుఖయతుస్వప్నాయమానోహరిః ॥

## ముఖారి.—ఆదితాళము.

కలువరించీనికృష్ణుఁడుతొల్లిటిజన్మ - కథలనుదలచియిపుడు॥ కలగుచురాధికకడు సంశయమున - నెలకొనివిన హరినిద్దురలోపల॥ క ॥ సరసకదంబానిలములు మేనున - శరములవలెతాకీనే - మురువగుతేటిరవమ్ములువీనుల ములుకులపలెసోకీనే - ధరణిసుతాస్మరణాజ్యధారలను విరహాగ్నిపైఁబ్రాకీనే - పరదేశైణినిసీతఁబాసి ఏపాపముఁజేసితినోలక్ష్మణయని ॥ క ॥

---

౧౧. రామోనామబభూవహుంతదబలా సీతేతిహుంతౌపితు-ర్వాచాపంచవటీవనేవిహరతస్తామాహరద్రావణః - నిద్రార్థంజననీకథామితిహరే ర్హుంకారతశ్శృణ్వత - స్సౌమిత్రేక్వ ధనుర్ధనుర్ధనురితివ్యగ్రా గిరఃపాతునః ॥

### శంకరాభరణము.—ఆదితాళము.

కథఁదెల్పే ముద్దువినరే కమలాక్షులారా ॥ సుతుని నిద్రింప మెల్లనే - జోగొట్టుచు మనయశోద ॥ క ॥ చిన్నికృష్ణ వినుమున్ను శ్రీరాఘవుఁడనురాజు ఉన్నతుఁడై యుండెనంటే ఊఁకొనెగాదే - చెన్నగశివువిల్లువిఱిచి సీతను పెండ్లాడెనంటే ఉన్నట్టేచోద్యమొందుచు ఊఁకొనెగాదే - కన్నతండ్రిమాటవిని కానచేరి రక్కసుల - ఉన్నతులనడచెనంటే ఊఁకొనెగాదే - పన్నగరావణుఁడంత జనకజనెత్తుకొని తానున్నతావు కేగెనంటె హుంకరించుచు ॥ అన్నా లక్ష్మణ విలుశరములు తేవన్నాయనిచేయి చాచుచు కనలుచు - కన్నులరక్తముమీఱగనార్చిన - కన్నతల్లితా బెదరుచుమెల్లనే ॥ క ॥

---

౧౨. పాణౌపాయస భక్తమాహితరసంబిభ్రన్ముదా దక్షిణే - సవ్యేశారదచంద్రమండల నిభంహాయ్యంగవీనందధత్ - కంఠేకల్పిత పుండరీకనఖమప్యుద్దామదీప్తింవహన్ - దేవోదివ్యదిగంబరోదిశతు నస్సౌఖ్యంయశోదాశిశుః ॥

### భైరవి.—ఆదితాళము.

చిఱుతనల్లనిదిగంబరమూర్తిని - సేవింతమురారే ॥ ఉరమున కౌస్తుభమణి పులిగోరును - ఓరగొండెమెఱయగనాడేయీ ॥ చి ॥ చిగురులనడుమను దొరయుతేనెలనచిన్నివ్రేళ్ల సందులను - ఒగిరసములు వడియగపరమాన్నమొకచేతనుబూని - సొగసుగమఱియొక చేతను శంఖముపగిదిని నిండుచందమామ - నగునవనీతము మీఁగడ పెరుగును - నవ్వుచుభుజియించుచునాడేయీ ॥ చి ॥

---

సంగీతకళానిధి.

## జావళులు.

### బ్యాగు.—రూపకము.

౧. అంతలోనే తెల్లవారెనె - అయ్యో యేమి సేతునే ॥ కాంతుని మనసెంతసొచ్చెనె ఇంతియెట్లునైతునే ॥ అం ॥ కొదమగుబ్బ లెదనుగదియనదుము కొనుచు చాలా - పెదవితేనె లానగా మదినిదోచువేళ ॥ అం ॥ పంతమున తటాన లేచి పైటకొంగు జారగా - కాంతదాంతర విడెమొసంగి కౌఁగిలింపు చుండగా ॥ అం ॥ సోమభూపాలరమ్మని భామ ప్రేమమీఱగా - కామకేళిలోన మిగులకలసిమెలసియుండగా ॥ అం ॥

### బ్యాగు.—రూపకము.

౨. ఇందుముఖీవానికిమన సెందులేదాయె - ఏమందునేమాయె ॥ చక్కెర విలుకానిపోరు ఎక్కువలాయె - చక్కనగాదని తెలిపే చానలేదాయె ॥ ఏ - ఇం ॥ ఆసతోమునుపాడినట్టి బాసలేమాయె - దోసకారిబోధనవిని మోసములాయె ॥ ఏ - ఇం ॥ వేంకటరమణునికినాపై బింకములాయె - పొంకముతో నన్నుఁగూడుటింకరుదాయె ॥ ఏ - ఇం ॥

### ఘరజు.—ఏకతాళము.

3. ఇన్నాళ్లపలెగాదే - వానిగుణమెంతని నేవిన్నవింతునే ఓచెలియ ॥ నన్నెడబాయఁడు - అన్యులఁజూడఁడు - మన్నన విడఁడు - మానినీమణిరో - వన్నెకాఁడే - ఎందున్నాఁడే - ఇందురాఁడే - (వాఁ) డన్నిటనెఱజాణుఁడే ॥ ఇ ॥ తామస మేలనే - తాళగజాలనే - కోమలినీమది కోరినసౌఖ్యములు - చేకొనవే - వేగరావే - తోడితేవే - నాసామినిటురమ్మనవే ॥

ఇ॥ అందముగారతి అందము నేలిన - సుందరశ్యామల వేంకట రమణుఁడు - నెనరున - కలసిన దానగాన - ఓమదగజగ మనరో ॥ ఇ ॥

కమాసు.—— రూపకము.

౪. ఎందుకువాఁడలిగి రాఁడు - మందగమన ॥ సుందర వేంకటే శుఁడు వాఁడెందుఁబోయెనో ॥ ఎం ॥ చపలనేత్రియనుచు నన్నుచేరకున్నాఁడే - అపకారికా చెలికానికి ఉపముదెలు పవే ॥ ఎం ॥ కుటిలకుంతలియనుచునన్ను కూడకున్నాఁడే - విటునికి మఱిబాసలిచ్చివితముదెలుపవే ॥ ఎం ॥

హిందుస్థానికాపి - మిశ్రము.

౫. ఏలరానాపై చాలురా మోహము ॥ బాలామణితో, ఏమో బాసలుచేసితివట ॥ ఏ ॥ ఆపెనుగూడిరతి - అనుభవించితి వేమో - మాపటివేళలో రాఁపుఁజేసేవట ॥ ఏ ॥ అలరుబోణి తోనీవు - అలగినదేమో - చెలికాఁడనను గూడిబలిమిఁజేసే వట ॥ ఏ ॥ హితవుతో పార్థసారథినన్ను గూడితే - అతివలు చూచితే - అపరాధమవును ॥ ఏ ॥

హిందుస్థానికాపి - మధ్యాది.

౬. కామునివిరిశరముల బారికినే - నేమనిసహింతునే ॥ సామి రాఁడాయెనే - నిమిష మేడాయెనే - నామనవి తెలియఁ బలికే - ప్రేమసఖిలేదాయెనే ॥ కా ॥ బాలరో ఈచలమేల నేవానికి - ఏలలనామణిబోధించె - నేమోనను మఱచెనే ॥ కా ॥ భామరో కాముని కేళనన్నేలిన - స్వామిధరగిరినిలయు నిపై - ప్రేమయెటుమఱతునే ॥ కా ॥

### జంఝూటి.—రూపకము.

౭. చానరోవానిఁబాసి - నేనెటువలెనైతునే ॥ దానిబోధనలు వినుటమానఁడేమిసేతునే ॥ చా ॥ నన్నుతాంగిసరసుఁడని- చాలనమ్మియుంటినే - నిన్నదానియింటఁజేరియున్నవగలు వింటినే ॥ చా ॥ సదయుఁడుమదనుని బారికిముదముతోననుఁ ద్రోసెనే - వదలకదన ప్రాయమెల్ల సుదతిపాలు చేసెనే ॥ చా ॥ వాసవనుతుఁడైన శ్రీనివాసుఁడు ననుఁగూడెనే - బాసలెల్ల మఱచియాదోసకారిఁగూడెనే ॥ చా ॥

### హిందుస్థానికాపి - రూపకము.

౮. చిన్నదానరా - నే ॥ చిన్న ॥ కన్నుదోయికింపుదోచే కన్నెలులేరేమిరా - నే ॥ చి ॥ మగనిమోముఁ జూచి చాల - దిగులుఁజెందియున్న నాపై - పొగరుమాటలాడి నన్ను - అగడుసేతురేమిరానే ॥ చి ॥ చెక్కునొక్కుముదమునచను ముక్కునులిమికావరమున - గ్రక్కున నను కౌఁగిలించి - పక్కఁజేర్తురేమిరా - నే ॥ చి ॥ రత్నపురినిలయుఁడప్రయత్నముతో నన్నుఁగూడి - రత్నసరాలిచ్చె ననిరవ్వసేతురేమిరా - నే ॥ చి ॥

### హిందుస్థానికాపి - మధ్యాది.

౯. చెలియాకాంతుఁడు నన్నెడబాసి - చాలనన్నిటు చేసెనే గాని ॥ మరుఁడునాయురమునను శరములేయ - మందముగు మారుతముడాయె - విరహమునేనెటునైతునేసకియ - ఒంటిగానేనుండనాయె ॥ చె ॥ వెన్నెలగాయగమిగుల తాపమాయెనే - అన్నమనిసైచదాయెనే - కన్నులకునిదురరాదే ఓముగువా - కామినిబోధనలాయెనే ॥ చె - మరునికేళిలోనన్నుఁ

గూడెనే - మానినిరోదానితో గూడెనే - ధరగిరిసామికిన్యా
యమునటవే - తాళనువానికరమ్మనే ఓ ॥ చె ॥

కమాసు.—చాపు.

౧౦. తలచితాళగలేనే - ఓచెలియనే ॥ కస్తూరివిడెమిచ్చి - కరికర
గతిఁజూపి - కుస్తరించినన్ను కొసరివేడినలీల ॥ త ॥ కనుల
చెక్కులమోవిచనులకంఠముబల - మునముక్కునాభిచుంబన
ముఁజేసినవాని ॥ త ॥

హిందుస్థానికాపి - చాపు.

౧౧. నాపై ప్రేమలేనిజాడ - నాడేతెలిసెనుపోపోపోరా ॥ పాపిస
వతిమాయలలోఁజిక్కి - గోపాలనీకొనగోరంతైన ॥ నా ॥
ఎందాకఁజూచిన ఈమగజాతి - ఇంతులనేలేదాక ఈప్రీతి-
సందేహమామాట ప్రఖ్యాతి - సరసులలక్షణమాయీరీతి ॥
నా ॥ మోహమందు - మోసమిందు - ఏవేళబుద్ధులునీయందు-
ఏలకలిగెనో ఇకనేమందు - స్నేహముఁజేసినదే బలు
పొందు ॥ నా ॥

జంఝూటి.—మధ్యాది.

౧౨. పోపోవేచెలియా - రాపేలే ॥ అక్కరవేళలోదక్కినవిటుల
కెక్కుడిమమత - పో ॥ జారులుసమరతితీటినవెనుక - దూతే
దేమరియాద ॥ పో ॥ వానిగనను శ్రీనివాసుఁడు గూడి -
మోసముచేసెనే ॥ పో ॥

బ్యాగు.—మధ్యాది.

౧౩. పోయిరమ్మనే - పాలతిరోసామిని - పొగడేచెలియింటికి ॥
పో ॥ ఒంటిగానిన్నదానింటిలోజూచి నావంటిచెలిదెల్పెనే
కంటిననినాతో ॥ పో ॥ వెలదిరోమునువనజాసనుఁడేమని

వ్రానెనో ఏపెనుగొను కేలను ॥ పో ॥ వెలదిరో చక్కని సుర
పురినూనుతో - మదనుని కేళిలో మననీయననేటే ॥ పో ॥

జంఝూటి.—ఆదితాళము.

౧౪. మననేమోనైచదే - మానినీమణినా ॥ మ ॥ వారిజముఖి సరి
వారిలోనన్నిటు - దూటిదానియిల్లుఁ జేరగనా ॥ మ ॥ మరు
శరములు అతిదురుసుగనిరతము - గురుకుచములపై గురియ
గనా ॥ మ ॥ గోపాలుఁడునను రాపుఁజేసె పరితాపములకు
నైటులో పుదునే ॥ మ ॥

జంఝూటి.—రూపకము.

౧౫. మానినీవానిజోలిదాననునేఁగాదే - ఓ ॥ మా ॥ కానిదాని
మాటవిని - కరుణమఱచియుండెనే ॥ మా ॥ కలికిరోనను
బాయనని - పలికినదేమాయెనే - అలచెలితో కలసిరాక
అయిదాఱునెలలాయెనే ॥ మా ॥ బోటిరోననుఁబాయనని -
బూటకములుచేసెనే - మాటతప్పియున్నవాని మోముఁజూడ
రాదే - ఓ ॥ మా ॥ నన్నుతాంగిచాలవలచి - యిన్నిదినము
లుంటినే - నన్నుఁగూడి వేంకటేశుఁడన్నమాటవింటినే ॥ మా ॥

హిందుస్థానికాపి.—చాపు.

౧౬. మానావమానము - లతనిదేచెలి ॥ మునుపటివలెతాను - తన
మదినెంచక - ననబోణిరాఁడాయెనే - చెలి ॥ మా ॥ తరుణి
బోధనవిని - తానిందు రాఁడాయె - కరుణయులేదాయెనే -
చెలి ॥ మా ॥ వనితరోగోపాలుఁడునన్నేలుట - తనదేభార
మనెనే - చెలి ॥ మా ॥

హరికాంభోజి.—చాపు.

౧౭. రమణీమణిసామినితేవే - ఓ ॥ సామినితేవే - కామినీపోవే - ఓ ॥
ర ॥ చల్లనిసోముఁడు - పల్లవపాణుల - ఉల్లమురంజిల్ల - వెన్నె

లగా నెనే - ఓ ॥ ర ॥ భామామణి - కాముని పోరున - వేయు బాణము - వేయగ తాళనే - ఓ ॥ ర ॥ చక్కని వాఁడే - అక్కరో వీఁడే - మక్కువతో డనే - పక్కకు తేవే - ఓ ॥ ర ॥ ధర యందు - ధర్మపురమందు - నా - దొరయా పర వాసుని వేగమే - ఓ ॥ ర ॥

బ్యాగు.—రూపకము.

౧౮. వింటివేమిరా - సామి ॥ తుంటవిల్తుఁడే యుపదును - తూపు లెల్ల దానియెదను - జంటక తై ఓర్వదనుకొంటివేమిరా - సామి ॥ విం ॥ నిదురలేక నీదు దారి - ఎదురుచూచి వేసారి - సద యుఁడహాయనుచు తేటి - నైప లేదురా - సామి ॥ విం ॥ రవల సొమ్ములిచ్చినటుల - రాతి రెల్లఁగూడినటుల - కువలయాక్షి పలికినటులగోపబాలకా - సామి ॥ విం ॥

తోడి.—మధ్యాది.

౧౯. తేగరమ్మనవే - వేగమే నా సామినిందు సఖీ ॥ మదనుని బారికి మదినోర్వజాలనే - సదయునికింతదయ లేదే ॥ వే ॥ అలదాని మాయ కేవలచిన సామికి - వలప నేమందు తలకెక్క ॥ వే.॥ అద్దిరయెవతో విభు నెడబాపెనే - నిద్దురకంటకిరాదుగదే ॥ వే ॥ వన్నెలాడిరో మైసూరికృష్ణుని - క్రొన్నన విల్తుని కేళికి ॥ వే ॥

హిందుస్థానికాపి - మధ్యాది.

౨౦. సామీ - వేళగాదురా - నా - సా ॥ ముద్దుఁ బెట్టవద్దు చాలురా - సద్దు సేయరాదు తాళురా ॥ సా ॥ సన్న సైగఁ జేసే వేలరా - వెన్నుఁడా నేమగనాలరా ॥ సా ॥ సామిధరగిరినిలయా - సమయముగనికలయ ॥ సా ॥

## తిల్లానలు.

### వసంత.—ఆదితాళము.

౧. దీందీంతాందిరితనాందిరి - నాదిరి ॥ ఉదనిత - తదనిత - తారె
దారె - నాదిరిదిత్తోంతననతననననన - నననన ॥ దీం ॥ నిన్నే
కోరియున్నదిరా - నీపైమరులుకొన్నదిరా - పన్నుగదాని
నేలుకోరా - వన్నెకాడశ్రీకృష్ణరాజేంద్రా ॥ ఉదనిత ॥ దీం॥

---

### కమాసు.—ఆదితాళము.

౨. దీందీంతనదిరినా - ఉదనిదని ॥ దీం ॥ నాదిరిదీందీంతనా - ఉదని
దని-దోస్తార తానాదిరినా - తనోంతనన - తనోంతనన-
తనదిరినా - గమపధనిస - రిగరిస ॥ దీం ॥

---

### కమాసు.—ఆదితాళము.

3. తాంతాం - తద్ధీం - ధీనుతకిటధిమి ॥ తనదిరితోం - తోంతధిల్లా
నధీం ॥ తా ॥ ఝుంతరిత - తఝుం - ధిమిత - తధిమితక -
తధిమి - తఝుణు - తకిట - ఝుణుత - తతకిట - ఝుణుతక-
తరికిట - ఝళంగుతక - తధింగిణతోం - తధింగిణం - తధింగి
ణతోం ॥ సామిగా ఈమరుబారిసయిపంజాలర - ఇదివేళర-
భూమివెలయు శ్రీకృష్ణభూప - నామీదదయయుంచి వేగమే
ఏలుకోర ॥ తధిమి ॥

---

### సురటి.—ఆదితాళము.

౪. ఉదతోంతనారి - నాదిరిదీం - తాందారదోస్తానిదార ॥ ఉ ॥
తనదీం - నతదీం - తదరదని - దోస్తారదానాదిరినా - ఉదనిత

దనదిరినాజియ్యాలలీ - ఇంతతనోంతారదని ॥ ఉ ॥ చాల నిన్ను పూజించినవాడు - జాలిదీర్చివేగమే బ్రోవుమునా - పాలనీకుమననేలరాదు గోపాలదాసపాప ఘన సమీరణ॥ నాదిరిదిరిదాని - తొందిరిదిరిదాని - దోస్తాన - ఇట్లానతిల్లిల్లా నాతందిరినా - నాదిరితొందిరితొందిరిదిరితిల్లానా తానాతందిరి నాదిరి - తకదిల్లానానాదిరి - తకదిల్లా నానాదిరి - తొందిరి నాదిరి ॥ ఉ ॥

## సురటి.—ఆదితాళము.

౫. దిత్తాందిరినాదిరితందిరినా - నాదిరిది_త్తిల్లానాదిరినాతందిరి॥ది॥ నాదిరిదిరితందిరిదిరి ది_త్తిల్లానాదిరినాతందిరినాదిరి - తదిల్లాన తానాదిరి - తదిల్లానతానాదిరి - తందిరినాదిరి ॥ ది ॥ తాం- తదని దారదాని ఉదనిత - తదనితాం - తదనితాం - తదరదని- దిన్నాంది_త్తిల్లానాదిరిదిన్న న్నాదిరితందిరినాదిరి - దీంతారతా నాదిరి - దీంతారతానాదిరి - తందిరినాదిరి ॥ ది ॥ అన్నిభూత మన్నిభౌతికమన్నిభేద మన్నివిశ్వ - మన్నిమాయచే కల్పిం చినీ - వన్నిటికిని సాక్షీగాను వెలుగుచు - ఉన్న ఏకామ్రనాథ ఇదేమి - నన్నుమిన్నఁజేసిపరిపాలించు ॥ నా ॥ ది ॥

## యమునాకల్యాణి.—రూపకము.

ఉదతనదిరినారే - తనదీం - తనదీం - తనదీం ॥ ఉ ॥ నాదిరి దిరిదానితొందిరిదిరిదాని - దాని ఇలలో - తనదీం - తనదీం- తనదీం - తనదీం - తనదీం - తనదీం - తనదీం - తనదీం - తనదీం ॥ ఉ ॥

శ్రీరస్తు.

# ప ద ము లు.

## తోడి.—త్రిపుట.

౧. ఎచ్చోటనున్నాఁడో - ఓచెలియా - వాఁడేమనుచున్నాఁడో ॥ విచ్చలవిడిగాను వెఱపింతైన లేక - ముచ్చటలాడుచు మువ్వగోపాలుఁ ॥ డె ॥ వారిజాక్షియనుచు వద్దికిరమ్మనుచు- తీరుగానుదుటను తిలకముదిద్దుచు - జారుకొప్పునసన్న జాజులుదుఱుముచు - గారవమునపక్కఁ జేరిముద్దాడుచు॥ నె॥ చాలననుదూఱుచు సాటిలేదాయెననుచు-పాలుగారుచెక్కిళ్ల బాగుగాజీరుచు - వాలాయముగదాని వాతెరలానుచు - ఏలపదముబాడుచు ఎలమినిసొక్కించుచు ॥ నె ॥ బాలరో మువ్వ గోపాలుఁడావరదుఁడు - కోలాహలముగాను కొసరి కొసరివేడుచు -నీలవేణిరో రతిలీలలు నేయుచను కూలముగా మరు కేళిగూడిముద్దాడుచు ॥ నె ॥

## తోడి.—త్రిపుట.

౨. పూసదారమురీతిపొందినచెలినిబాపె - దోసకారిదైవము॥ ఆసలూరగమది - అనుదినమునుచెంత వాసమైయున్నట్టి - వనితరత్నమువంటి॥ పూ॥ చిన్ననాటిమొదలు - చెలిమియొనర్చుచు - ఎన్నడైననిన్ను - ఎడబాయననుచునా - కన్నులఁగప్పుక - కలసి మెలసినట్టి - ఎన్నఁదగినమంచి - యువిదముత్యమువంటి॥ పూ॥ అద్దంపుచెక్కిలి - ఆననంబునఁజేర్చి ముద్దులాసఁగుమని - ముదముతో మనసాటి - ఒద్దికగలదాని-

సూరడించుచున్నట్టి సుద్దులుదెల్పిన - సుదతిబంగారువంటి॥ పూ ॥ సామిబాలగోపాల - సదయుఁడవై నన్ను - కాము కేళిలోన - కరగించుమనుచును - వేమాఱుకూడుచు - వేడు కైయున్నట్టి-భామామణిరో మేటి - పచ్చిపగడమువంటి॥ పూ॥

భైరవి.—త్రిపుట.

3. ముందటివలెనాపై నెనరున్న దానా సామి - ముచ్చటలిక నేల రా॥ ఎందుకు మొగమిచ్చక పుమాటలాడేవు - ఏ రామాముద్వ గోపాలనా సామి॥ముం॥ పిలువనంపిన లేవు- పిలచినను రావు- పలుమాఱు వేడినపలుకవు - వలపునిలుప లేక - వగకాఁడనే నిన్ను - తలచితలచిచాల - తల్లడిల్లుచే కాని॥ముం॥ చిన్న నాటనుండి - చేరినదెంచక - నన్ను చౌకచేసేది న్యాయమా- వన్నెకాఁడనీదు - వంచనలెఱుగనా - నిన్ననపనియేమి - నేఁజేసినపూజకు ॥ ముం ॥ కలతలేమియులేక కంచివరద నిన్ను - లలనయింతదూరము రానిచ్చెనా - అలరువిల్తుని కేళి అలనాడుననుగూడి - కలసినపాపానికి కనులఁజూడ వచ్చితివో ॥ ముం ॥

ఆనందభైరవి.— త్రిపుట.

४. మంచిదినమునేడే - మహారాజుగరమ్మనే - పొంచిచూ చేలే - పొలతిరోగోపాలునికి ॥ మం ॥ సుదతిరో అలవాసి సొమ్మగదాయీమేను - పదరితేయేమాసూ పడుచుతనమం దురే - సదయునివిడనాడుట - సహజమాన చేయింత - కొదువవద్దనవేళ - కొమ్మ పేరెత్తినా॥మం॥ ఇందువచ్చుటకు భేదమెంచనేల యీవేళ - ఇందువదనవాని యిల్లుగాదటవే- అందున్న సుందరివలె అందకతైనేగాను-ఎందుకే వట్టిదూఱు-

ఎవరుదండించేరే ॥ ము ॥ మునుపటివలెనాతో - ముచ్చ
టాడవచ్చితే - మనసీయకనేను - మల్లాడితినా - వనజాక్షి
గోపాలుఁడా - వాఁడేఆచెలినిగూడ - తనకుఇష్టమైతే- తగ
దనిచెప్పుదునా ॥ ము ॥

సైంధవి.—— ఆదితాళము.

౫. మేరగాదురా - నీవిడెదికిపోరా - మ్రొక్కేరా ॥ మంటమారి
మామకు నేనంటేమిగులరోసము - ఒంటివెడలనీఁడు బావ
వింటేనుప్రయాసము - వెంటవెంటతిరిగేవునా - విభుఁడిం
టనేవాసము - కంటకుఁడునామఱఁది - కంటే చాలామో
సము॥మే॥ సుదతియైనమాయత్తయీ - సుద్దినాదేవిన్నది-
వదినెనన్మఁజాలదు తలవాకిటనేయున్నది - పదరవలదు ఈ
ప్రొద్దునీపద్దుచెల్లుచున్నది - అదిగోయీవీధికొనను ఆఱుదూ
ఱౌచున్నది ॥ మే ॥ పల్లకీదారవై తేనే నాపైటలోచేయివే
తురా ల్లాలనకకలసిమెలసి - ఇట్లాగానిచేతురా - ఇల్లు
వెడలనీదుస..తి ఇంతఱట్టుచేతురా - తెల్లవారెను విజయ
రాఘవధీరా యేమిచేతురా ॥ మే ॥

ముఖారి.——చాపు.

౬. ఎందుకుబొంకేవురా - లేదనినాతో - ఎమ్మెలునేయకురా॥
ముందటివాఁడవా మువ్వగోపాలనీ - ముచ్చువగలు మానరా
నాసామి॥ఎం॥ నిన్నదానింటికిపోలేదా - నీవునదియునన్నా
డుకోలేదా - అన్నియునిప్పుడుతార్కాణగాదా - ఔరా
ఇట్లైతేకోపమురాదా॥ఎం॥ సరసములాడుకోలేదా - సన్న
జాజులుజడనుంచలేదా - పరిమళములదుకోలేదా - భామచే
విడెమందుకోలేదా॥ఎం॥ నన్నుమెచ్చికూడలేదా- నయము
తోపాటలు పాడుకోలేదా - చిన్నదానితోమాటాడలేదా-
నీవుమెచ్చినవాఁడవుగాదా ॥ ఎం ॥

ముఖారి.—చాపు.

౭. కాశికిపొయ్యేనే- నీవల్లనే ॥ ఓసోసినామదినున్న యట్టినీదు-
ఆశలెల్లనిరాశచేసుక ఇదో ॥ కా ॥ ఏతీరునైనను ప్రీతిసే
యుదువని - పాతకినేచాల భ్రమనితిరుగుచుంటి - రాతిమన
సుగల నాతినీవనుచును - నేతెలియకమోసపోతి నయ్యా
యో్యా॥కా॥ చక్కగానునాతో సంతోషముగనీవు - ఒక్క
మాటాడితే తక్కువటేనీకు - ఇక్కడిభ్రాంతిచే ఇల్లాలిని
బాసి - దిక్కుదెసయులేక తిరిగితిరిగిరోసి॥కా॥ ముద్దుగుమ్మ
మనమిద్దఱుగూడున్న ముద్దునటేశ్వర మూర్తికేతెల్పనుసు-
సుద్దులెంచకున్న సుదతినీవనుచును - పద్దుచేసినాతో పలు
కవుగనుకనే ॥ కా ॥

హుసేని.—చాపు.

౮. ఏమిసేతునే - కొమ్మనే - నెటులనైతునే॥ భామరోమామువ్వ
గోపాలుఁడేలరాఁడే ఓయమ్మ ॥ ఏ ॥ ఒద్దికతోను చెక్కిట
గోరులుంచనైతినా - దిద్దిమదనశాస్త్రమెల్లఁదెలుపనైతినా-
ముద్దుముద్దుగా అతనికెమ్మోవాననైతినా - ఒద్దికిరమ్మనివిన్న
వించితే - గద్దరించివాఁడురాఁడే ఓయమ్మ॥ ఏ॥ వంచనలేక
సిగనుపూలనుంచనైతినా - ఇంచుకించుకనేపు కౌఁగిలించ
నైతినా - లంచమిచ్చివానినేను లాలించనైతినా - కంచు
పదనువంటిమనసు కాక వాడిందురాఁడే ఓయమ్మ॥ఏ॥ చెలు
వుఁడనుచు చాలభక్తిసేయనైతినా - చెలిమితోను మోము
మోముఁ జేర్చనైతినా - కలికిమా మువ్వగోపాలరాయని
కలయనైతినా - అలుకచేసియల్లదాని - వలనుజిక్కరాఁడే
ఓయమ్మ ॥ ఏ ॥

కాంభోజి.—త్రిపుట.

౯. ఏలనే వానిపై మరులువాలుగంటిరో ॥ బాలవిన వేవరదగోపాలు
నిపై వట్టిభ్రమలు॥ ఏ॥ చిన్ననాటి మొదలువాని - చిన్నెలకే నే
లోనై - యున్నవగలు. ఎంచలేకయున్న సామితో - కన్నెరో
యెక్కడిజోలి కాంతలునవ్వేరువింటే - వన్నె కాఁడునన్నీ
రీతివంచనచేసినందుకు ॥ ఏ ॥ కలసియున్నవారినెల్లకనులారఁ
జూడలేదో - తలిరుబోణిరో నేఁ జేసినతపము లెట్టిదో - అలుక
చేసి ఎన్నటికిపలుకననియున్నవాని - తలతునా ఇప్పుడుకోర
తగునటే ఏమే ఓచాన ॥ ఏ ॥ ఏమిసేతునే ఓచెలియా - ఎంత
నినేవిన్నవింతు - రామరామ వానిమనసు రాయివంటిదే -
సామివరదగోపాలుఁడు సతముగాదెవ్వరికైన - పామరము
చేతవాని - పలువరించితినేగాని ॥ ఏ ॥

కాంభోజి.—చాపు.

౧౦. చక్కఁదనముఁజూచిభ్రమయకురా ఇంద్రజాలకత్తెగదరా॥
చిక్కితివో దానివలలో మర్మమెల్లఁ - జెప్పెద శ్రీరాజగోపా
లదేవ ॥ చ ॥ కొంచెకత్తెగాదు బాగాదెలిసికొమ్ము - కోమలి
మటుమాయ ఎవ్వరినినమ్ము - వంచనలెల్లను వన్నెలాడిసొ
మ్ము - వనితనే నెఱుఁగుదు వలపు గుట్టు పుకొమ్ము ॥ చ ॥ బలి
మిగచేపట్టు పచ్చిపచ్చిగఁదిట్టు - పడకింటిలో పదిగురిని దాచి
పెట్టు - వలపుతాళలేననుచు నెత్తిముట్టు - ఒద్దఁజేరితే ఆపనికి
నామముఁబెట్టు ॥ చ ॥ నిన్ను నమ్మవచ్చునటరా అలనీరజాక్షి
తప్పనడతలువిన్న - నన్నేలుటని జమాకన్నె నేలుటసున్న -
నామాటనీకింతతెలుసు సంపెఁగమన్న ॥ చ ॥

యదుకులకాంభోజి.—జంపె.

౧౧. అలుకలేగాని వేడుకలు చెల్లకపోయె - ఆశించినందు కొక
సారి ॥ కలికిరో నాపాలికస్తూరిరంగపతి - గడిదేరెనే మేరమీఱి
ఓ చెలియా ॥అ॥ ఎన్నటికి నా ప్రాణనాథుఁడి తఁడే యనుచు-
ఎంచినందుకు ఫలముపచ్చె - వన్నెకానికి మేలుపడినందు
కిపుడు నావలపు నన్నింతటికి తెచ్చె - కొన్నిదినములకైన
గుణముకలుగునోయనిన - కోపమంతంతకును హెచ్చె - ఎన్ని
కలు చూచిమనకేలయన్ని యుండితే - ఇల్లిల్లుతాఁ దిరుగఁజొ
చ్చె ఓ చెలియా ॥ అ ॥ నెలకొక్కసారి ఏమఱియైన ఇటువచ్చి
చెలిమిచేనేదిలేదాయె - ఎలనాగబోధనలు నేర్చుకొనెనో
లేక - ఎక్కడను లేదు ఈ మాయ - వలపులంగడిఁబెట్టవచ్చె
నింతేకాని - వానికేడది నెనరు నేయ - తెలిసి తెలియని జాడ
నుండిమనకేలయని - మెలగుచున్నాఁడె ఈ చాయ. ఓ చెలి
యా ॥ అ ॥ ఇందఱిలో మేటియైయున్న నాబోటికా - ఇటు
వంటికొదువ ఓ చాన - ఇందుబింబాస్యలకు నా వెతలు చూచితే
ఎఱుకలేదాయె ఇంతైన - అందఱికి వారివారక్కఱలు గాక
మీదయ్యేది తెలియరొకరైన - అందిందె నసినట్టి కస్తూరిరం
గఁడి - ట్లయితే నే నెకరిననానా ఓ చెలియా ॥ అ ॥

యదుకులకాంభోజి.—త్రిపుట.

౧౨. ఏమాటలాడిన నీమాటలేగాని - ఏమి చెప్పిన ఎదురాడదురా ॥
తామరసాక్షనీవెపుడు వత్తువోయని - తలవాకిలిల్లుగానిల
బడుచును ॥ ఏ ॥ కన్నులనీరుఃకాలువలై పాఱీరా - కాంతవిర
హాగ్నినికనగూడదురా - నిన్నెడబానీ అరనిమిష మోర్వదురా-

వన్నెకాఁడ ఓరివలదనరాదురా ॥ ఏ ॥ మనసుకింపైనసొమ్ము
లుపెట్టఁగురా - మటిమటిహెచ్చైనకోకకట్టదురా - తనువునా
హారనిద్రలుముట్టదురా - తాళుమనినధైర్యముపుట్టదురా ॥ ఏ ॥
సొగసుగుబ్బలనున్న ముత్యాలసరులెల్ల - సొబగులేకచిట్లి
నున్నమయ్యారా - మగువతెగువచేసి మానెనీపొందుదలచి -
వగకాఁడశ్రీరాజగోపాలదేవ ॥ ఏ ॥

మోహన.—జంపె.

౧౩. గడియగడియకుమనవిగలదె ఓచెలియా ॥ పడతిరోనామనసూ
భావమెటిగినదొరకు ॥ గ ॥ కలనైనకలువరింతలనైన తనరూ
పములెగాని వేరొకటితలచదని తెలిసి - కలకాలమునునన్ను
గారవించినవిభుఁడు - తలిరుబోణిరోతానే దయజూడవలె
గాక ॥ గ ॥ ఎడబాసినన్నాతఁడెన్నడున్నదిలేదు - పడుచుఁ
దనమునవానిపాదములెగతియనుచు - పడతిరోయొకపద్దుపట్టి
రాదుపట్టితే - విడువరాదదిమంచి బిరుదుగలిగినదొరకు ॥ గ ॥
ఆటలనుపాటలను - అన్నిటనునెఱజాణ - మేటివేనీకొకరు
సాటిలేదనుచు - మాటిమాటికినన్నుమరుకేళిగూడి - పాటించు
మువ్వగోపాలునకునికమీద ॥ గ ॥

శహన.—చాపు.

౧౪. ఏమందునేకొమ్మా - దీనివెత - లెట్లాతీఱునమ్మా ॥ కోమలి
జగోపాలునెడబాసి - రామరామయెన్నాళ్లు కామినితాళు
ఏ॥ పన్నీటఁదడి నేపడతిపయ్యెద కొంగు కన్నీటఁదడినెనుగా
వన్నెకెక్కినట్టి వనితముద్దు మోముచిన్న బోయెనుగా

మిన్నగమెఱసే మెలతచక్కని మేను సన్నమైసోలెనుగా -
వెన్నెలనాడే వెలదిచందురుని - కన్నెత్తిచూడదుగా - దిగు
లొందెగా ॥ ఏ ॥ విరులపైపవళించి పొరలేసుకుమారి ధరను
పవ్వళించెగా - చిరుతలవలెనేచెలగే సరసికిచిఱునవ్వుకఱ
వాయెగా- పరియాచకములెన్నో పలికేచతురకుపలుక నైప
దాయెగా - సరిగచీరగట్టు సౌందర్యవతిపాత - చలుపచీరగ
ట్టెగా -జడతవుట్టెగా ॥ ఏ ॥ పాలుగారుదీనిబంగారుచెక్కి
ళ్లుబలుతెల్లనైనదిగా - మేలైనసంగీతలోలకుసంతాప - మిలా
ఘకలిగెనుగా - చాలసొమ్ములు పెట్టు చానముక్కుపోగు -
చాలుచాలుననెగా - బాలరో రాజగోపాలుఁడు ననురతి -
నేలినవాఁడనెగా - మైమఱచెగా ॥ ఏ ॥

## శంకరాభరణము.—త్రిపుట.

౧౫. చల్లనాయెనులేరా - నామనసెంతో ॥ చల్లనాయెనులేరా -
సామిమువ్వగోపాల ॥ చ ॥ చెలరేగియదినీవు - చేపట్టుపట్టుక -
కిలకిలనగుచు వెన్నెలలోరాగా - అలివేణి వేఱొకతె ఆకు
మడుపులీయ - పలుమొనలందుకొనిపడతికీయగజూచి ॥ చ ॥
జోడుగూడియదినీవుసాగనుగాపాడుకొని - వేడుకమీఱగనీ
వీధికేరాగా - తోడిచెలివచ్చినాతో విన్నవింపగ - మేడమీద
నుండిమీ - మేలిమిచూచిచూచి ॥ చ ॥ ముదమున అదినీవు -
ముచ్చటాడుచుండగ - అదిమేమోపదిరినిన్నగవిని - గదిమిని
రాకరించికాదనియిందువచ్చి - కదసినన్నేలిన - ఘనుఁడము
వ్వగోపాల ॥ చ ॥

శంకరాభరణము.—చాపు.

౧౬. దారిఁజూచుచున్నది - నీదుప్రియతరళాక్షీయా చిన్నది ॥
వారిజముఖినీవు వచ్చేవేళనుకొని - కోరికతో రాజగోపాల
సామినీ ॥ దా ॥ వెన్నెలగాయగవేడ్కమీఱమంచి - సన్న
జాజివిరులసరులుసుగంధము - పన్నీరుచెంబులుపడకింటిలో
నుంచి - వన్నెలాడితలవాకిటనిలిచినీ ॥ దా ॥ ఏవగనైనను
ఎందుచప్పుడైన - నీవోయనియెంచి - నిలిచి తిరిగిచూచి -
ఈవగచిత్తము ఇచటనిలిపినట్టి భావమెవ్వరికైన బయలైన
వెలువకనీ ॥ దా ॥ పచ్చిపచ్చిగానుపదములుపాడుచు - వచ్చి
రాజగోపాలసామినీవు - ముచ్చటలాడుచు ముద్దులుపెట్టుచు -
గ్రుచ్చికౌఁగిలిచ్చి కూడుటదలచినీ ॥ దా ॥

బేగడ.—చాపు.

౧౭. చిన్ననాడె నాచెలిమిఁ గోరినసామి - సిగ్గెలచెఱిచేవురా ॥
వన్నెకెక్కినమావారెల్లనుండగ - ఉన్నావునుంతైన ఇదియే
మిరాస్కుంద ॥ చి ॥ శూరుఁడు మాబావచూచితే ఏమౌను -
మేరగాదుమగఁడేమరకున్నాఁడు - కూరిమిగల మాముకొలది
యెఱుఁగలేఁడు - చేరరమ్మునేవుచెల్లదుదొరవైన ॥ చి ॥ తిల
కింపతోడికోడలు మంచిదికాదు - పలుగాకిమాయత్త పరువై
తేతెలియదు - ఇలువిడిచినాసవతి ఇట్టట్టుకదలదు - చలము
సేయనీకుసమయమానా ఏరా ॥ చి ॥ పద్దుతేలరజాముప్రొద్దా
యెరాస్కుంద - హద్దుమీఱి గుబ్బలదుమువచ్చేవు - ముద్దులిచ్చి
మున్ను ఒద్దికైయుండలేదో - సద్దుసేయక తేవుసంధ్యకాద
రారా ॥ చి ॥

అఠాణా.—త్రిపుట.

౧౪. అక్కరో ఓర్వనివారు సరసుఁడుగాఁడని - ఆడుకొంటే ఆడుకొనేరు ॥ మ్రొక్కతగినవాని ముద్దుమాటలవాని - మువ్వగోపాలసామిని - ఎవరైనగాని ॥అ॥ ఇంతిరోవాఁడిందువచ్చి-యెలమికౌఁగిలించితే - యెంతోబడలికదీఱునే - వశముగాని కంతుతాపము చల్లాఱునే - ఇంతేకాదునా - సంతసమెల్లచేకూఱునే - యెవరైనగాని ॥ అ ॥ రామవానిదలచి నవ్వుడే ఆవికక్రిక్కిరిసిగుబ్బ - లేమోరొమ్మెల్ల నిండునే - వానిమాటంటే - నామనసుపైపై నుండునే - వానిఁజూచితే - నవనిధులబ్బినట్లుండునే - యెవరైనగాని॥ అ॥ పూనిమువ్వగోపాలుఁడు - పైనిచేయివేసితేనా- మేనపులకలుప్పతిల్లునే - నాతమిరేచ - వానికేబిరుదు చెల్లునే - వానిగూఁడిన - మానసమెంతోరంజిల్లునే - ఎవరైనగాని ॥ అ ॥

అఠాణా.—చాపు.

౧౫. ఎవతెతాఁకునమ్మా - ఈనడతల - కేమందునేకొమ్మా ॥ సవతియుగోపాల సామికెక్కువేమో - యువిదనావలెనదియొకతే కలకాల ॥ మె ॥ అక్కరోనే వాని కాక మదుపులీయ - గ్రక్కునవాఁడునా కన్నులడ్డముఁజేసి - పుక్కిటివిడెము ఆబోటికొసగి మోవి - నొక్కితె అలదానిసోరుఁ జూచి చూచి ॥ ఏ ॥ పనీచానను నాపానుపుపై వాఁడు - ముసుకుఁ బెట్టుకనొక మూలను బవళించి - నిశివేళలో అలనీరజనేత్రితో - గుసగుసమనిపలుకుచుముద్దులాడితే ॥ ఎ ॥ రేపగలని తెలియలేకవారిద్దఱు - ఈపడకింటిలో కాపురమైయుండి ఆపడతికి సుంతకోపముగలనాడు - గోపాలుఁడు నన్నుఁ గూఁడ వచ్చుచుంటే ॥ ఎవతె ॥

## కల్యాణి:—చాపు.

౨౦. నామనసువంటిదే నీమనసైతే - నామోహముఫల మీఁడేరురా ‖
వేమాఱు చెఱకున పండుపండినట్టు - వేడుకలినుమడించురా
ఓరివరద ‖ నా ‖ ఊరకుండలేకగోరనేమి వ్రాసిననీరూపుగా
నిల్చెరా - నేనె - వ్వారితోముచ్చటలాడఁబోయిననీ - వేరే
ముందుగాఁదోఁచురా - ఏరా కను గూర్కిమేల్కాంచి నంత
నెనా - యెదుటనున్నట్లుండురా - ఓరి - ఈరీతి నామోహ
మిదినీకేతెలియురా - ఎవరితోవిన్నవింతురా - ఓరివరద ‖ నా ‖
మేడయెక్కుచు తిరిగి - నీడఁజూచిన నాతోడవచ్చినట్లుం
డురా - శ్రుతి - గూడినిను చేర్కొని పాడినంతనేనాతోడ
బాడినట్లుండురా - ఆడినమాటకుధ్వనినీవుప్రతిమాట - లాడిన
యట్లుండురా - ఈడులేనివలపు ఇదినీకేతెలియురా - ఎవరి
తోవిన్న వింతురా - ఓరివరద ‖ నా ‖ వినరా నాయాహ్లాద
మెపుఁడునీకౌఁగిట - పెనగొన్నట్లనేయుండురా - నా - మన
సున పెరుందేవివరదాయనితలచిన - ఎననికూడినట్లుండు
రా - ననుబోటిసతులెల్లనీవునా సఖుఁడంటే - వినసంతోష
మైయుండురా - ఎనసినతమిమర్మమిదినీకేతెలియురా - ఎవరి
తోవిన్నవింతురా - ఓరివరద ‖ నా ‖

## సావేరి.—రూపకము.

౨౧. తెలిసెనురా - నీతెఱఁగెల్లను నేఁడుచక్క ‖ తె ‖ ఎలమినినన్నే
లినప్రాణేశ శ్రీవేంకటేశ - తలపున నన్నెంచవేర - తప్పె
తంటలెల్లనేఁడు ‖ తె ‖ మాటల పసదానింట మానంబేనా
యింట - ఆటపాటదానింట అలుకలెనాయింటు - జూటువ
గలెనాయింట సొగసెల్లదానింట - నాటకములె నాయింట

నమ్మికెల్లదానింట ॥ తె ॥ పోడిగములు దానింట - పొడిచూపులు నాయింట - వేడుకలును దానింట వెగటులు నాయింట - ప్రౌఢతనము దానింట - పగ లెల్లను నాయింట - ఊడిగములు దానింట వట్టినెనరె నాయింట ॥ తె ॥ మరియాదలు దానింట మటుమాయలు నాయింట - సరసములే దానింట సాకులు నాయింట - బిరుదురీవి దానింట బిగు వెల్లను నాయింట - వరసుఖములె దానింట - వట్టిభ్రమలె నాయింట ॥ తె ॥

## పంతువరాళి.—రూపకము.

౨౨. వద్దంటే నేవింటివా - దానింటికిపో ॥ వ ॥ వద్దంటే వినక దాని వలను జిక్కి మేను చిక్కి - సుద్దులన్ని తెలిసియుండి హద్దుమీఱి దానింటికిపో ॥ వ ॥ పదుగురిని పడకింటిలో కదలకనే దాచిపెట్టు కొదవ తేర గాంఢ్రను తనకోకలో ఇమిడించు - ముదము మీఱ తనకొప్పునముడిగొను ఒరులకు దెలియక - సదయుండ మందులమారని సామి నీకు దెలిసియుండి ॥ వ ॥ రాతిలో తానారదీను - రతులకు బత్మేటి యంచు - ప్రీతితోడ నటన నేయు ప్రియులతోడను - ఘాతకమున కొడిగట్టును - గయ్యాళి నిమఱపించును - ఏతకోలకు సమమే అది భూతకియని తెలిసియుండి॥ వ ॥ విందున నీకు మందుఁబెట్టే సుందరియని పలువిధముల - సందున నే దెలిపినదెల్ల నెందుఁ బోయెరా - అందగత్తైవలెదోచును ఔరాగోపాలదాని పొందుగోరివచ్చిన వారందఱికిని నామముఁబెట్టు ॥ వ ॥

## నాధనామక్రియ.—త్రిపుట.

౨౩. అయ్యయ్యో వెగటాయెనే - నాసామికి ॥ పయ్యెదమీదఁజేరి పవళించియుండే నాసామికి ॥ అ ॥ వెలది నామోము జెప్ప -

వేయకకనుగొనుచుండి-కలయనిందుసంధ్య చీకటినొందితే-
కలికినీముద్దుమోము గానరాకయుండునని - తెలిపి ప్రొద్దుండ
గానే - దీపముదెమ్మనేసామికి ॥ అ ॥ ననబోణివినవమ్మ
నాపై చాల ప్రేమచే - తనదంతమున నా యధరమునొక్క-
మొననిమాటలాడితే మోవివిడువవలెనని - అనుమానమున
నైగలాడుచుండేసామికి ॥ అ ॥ మదిరాక్షివినవమ్మ మామువ్వ
గోపాలుఁడు - నిదురించితే కౌఁగిలివదలీనని - పదరిశయ్య
మీది మప్పటికొంగులునాలుగు - ముదముతోగట్టిగా ముడి
గొనుమనేసామికి ॥ అ ॥

ఆహిరి.—చాపు.

౨౮. ఏమి నేతునే - ఓయమ్మనే॥ నే॥ ఏమినేతునే వెన్నెలకాకల-
కెట్లోర్తునమ్మమ్మానే॥నే॥ కలకలరవములు చిలుకల పలుకులు-
సొలపుచునామదిర్ఘులు ఝల్లుమనీనే - అళులచేనళుకుచు
సొలపులవల చిత్తి - తెలతెల్లవాఱదే చిలుకలకొలికి॥ఏ॥ మింట
చందురునన్నంటికాయగా-ఒంటినుంటేరాదుకంటికినిదుర-
తుంటవిల్తుఁడునన్ను కంటగించినాఁడు - వింటివటేకలకం
ఠిరోనేడు॥ఏ॥ అందమైనమా మువ్వగోపాలుఁడైన రంగేశుఁ
డరిగెనోగాక - మందలించివాని నిందుతోడితెచ్చి - పొందు
నేయగదవే చందనగంధి ॥ ఏ ॥

పున్నాగవరాళి.—చాపు.

౨౯. ఏల ఒంటిగా నినుపొమ్మంటినే - ఏమందునే కామినీ ॥ గాలి
శంకయు సోకినటులనుదోచీని - బాలరోధూర్తగోపాలునిం
టికి ॥ ఏ ॥ చీకాకుపడిమేనుచిక్కిఊొమ్మదరగ - వాకున
తడబాటుకలిగెనుగా - చీకటిలోనల్లగా కండ్లపడిబాగా -

నీకేమితోఁచక ఇట్లయితివో వేగ॥ ఏ॥ నీవిటు సోలుచు నిట్టూర్పు లిడగానే - మోవిగాయమేమి ముదితరో చూడవే - కావలెనని ఇట్లు కలుచుకొందువా నీవే - ఆవహించిన దయ్యమా క్రమించినదో ॥ ఏ ॥ వేవేగ ననుఁగూడు ధూర్తగోపాలుఁడు - ఆవాడుక తానట్టే మఱచినాఁడా- ఏవగతోఁచక ఏమి చేనెద చూడు - నావలెనే నీవు కావలెనా ॥ ఏ ॥

## పున్నాగవరాళి.—త్రిపుట.

౨౬. నిన్నుఁజూడగలిగెనా ఇన్నాళ్లకు ॥ నిన్ను బాసి నాలుగైదు నెలలాయె మువ్వగోపాల॥ని॥ నిన్న రేయి కలలో నాకన్నులఁ గట్టినట్లుండ-వెన్నుఁడా నే మేలుకొని వెదకి కానక-కన్నీళ్ల చే పైటదడిసి - కరగి చింతనొందితి నన్ను నీవు దలచితివో - నా నోముఫలమేమో॥ని॥ విడెమని అన్నమని-వేడుకని నిదురని- ఎడబాసినది మొదలేమి లేదుగా - అడివిలో ప్రొద్దుగూకి- అంధకారమైన వానలో - తడిసి పోవగా నని దానివలెనున్న తనకు॥ ని ॥ కన్నవారాడుకొనేది - కన్నెలు నవ్వుకొనేది - విన్నావో వినలేదో - విను మొక్కవింత - నిన్నుఁగూడినది మొదలు నీతోడిదే లోకమని - యున్నాను వేఱొకతై - యుండదు మువ్వగోపాల ॥ ని ॥

## ఘంట.—ఆదితాళము.

౨౭. ఏలవలచితి నోయమ్మా - ఎట్లా వేగింతు నేకొమ్మా ॥ ఈలాగౌట యెఱుఁగనైతి - యదుగిరి చెలువరాయనిపై ॥ఏ॥ ఉన్నచోట నుండనీదు - ఒరగుపైని ఒరగనీదు - అన్నమాహారము లేదు - ఆనపాలు తేనెచేదు॥ఏ॥ చలువలై తేనైచదాయె - జాజు లెం తో మొనలాయె - నిలువరాని మోహమాయె - నిట్టూర్పులగ్గల

మాయె॥ఏ॥ తలపువానిమీదనాయె - తలవాకిలేఇల్లాయె - పలు
మాఱుగలనీనముద్దుగో - పాలుఁడా చెలువరాయనిపై ॥ ఏ ॥

భూపాలము.—చాపు.

౨౮. ఎంతో మనసున ఎంచియున్నందుకు-ఇంతలో నేకోడిగూసెను
రా సామి॥ఎం॥ కంతునిగన్న చక్కనిముద్దుగో పాలా-కౌఁగిలిం
చియొక్కముద్దీరసామి॥ఎం॥ మంచముపై మనమిద్దఱుఁ జేరి-
మఱిమఱివింతలు నేయఁగోరి- మంచిగంధము నే తెచ్చితి నూఱి
మనయెడలనిర్దయయుమీఱి.॥ ఎం ॥ ఆకుమడుపులందిచ్చి
తినాపోని - అధరపానమైన జేసితినా - సాకినదానికి సఫలము
నేనా - సంభ్రమమాయె నా సవతియి దేనా॥ఎం॥ కోరినకోరిక
చెల్లకపోయెను - కోపముఁ జేసినఫలమేమాయెను - మారుబారి
కిటు వేసారనాయెను - మంచిది- కూడకనిన్నెడబాయను॥ఎం॥

సురటి.—త్రిపుట.

౨౯. ఇందెందువచ్చితివి రా - అలదానియిల్లు - ఈవీధి గాదుపోపో
రా॥ మందరగిరిధరుఁడైనమాకస్తూరిరంగేశ-కుందరదనమది
గోరియిందువచ్చితివి ॥ ఇల ॥ హెచ్చైన వెన్నెలలో - ఇల్లు
దెలియకనీవు - మచ్చకంటినిదగిలిమైమఱచినావో - మచ్చిక
తోడుతనీమనసుచల్లగఁజేసి - గ్రుచ్చికౌఁగిలిచ్చిన కోమలి
నేఁగాను॥ఇం॥ నడిరేయిజాము వేళ నాతినీవునుగూడి-నడు
చుకొన్నచిన్నెలుతెలిసెరాజాణ - వడివడిగా వీధిలోవచ్చి
నాదుఱవిక - ముడివిడువవచ్చేవుముచ్చువానివలెనే ॥ ఇం ॥
మదనలాహిరిమించి మదహత్తివలెజూచెదవు - కస్తూరిరంగ
చేపట్టకురా - మదనకేళిగూడిమమత రెట్టించెదవు - ఉదయ
మాయెనులేరా - యువిదయెదురుచూచీని ॥ ఇం ॥

## సురటి.—చాపు.

మాకులమునకిహపరమొసగిన నీకుమంగళం - శుభమంగళం ॥ మాకులబ్రోచినమదనజనక నీకు॥ మం॥ మదగజగమనమానితసద్గుణా నీకు॥మం॥ మదమోహరహితమంజులరూపధర నీకు ॥ మం ॥ మనసిజవైరిమానససదన నీకు ॥ మం॥ మనవినివినిముమ్మేలుకొన్న నీకు॥మం॥ మామనమున నెలకొన్నకృష్ణ నీకు ॥ మం ॥ మామనోహర పాలిత త్యాగరాజ ॥ మం ॥

## సౌరాష్ట్ర.— ఆదితాళము.

నీనామరూపములకు నిత్యజయమంగళం॥ పవమానసుతుఁడు పట్టు పాదారవిందములకు ॥ నీ ॥ నవముక్తాహారములు నటియించు సురమునకు॥ నీ॥ నళినారితీరుగేరు నవ్వుమోమునకు॥ నీ॥ పంకజాక్షి నెలకొన్న అంకయుగమునకు ॥ నీ ॥ ప్రహ్లాదనారదాది భక్తులుపొగడుచుండే ॥ నీ ॥ రాజీవనయనత్యాగ రాజవినుతమైన ॥ నీ ॥

---

స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయ్యేనమార్గేణ మహీం
మహీశాః । గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం లోకా
స్సమస్తా స్సుఖినోభవంతు॥

గద్య॥ శ్రీమదాపస్తంబసూత్ర, కాశ్యపగోత్ర, లక్ష్మీనృసింహ చరణారవింద వందనాభిలాష నరసింహార్యతనూభవ, తచ్చూరు - శింగరార్య ప్రకటితంబగు సంగీతకళానిధియను గానశాస్త్రంబున కృతిరత్నములంగల యుత్తరభాగము సమాప్తము.

తే॥ క్షీరసాగరశయన లక్ష్మీనృసింహ - నీదుకృపనయ్యె నీకృతి [illegible] జనుల మెప్పువడసి-ధరను [illegible]యుత నాచంద్ర తారక[illegible]